12-06Pg1exHMNWJQEBPR:Layout 1 6/12/23 12:11 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 132, పేజీలు : 10+6 వెల : 6.50

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటను వేస్తూ.. వారి చదువుల భారాన్ని తన భుజాలకెత్తుకున్న జగనన్న ప్రభుత్వం..

వరుసగా నాలుగో ఏడాది.. ...2023-24 విద్యా సంవత్సరానికి



# జగనన్న విద్యా కానుక

...బడికెళ్ళడం ఇక వేడుక!!



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న **43,10,165** మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. **1,042.53** కోట్ల ఖర్చుతో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ.. నేడే పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగువల్ పాఠ్య పుస్తకాలు ( ఒక పేజీలో ఇంగ్లీష్, మరో పేజీలో తెలుగులో పాఠ్యాంశాలు), నోట్‌బుక్‌లు, వర్క్ బుక్‌లు, 3 జతల యూనిఫామ్ క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు తో పాటు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీ (6-10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ (1-5 తరగతి పిల్లలకు) తో కూడిన జగనన్న విద్యాకానుక కిట్..

## బడులు తెరిచిన తొలిరోజే అందజేత..

"జగనన్న విద్యాకానుక" కిట్‌కు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (QCI) తో సహా 4 దశల్లో నాణ్యతా పరీక్షలు..

**ప్రతి విద్యార్థికీ దాదాపు రూ 2,400ల విలువైన జగనన్న విద్యా కానుక**

| సంవత్సరం | వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|
| 2020-21 | 648.10 |
| 2021-22 | 789.21 |
| 2022-23 | 886.69 |
| 2023-24 | 1,042.53 |

ఇప్పటివరకు జగనన్న విద్యాకానుక పై చేసిన మొత్తం వ్యయం.. **3,366.53**

గత ప్రభుత్వంలో స్కూల్స్ తెరిచి 6-7 నెలలైనప్పటికీ యూనిఫామ్‌ల సంగతి దేవుడెరుగు, కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితి.. ఇక ఇతర వస్తువుల ఊసే లేదు..

ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ జగనన్న ప్రభుత్వంలో పాఠశాలలు తెరిచిన రోజే 10 వస్తువులతో కూడిన "జగనన్న విద్యా కానుక" కిట్ అందజేత..








## కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా..

రాబోయే రోజుల్లో ప్రతి బడిలో ఇంగ్లీషు మీడియంతో సీబీఎస్ఈ సిలబస్ తీసుకువస్తూ... డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు బోధించే దిశగా తొలిదశ "మనబడి నాడు నేడు"లో అభివృద్ధి పరిచిన 6 నుండి 10వ తరగతి వరకు ఉన్న 30 వేల పైచిలుకు క్లాస్ రూములలో బైజూస్ కంటెంట్ తో కూడిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ తద్వారా సులభంగా అర్థమయ్యేలా డిజిటల్ బోధన.. ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు.. 1-5 వరకు ప్రతి స్కూల్లో ఉండేలా 10 వేల స్మార్ట్ టీవీలు కూడా ఏర్పాటు దిశగా అడుగులు..

మొదటిదశ "మనబడి నాడు నేడు"లో పనులు పూర్తయిన 15,715 స్కూళ్లలో ఈ ఏడాది జులై 12 నాటికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (IFP) ఏర్పాటు పూర్తి.. రెండో దశలో భాగంగా 22,344 స్కూళ్లలో ఈ ఏడాది డిసెంబర్ 21 నాటికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏర్పాటు పూర్తి.. ఇక మిగిలిన స్కూళ్లకు మూడోదశలో ఐఎఫ్‌పీలు..

8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్‌లు.. 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బైజూస్ కంటెంట్.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్.. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్ నెట్ అందించేందుకు చర్యలు..

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో దీన్ని ప్రవేశపెడుతూ తర్ఫీదు ఇస్తూ టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. అమెరికన్ సంస్థ ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం...

## తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| **పథకం పేరు** | **లబ్ధిదారుల సంఖ్య** | **అందించిన మొత్తం రూ. కోట్లలో** | **పథకం వివరాలు** |
| జగనన్న అమ్మ ఒడి (పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000) | 44,48,865 | 19,674.34 | లేదు |
| జగనన్న విద్యా కానుక | 47,40,421 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| జగనన్న గోరు ముద్ద (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ (మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో మొత్తం 45,975 స్కూల్స్‌లో అభివృద్ధి పనులు..) | 15,715 (స్కూల్స్) / 22,344 (స్కూల్స్) | 3,669.00 / 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ (గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం..) | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) (కట్టుబాట్ల నుండి స్వేచ్ఛలోకి..) | 10,01,860 | 32.00 | లేదు |
| డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ... 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు | 5,18,740 | 685.87 | లేదు |
| జగనన్న విద్యా దీవెన (పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్) | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ళ తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| జగనన్న వసతి దీవెన (వసతి, భోజన ఖర్చుల కోసం..) | 25,17,245 | 4,275.76 | |
| జగనన్న విదేశీ విద్యా దీవెన (QS మరియు TIMES ర్యాంకుల ప్రకారం వరల్డ్ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్..) | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి రూ. 318 కోట్లు ఫీజు బకాయిలు.. |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా (చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి) | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్లు వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | | **రూ. 60,329.42 కోట్లు** | |

"జగనన్న విద్యా కానుక "ద్వారా పొందిన వస్తువుల్లో ఏమైనా ఇబ్బందులుంటే విద్యార్థులు తమ స్కూల్ హెడ్మాస్టర్ కు వాటిని అందిస్తే వారం రోజుల్లో రీప్లేస్ చేస్తారు. మరే ఇతర ఫిర్యాదులున్నా **14417** టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయండి..




శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి 12 జూన్, 2023 నాడు ఉదయం 9 గంటలకు "జగనన్న విద్యా కానుక" క్రింద విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వారణాసిలో ఆదివారం జరిగిన జి-20 సదస్సులో కళాకారుల డోలు వాయిస్తున్న జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రి టకెయ్ షన్‌కేసుకే

# తెలంగాణలో వడగాల్పులకు 15 రోజుల్లో 17 మంది మృతి

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కడా తగ్గడం లేదు. మృగశిర కార్తె వచ్చినా ఉష్ణోగ్రతల్లో మార్పు రావడం లేదు. భానుడు భగ భగ మంటుండటంతో ప్రజలు ఠారెత్తిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో రాష్ట్రం ఉడికి పోతోంది. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకూ అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 40 నుండి 45 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీనికి తగినట్లుగా మరోపక్క వడగాల్పులు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 57 మండలాల్లో వడగాలులతో వణికిపోతున్నారు. కాలు తీసి బయటపెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి కలుగుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు ప్రస్తుతం తీవ్ర మైన వడగాలులు వీస్తుండటంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బకు గురవుతున్న వారిలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న రైతులు, కూలీలు ఎక్కువగా ఉంటుండగా, వీరితో పాటు వాహన డ్రైవర్లు, హమాలీలు కూడా అస్వస్థలకు గురవుతున్నారు. కేవలం 5 రోజుల్లో 17 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితులకు అద్దం పడుతోంది. మే నెల 25వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకూ తెంగాణ వ్యాప్తంగా 17మంది వడదెబ్బకు గురై ప్రాణాలువదిలారు. రాష్ట్రంలోనే ఎక్కువగా ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఎక్కువ వడదెబ్బమరణాలు సంభ వించాయి.

ఈ నెలలో భూపాలపల్లి, మహబూబాబాద్, మెదక్, హన్మకొండ జిల్లాల్లో దాదాపు 6 గురు వడదెబ్బతో మృతి చెందినట్లు అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో 17 ఏళ్ల వయస్సు కలిగిన యువకుడు, జనగామ జిల్లా పాలకుర్తిలో 11 బాలుడు, సిరిసిల్లా జిల్లా చందుర్తిలో 17 ఏళ్ల యువకునికి వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురై ప్రాణాలు వదిలారు. ఈ బాలుడు ఆరుబయట ఆటలాడటంతో సాయంత్రం పూట వాంతులు అయి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు పాలకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి తదుపరి మెరుగైన వైద్యానికి వరంగల్‌కు తరలిస్తుండా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబీకులు కన్నీరుమున్నీరు అయ్యారు.

# మన విద్యార్థులు

≫ మరోక కీలక నిర్ణయం తీసుకుంది.బైలింగువల్ పాఠ్యపుస్తకాలను రూపొందంచి విద్యార్థులకు అందించింది. జగనన్న విద్యాకానుక కింద సైన్స్,సోషల్ స్టడీస్, మాథమెటిక్స్ సబ్జెక్టుల్లో బైలింగువల్ టెక్ట్‌బుక్స్‌ను అందించింది. ఇంగ్లీషులో భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు ల్యాబ్స్‌కుడా ఏర్పాటు చేసింది. మరో అడుగు ముందుకు వేస్తూ 2021-22లో ఆరవ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని అందించింది. మూడవ తరగతి నంచి సబ్జెక్ట టీచర్ల కాన్సెన్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. విద్యార్థులకు బోధనలో ఇదొక కీలకమార్పు అన్నారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి విద్యాశాఖ జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి విద్యార్థులతో పోటీ పడేలా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ వచ్చేలా 2022-23లో ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.విద్యార్థులకు సైన్స్,సోషల్, మాథమేటిక్స్ అత్యుత్తమ పాఠ్యంశాలను అందించడానికి బైజూస్‌తో ఒప్పందం చేసుకుంది. విద్యార్థులకు మరింత సులువుగా ,మరింత సమర్ధవంతంగా పాఠ్యంశాలు అర్ధమయ్యేలా ఉండేందుకు ఆడియో, విజువల్ రూపంలో బైజూస్ కంటెంట్‌ను విద్యార్థులకు అందించింది. దీని కోసం ఎనిమిదో తరగతి చదువుతున్న 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబులు అందించింది.ఇందులో బైజూస్ కంటెంట్ యాప్‌ను లోడ్ చేసారు.అందులో పాఠ్యాంశాలు ఆడియో, వీడియో రూపంలో ఉండడంవల్ల పిల్లలు సులభంగా నేర్చుకోగలుగుతున్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుగా ప్రభుత్వం - పాఠశాలల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను విస్తృతంగా చేపట్టింది,.నాడు,నేడు కార్యక్రమంలో పూర్తి చేసుకున్న 30.123 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్లానెల్స్(ఐఎఫ్‌పీ)ను ఏర్పాటు చేస్తోంది.ఈ విద్యా సంవత్సరం జూలై నాటికి ఈ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరో 10,038 తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేస్తున్నారు.మిగిలిన పాఠశాలల్లో ఈ ఏడాది డిసెంబరు నాటికి ఐఎఫ్‌పీలు, స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయనున్నారు.

ప్రపంచ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడాలంటే ఇంగ్లీషులో ప్రావీణ్యం అవసరమని సీఎం జగన్ మొదటి నుంచి అభిప్రాయపడుతున్నారు.అందుకే ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆయన పాఠశాల స్థాయిలో ఇంగ్లీషు మీడియం అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ప్రపంచ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంగ్లీషులో పరిజ్ఞానం అన్నది చాల ముఖ్యాంశం అని సీఎం జగన్ స్పష్టం చేసారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.దీంతో పాటు భవిష్యత్తు టెక్నాలజీలపై పిల్లలను సుశిక్షితులుగా తయారు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధపెట్టింది. అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,లార్జ్ ల్యాంగ్వే జ్ మోడల్స్(ఎల్ఎల్ఎం) సిద్ధం చేసింది.ఈ ప్లాట్ ఫాం మీదకు వచ్చే డేటా అనలిటిక్స్ ఛాట్ జీపీటీ,వెబ్ 3.0 ,ఆగ్‌మెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెంట్రల్ బ్యాంక్ డిజిలిటల్ కరెన్సీ,అటానమస్ వెహికిల్స్, త్రీడీ ప్రింటింగ్,గేమింగ్ తదితరంశాలపై విద్యార్థులకు నైపుణ్యం ఇచ్చే అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను, మార్పులను సూచించేం దుకు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు.విద్యాభ్యాసం ఆరంభం నుంచే ఈ తరహా టెక్నాలజీపై బోధన, సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాఠ్యాంశాలు, పాఠ్య ప్రణాళిక,ఇవ్వాల్సిన శిక్షణ తదితరంశాలపై ఈ వర్కింగ్ గ్రూపు ద్వారా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. పాఠ్య ప్రణాళిక,మౌలిక సదుపాయాలు,మానవ వనరులు,లెర్నింగ్ కంటెంట్,ల్యాబులు తదితర అంశాలు పాఠశాలల్లో ఎలా ఉండాలన్న దానిపై ఈ వర్కింగ్ గ్రూపు ఖరారు చేయనుంది.పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దీనికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సెక్రటరీ మెంబరుగా ఉంటారు. పాఠశాలలు మౌలిక సదుపాయాల కమీషనర్ కన్వీనరుగా వ్యవహరిస్తారు.స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్, మైక్రో సాఫ్ట్ ఇండియాకు చెందిన అశుతోష్ చద్దా, ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇండియాకు చెందిన షాలినీ కపూర్, గూగుల్‌కు చెందిన ప్రతినిధి ఇంటెల్ ఏసియాకు చెందిన ప్రతినిధి, నాస్కాం ప్రతినిధి సెంటర్ ఫర్ డిజిటల్ ఎకానమీ పాలసీ రీసెర్చ్ అధ్యక్షుడు జైజిత్ భట్టాచార్య, నీతి ఆయోగ్ డిజిటల్ కమ్యూనికేషన్స్ మాజీ సలహాదారు అర్చనా,జి.గులాటి వర్కింగ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు.జూలై15 ,2023 నాటికల్లా ఈవర్కింగ్ గ్రూపు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

# అవినీతిమయం

≫గడిచిన కాంగ్రెస్ పాలనలో 12లక్షల కోట్ల అవినీతి జరిగింది. జగన్మోహన్‌రెడ్డి పాలన అవినీతి ఆరోపణలు కుంభకోణాలు తప్ప ఏమిలేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు, బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్, ఎంపిలు జివిఎల్ నరసింహారావు, సిఎం రమేష్, సుజనాచౌదరి, టిజి వెంకటేష్, పురందేశ్వరి, విష్ణుకుమార్‌రాజు, సోము వీర్రాజు, పివిఎన్ మాధవ్, కాశీవిశ్వనాధ్‌రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన జాతీయ శిక్షణ మహాసదస్సుకు హాజరైన ప్రధాని మోదీ

# కష్టాలు తీరుస్తాం

≫ కోసం టిడిపి రూ.11700 కోట్లు ఖర్చు చేయగా అందులో 10 శాతం కూడా జగన్ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అలాగే బద్వేలులో కూడా ఈసారి ప్రజల మద్దతుతో తెలుగుదేశం అభ్యర్థి గెలిస్తే ఈ ప్రాంత సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. పంటల భీమా పక్కాగా అమలు చేస్తామన్నారు. అలాగే సోమశిల నుండి సాగు, త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇసుక, మద్యం పేరుతో ప్రజల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారని, ఇప్పటికే ఇసుకతో నాయకులు కోట్లు సంపాదించారని, ప్రతి రోజూ ఇసుక ద్వారా రూ.3 కోట్లు రానిదే జగన్‌మోహన్ రెడ్డి నిద్రపోవడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్ రెడ్డి, లింగారెడ్డి, డా॥ ఓబుళాపురం రాజశేఖర్, వెంగల్‌రెడ్డి, కొంకల రాంబాబు, గంగసాని వేణుగోపాల్ రెడ్డి, అబ్రహాం, రామచంద్రారెడ్డి, కోనసముద్రం శ్రీనివాసులురెడ్డి, అట్లూరు, బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు నియోజక వర్గ రైతులు పాల్గొన్నారు.

# బెజవాడలో కారు బీభత్సం

≫వివరాల ప్రకారం బైక్ టాక్సీ నడుపుతున్న పారుపల్లి లక్ష్మణరావు అనే యువకుడు హైదరాబాద్ నుండి వస్తున్న ఓ ప్రయాణీకుడిని ఎక్కించుకొని బస్టాండ్ నుండి బిఆర్‌టిఎస్ రోడ్డు మీదుగా రామవరప్పాడు కూడలిలో దింపడానికి వెళుతుండగా, అదే రోడ్లో వస్తున్న కారు వెనుక నుండి వీరిని ఢీ కొట్టింది. బైక్‌ను నడుపుతున్న పడమట,చేపల మార్కెట్ వద్ద నివసించే లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. గాయాలపాలైన శ్రీనివాసరావును 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారును గుణదల స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో కారు నజీమా అనే ఆమె పేరు మీద ఉందని, కారు ప్రమాదానికి గురైనపుడు ఆమె సోదరుడు నజీర్ కారును డ్రైవ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుణదల పోలీసులు తెలిపారు.

## టెంపోను ఢీకొన్న లారీ

≫వాహనం ముందు భాగంగా నుజ్జు నుజ్జుగా కాగా అందులో ప్రయాణిస్తున్న గిరిజ(35), రేవంత్(30), లారీ డ్రైవర్ శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను 108లో తిరుపతి రుయా, స్విమ్స్ ఆస్పతుల్రకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రేఖ(24), అజయ్‌కుమార్(25) మృతి చెందారు. టెంపో వాహనం డ్రైవర్ యుగంధర్ పరారయ్యాడు. పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 389465
2nd Prize Rs.7000/- 05191
3rd Prize Rs.3500/-
00046 16951 21604 24022 28560
31043 37035 68709 73233 89557
4th Prize Rs.200/-
0045 4393 4670 5130 5658 5808 5944
7818 8731 9451
5th Prize Rs.100/-
0370 1331 2045 2055 3589 4970 5317
6010 7249 9336
6th Prize Rs.50/-
0066 1830 2993 4637 5537 7415 9152
0067 1856 3015 4638 5642 7465 9276
0087 1888 3127 4800 5876 7603 9305
0261 1903 3295 4862 6174 7616 9374
0487 1905 3516 4954 6207 7984 9421
0583 1910 3805 4958 6249 8072 9507
0669 1970 3955 5134 6348 8101 9635
0892 2001 4040 5161 6496 8458 9842
0956 2028 4325 5205 6689 8528 9947
0957 2054 4349 5213 6739 8669 9959
1109 2208 4365 5364 6912 8881
1137 2530 4394 5369 7100 8992
1388 2655 4546 5378 7189 9032
1727 2880 4550 5443 7302 9070
1808 2925 4601 5526 7350 9133

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 292876
2nd Prize Rs.7000/- 28480
3rd Prize Rs.3500/-
01251 01727 22127 22379 42439
43427 45249 46220 70682 97082
4th Prize Rs.200/-
4833 6292 7031 7643 8372 9467 9650
9922 9924 9940
5th Prize Rs.100/-
0216 0798 2211 2475 2879 2980 4085
6850 7883 9072
6th Prize Rs.50/-
0053 1615 3054 4128 5425 6968 8533
0062 1631 3071 4191 5678 7042 8607
0071 1790 3264 4410 5842 7143 9004
0228 1906 3269 4430 5940 7153 9155
0271 1978 3290 4634 6005 7234 9230
0398 2126 3460 4790 6028 7474 9312
0468 2219 3567 4837 6122 7805 9531
0620 2267 3643 4860 6411 8002 9564
0656 2301 3753 4899 6655 8072 9577
0723 2302 3794 4904 6702 8298 9748
0913 2307 3800 4912 6834 8365
0983 2410 3880 4953 6857 8400
1059 2442 3882 5187 6876 8417
1248 2493 3890 5203 6926 8435
1493 2968 4111 5359 6965 8486

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:11/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 117597
2nd Prize Rs.7000/- 71225
3rd Prize Rs.3500/-
10766 11124 23997 37547 38496
45810 56371 62341 71843 95473
4th Prize Rs.200/-
0093 2473 3424 4654 4875 5443 7305
7360 8213 8802
5th Prize Rs.100/-
0734 0867 1401 2740 4150 4947 7778
8960 9050 9443
6th Prize Rs.50/-
0006 0989 1983 3433 4695 7262 9043
0090 1126 2168 3460 4765 7347 9097
0118 1150 2377 3477 5231 7354 9137
0173 1343 2512 3553 5354 7381 9396
0209 1355 2666 3599 5555 7593 9542
0295 1446 2761 3601 5589 7829 9585
0380 1478 2821 3790 5863 7934 9587
0420 1504 2910 3903 5888 8084 9593
0461 1538 2989 4046 5934 8122 9642
0507 1707 3098 4100 6360 8314 9819
0534 1752 3176 4193 6417 8533
0805 1807 3198 4227 6864 8737
0809 1858 3235 4305 6907 8848
0894 1947 3242 4552 6984 8857
0912 1956 3334 4582 7121 9008

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 448822
2nd Prize Rs.7000/- 59933
3rd Prize Rs.3500/-
03823 07926 22560 34135 36988
63283 65669 68995 76295 87666
4th Prize Rs.200/-
0391 0518 1150 2062 4063 7413 8697
8917 9178 9784
5th Prize Rs.100/-
2065 2468 3975 4162 5311 5607 5977
6942 7077 7535
6th Prize Rs.50/-
0022 1264 2414 3830 5344 7163 8693
0044 1337 2444 3878 5381 7258 8944
0076 1429 2473 3992 5419 7757 8945
0328 1729 2552 4008 5609 7943 8990
0404 1891 2558 4521 5849 7977 9019
0509 1924 2644 4581 5945 8071 9238
0633 1939 2750 4612 6004 8317 9311
0745 1966 2834 4642 6055 8338 9324
0793 1977 2921 4802 6272 8409 9355
0870 2040 3050 5026 6480 8451 9488
0924 2057 3090 5029 6560 8453
0938 2095 3122 5078 6628 8498
0995 2123 3156 5120 6666 8544
1083 2233 3490 5178 6678 8668
1148 2299 3748 5315 6806 8670

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 362508
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
03816 21980 27122 28051 31329
44406 49305 76809 79977 82005
4th Prize Rs.200/-
0698 2578 4250 5692 5845 7959 8111
8157 8753 9990
5th Prize Rs.100/-
0265 1208 2632 4007 4365 6512 7331
7498 7702 8273
6th Prize Rs.50/-
0128 1394 2477 4686 5930 7651 9243
0194 1434 2481 4741 6062 7856 9291
0307 1440 2881 4747 6124 7974 9322
0382 1497 2995 4978 6391 8015 9521
0500 1681 3186 5126 6444 8073 9558
0627 1719 3274 5187 6447 8140 9687
0657 1729 3283 5231 6469 8177 9726
0682 1782 3340 5394 6655 8188 9742
0790 1841 3503 5402 6988 8290 9796
0835 1921 3551 5416 7145 8507 9908
0865 2175 3568 5433 7233 8717
1110 2219 3570 5484 7386 8749
1125 2229 3598 5830 7437 8761
1139 2335 3724 5901 7518 8787
1312 2378 4663 5927 7542 9033

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 256410
2nd Prize Rs.7000/- 60985
3rd Prize Rs.3500/-
00145 24358 36174 74065 87414
90061 93212 93361 93535 99123
4th Prize Rs.200/-
3209 3392 4221 4840 6852 7402 8309
9227 9373 9755
5th Prize Rs.100/-
2928 3526 6078 6548 6562 7357 7748
8214 9092 9782
6th Prize Rs.50/-
0030 1740 3550 4469 5551 6960 9089
0137 1744 3580 4572 5552 7189 9153
0340 1950 3630 4601 5656 7195 9272
0391 2014 3657 4731 5800 7356 9333
0459 2070 3759 4781 6009 7384 9383
0542 2270 3781 4897 6047 8068 9465
0579 2285 3889 4919 6115 8085 9695
0602 2574 3951 4964 6247 8124 9710
0764 2581 3993 4985 6330 8271 9749
0801 2923 4034 5161 6336 8432 9918
0836 3144 4063 5183 6658 8469
1076 3159 4248 5200 6696 8673
1092 3253 4332 5221 6886 8710
1238 3372 4366 5316 6931 8713
1659 3482 4432 5363 6943 8934

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 938387
2nd Prize Rs.7000/- 41775
3rd Prize Rs.3500/-
00732 04566 09506 39064 51689
53918 59172 67609 67709 71518
4th Prize Rs.200/-
0395 2214 2415 3169 4090 4191 6782
8522 9423 9934
5th Prize Rs.100/-
0738 0981 3763 4755 5506 6119 7375
7608 9358 9494
6th Prize Rs.50/-
0023 1824 3297 5407 6553 8025 9077
0182 1915 3539 5469 6555 8104 9289
0388 2071 4122 5492 6663 8219 9448
0496 2156 4137 5496 6766 8255 9550
0533 2247 4431 5618 7000 8294 9656
0572 2257 4668 5877 7227 8363 9767
0655 2299 4753 5951 7538 8518 9839
0702 2467 4754 6003 7543 8564 9898
0816 2574 4863 6058 7627 8612 9924
0833 2661 4928 6129 7629 8667 9950
1176 2715 5103 6335 7642 8769
1195 2842 5161 6386 7695 8806
1629 3083 5237 6393 7742 8822
1674 3089 5294 6438 7773 8996
1793 3291 5345 6442 7829 9006

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 296259
2nd Prize Rs.7000/- 00844
3rd Prize Rs.3500/-
07797 32303 33887 50399 51668
58020 65716 66367 78722 86129
4th Prize Rs.200/-
0116 2462 2611 2747 2771 3230 3848
7110 9544 9978
5th Prize Rs.100/-
1787 3660 4493 5026 5513 5976 6251
6496 9055 9379
6th Prize Rs.50/-
0050 1227 2715 4214 6125 7430 9277
0102 1233 2730 4236 6159 7433 9302
0175 1304 2819 4249 6164 7697 9308
0348 1406 2972 4440 6206 7715 9438
0352 1407 3099 4464 6326 7720 9447
0365 1484 3117 4505 6400 7926 9458
0393 1544 3181 4606 6441 8097 9742
0493 1781 3289 4648 6443 8183 9861
0545 2000 3382 4688 6623 8215 9868
0723 2189 3594 4724 6669 8276 9916
0786 2316 3719 5000 6710 8674
0899 2383 3825 5004 6799 8688
0996 2441 4013 5054 6948 8697
1003 2489 4030 5160 6957 8751
1150 2571 4195 5383 7020 9147

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 939646
2nd Prize Rs.7000/- 32178
3rd Prize Rs.3500/-
18927 31421 38587 47144 54750
54831 55617 69512 96410 98585
4th Prize Rs.200/-
0429 3436 4248 4890 5179 5432 6989
7392 7618 9318
5th Prize Rs.100/-
1992 2567 2945 4132 6673 6781 7408
7773 7922 8846
6th Prize Rs.50/-
0004 1969 2896 3873 5648 7051 8309
0171 2027 2983 3901 5707 7396 8344
0189 2103 3143 3963 5755 7412 8579
0294 2157 3156 4001 6052 7483 8905
0467 2215 3170 4265 6097 7525 9121
0519 2330 3217 4394 6146 7704 9132
0621 2431 3341 4402 6259 7716 9583
0725 2456 3471 4447 6508 7793 9601
0952 2464 3535 4581 6547 7882 9881
1000 2584 3569 4621 6595 7977 9909
1106 2592 3691 4677 6679 7984
1452 2597 3719 4761 6696 7997
1568 2680 3737 4881 6744 8083
1903 2681 3761 5290 6778 8267
1930 2712 3786 5486 7018 8300

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 756422
2nd Prize Rs.7000/- 47651
3rd Prize Rs.3500/-
18943 41219 41990 45057 53430
55343 57288 81415 87495 98713
4th Prize Rs.200/-
0441 2058 2141 2516 3511 3623 4845
7144 7825 9805
5th Prize Rs.100/-
0125 0620 4355 4827 7245 7414 7531
7540 9736 9840
6th Prize Rs.50/-
0189 1854 3259 4969 6410 7599 9081
0427 1890 3432 5211 6438 7863 9126
0545 1900 3442 5308 6650 7900 9172
0559 1912 3955 5327 6758 7907 9189
0565 2075 3987 5361 6837 7993 9254
0875 2246 4184 5396 6878 8179 9363
1104 2526 4276 5472 6968 8263 9573
1139 2566 4340 5489 6971 8310 9745
1203 2579 4345 5543 7039 8450 9746
1269 2776 4560 5705 7097 8514 9772
1296 2806 4626 5756 7229 8528
1309 2831 4655 6083 7370 8638
1552 2934 4769 6144 7533 8639
1577 3014 4822 6370 7546 8683
1707 3235 4867 6389 7584 9051

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 187804
2nd Prize Rs.7000/- 98618
3rd Prize Rs.3500/-
19610 21330 32515 32913 43749
54621 54828 65237 76413 87144
4th Prize Rs.200/-
1218 2160 2433 3219 3912 5688 6688
8568 9454 9631
5th Prize Rs.100/-
1158 1613 1636 2669 3068 4906 5320
5687 8133 9376
6th Prize Rs.50/-
0067 2250 3546 5423 6971 8175 9385
0081 2265 3684 5607 7105 8386 9473
0376 2344 3694 5624 7249 8421 9526
0570 2587 3750 5739 7271 8423 9576
0618 2591 4043 5878 7290 8439 9604
0696 2606 4454 5902 7337 8451 9606
1055 2680 4595 5906 7471 8464 9685
1093 2828 4641 6004 7501 8535 9696
1143 2871 4728 6249 7523 8606 9780
1180 2880 4802 6302 7593 8667 9799
1423 2938 4869 6419 7739 8767
1679 3073 5033 6493 7853 8851
1792 3305 5035 6740 7980 8945
1804 3361 5037 6744 8026 8997
2128 3486 5308 6787 8043 9237

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 564300
2nd Prize Rs.7000/- 75234
3rd Prize Rs.3500/-
18688 29338 31531 42620 53709
64580 75769 86561 97263 97618
4th Prize Rs.200/-
1108 1494 1568 1574 1772 5619 6552
7490 7982 8052
5th Prize Rs.100/-
0400 1808 2181 2353 3802 4961 7029
8453 8508 9428
6th Prize Rs.50/-
0091 1705 2886 4827 6368 8000 9247
0104 1773 2937 4885 6384 8015 9339
0118 1780 3082 4938 6500 8054 9365
0452 1833 3163 4994 6651 8186 9621
0495 1870 3216 5419 6881 8193 9693
0668 1905 3385 5466 7404 8292 9846
0672 2119 3413 5599 7439 8416 9871
0685 2133 3493 5624 7471 8437 9881
0773 2140 3700 5758 7501 8484 9935
0912 2244 3818 5782 7591 8681 9992
0921 2318 3844 5892 7616 8748
0997 2467 4299 6213 7733 8964
1054 2605 4380 6228 7787 9008
1132 2621 4408 6265 7871 9046
1233 2623 4489 6279 7915 9065

# గోల్డ్ స్కీం నిర్వాహకుల ఆత్మహత్య



రామారావు, దుర్గాదేవి (ఫైల్

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** భవానీపురానికి చెందిన గోల్డ్ స్కీం నిర్వాహకులు దివి తారక రామారావు,తుపాకుల దుర్గాదేవిలు శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతంపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భవానీపురంకు చెందిన దివి తారక రామారావు ఒన్‌టౌన్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. అదే ప్రాంతంలోని బాలబాస్కరనగర్‌లో నివాసం ఉండే తుపాకుల దుర్గాదేవితో పరిచయం ఏర్పడగా ఇద్దరూ కలిసి దుర్గాదేవి గోల్డ్ స్కీం పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించారు. నెలకు కొంత మొత్తం చెల్లిస్తే బంగారు ఆభరణాలిస్తామంటూ నమ్మబలికారు. దుర్గాదేవి గతంలో తాను చేసిన చీరెల వ్యాపారంలో జనాలతో ఉన్న పరిచయంతో మహిళల నుండి డబ్బులు వసూలు చేసి చాలా మందిని గోల్డ్ స్కీంలో సభ్యులుగా చేర్పించారు. ఇదే కాక ప్రైవేటుగా చీటీలు చీటీలు వేయడం,వడ్డీలకు డబ్బులు తీసుకోవడం కూడ చేసారు.

సుమారు రూ.2 కోట్లకు పైగానే డబ్బులు ప్రజల నుండి వసూలు చేశారు. కొంత కాలం నుండి రామారావు,దుర్గాదేవిలు చేస్తున్న వ్యాపారంలో నష్టాలను చవిచూడంతో స్కీం సభ్యులకు ఆభరణాలు ఇవ్వడం ,అప్పు ఇచ్చిన వారికి తిరిగి చెల్లించడం కష్టంగా మారింది. దీంతో ఒకరి నుండి డబ్బులు తీసుకొని,మరొకరికి చెల్లిస్తూ రొటేషన్ చేసి నెట్టుకొచ్చారు. చీటీ పాడుకున్న వారికి రూ.2,3 వరకు వడ్డీ ఇస్తామంటూ నమ్మించారు. చీటీలు వేసిన వారు కూడ వారికి లక్షల్లోనే డబ్బులిచ్చారు. ఈ నేపథ్యంలో తారక రామారావు అనారోగ్యానికి గురికావడంతో ఖాతాదారులకు డబ్బులు చెల్లించడం కష్టతరమయ్యింది. తీర్చే పరిస్థితి లేకపోవడంతో వీరిద్దరు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దుర్గాదేవి నివాసంలో ఇద్దరూ కలిసి శనివారం సాయంత్రం పురుగుల మందు త్రాగారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని బంధువులు ఆస్పత్రికి తరలించగా వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వారి ఇళ్ళ వద్దరు సమాచారం తెలుసుకున్న భాధితులు భారీగా చేరి లబోదిబోమన్నారు. రూ.లక్షల్లో డబ్బులిచ్చామంటూ పోలీసుల వద్ద మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నారు.

# ఇంకా ఎప్పటికి?

≫దని అంచనాతో ఈ పనులు మరింత ఆలస్యం చేశారు.దీంతో ఈ ఆనందనిలయం బంగారుతాపడం పనులు మళ్ళీ కొంతకాలం ఆలస్యం జరిగే సూచనలు లేకపోలేదు. ఈ ఏడాది అధికమాసం కావడంతో కలియుగవైకుంఠవాసుడు...ఏడుకొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబర్‌లో 17వ తేదీ నుంచి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో 14వతేదీ నుంచి 23వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిపించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాల సమయానికి ముందుగానే ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టే వీలులేదు. దీంతో ఈఏడాది నవంబర్ మొదటి వారంలోగానీ ఈ పనులు మొదలుపెట్టే ఆలోచన కూడా టిటిడి వర్గాల్లో ఉంది. ఇప్పటికే పలుదఫాలు బంగారుతాపడం పనులు విషయంపై చర్చించినా ఆ దేవదేవుడు కరుణాకటాక్షాలు లభించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ పనులు లాంఛనంగా మొదలుపెట్టాలని యోచించినా ముందుకు సాగలేదు.

**భక్తుల రద్దీకారణంగానే....పనులు జాప్యం!:**

దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు గత ఏడాది మార్చినెల నుంచి తిరుమలకు వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతోంది. సరాసరి ప్రతినెలా 22లక్షలమంది వరకు భక్తులు ఇష్టదైవం తిరుమలేశుని దర్శనం చేసుకోగలుగుతున్నారు. ఈ సమయంలో ఆనందనిలయం విమానగోపురం బంగారుతాపడం పనులు మొదలుపెట్టడానికి ముందు వైఖానస ఆగమం ప్రకారం ముందుగానే బాలాలయం నిర్మించుకోవాలి. బాలాలయాన్ని ఆలయం ప్రాంగణం లోపల పాతకల్యాణోత్సవమండపంలో ఏర్పాటుచేసేందుకు కూడా ఆగమపండితులు, అర్చకులు నిర్ణయించారు. దీనికంటే ముందు ఆనందనిలయంలో బంగారువాకిలిలో కొలువైన దివ్యమంగళరూపం వెంకన్న మూలవిరాట్టులోని దివ్యశక్తిని దారుశిల్పం బింబంలోకి పంపుతారు. ఆ తరువాత పనులు మొదలైతే బాలాలయంలోని వేంకటేశ్వరునితోబాటు బంగారువాకిలిలోని మూలవిరాట్టును కూడా భక్తులు దర్శించుకునేలా టిటిడి అధికారులు ఏర్పాట్లలో ప్రణాళికలు రూపొందించుకున్నారు. అయితే బంగారుతాపడం పనులు మొదలైతే రోజుకు 30వేలనుంచి 40వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పించే అవకాశం ఉంటుంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అసౌకర్యం కలిగించలేక టిటిడి ఈ పనులు వాయిదావేసుకుంది. గతంలో 1957వ సంవత్సరంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టినట్లు రికార్డుల్లో ఉంది. అప్పట్లో భక్తుల సంఖ్య తక్కువగా ఉండేది. దాదాపు 60ఏళ్ళ తరువాత మళ్ళీ వెంకన్న ఆనందనిలయం విమానగోపురం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ముహూర్తం ఖరారుచేసినా వాయిదాపడింది. ఇక ఈ ఏడాది ఆపదమొక్కులవాడి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత బంగారుతాపడం పనులు మళ్ళీ మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేయనున్నారనేది తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

12-6-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
నవమి మ.01-24; ఉత్తరాభాద్ర 04-49
వర్జ్యం రా.04-20 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** వృథా కాలక్షేపం చేస్తారు. మానసిక ఆందోళన చెందుతారు.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా వుండండి. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**వృశ్చికం:** శ్రమ అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. స్వల్ప ధన లాభం.

**మకరం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్ధలకు అవకాశం. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మానసిక వత్తిడి ఉంటుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
12-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 132, పేజీలు : 10+6 వెల : 6.50

## మణిపూర్ అల్లర్లలో 50వేలమంది నిరాశ్రయులు
13లో

## ఒకే వేదికపై 2153 జంటలకు వివాహాలు

# గ్లోబల్ సిటిజన్లుగా మన విద్యార్థులు



### విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలకు సిఎం జగన్ శ్రీకారం
### విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం వర్కింగ్ కమిటీ

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దేందకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక కార్యచరణ చేపట్టారు.సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఫలితాలను సాధించాలని ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సాంకేతిక విద్యారంగంలో విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడంతో పాటు వారు విశ్వవ్యాప్తంగా ఏ దేశానికి చెందిన వారినైనా ఎదుర్కోనే దిశలో వారిని సిద్ధం చేసేందుకు మరో అడుగు ముందుకు వేసారు. సిఎంఒ, సమాచార, పౌర సంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అందించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలకు మించిన విద్యా ప్రమాణాలకన్నా వినూత్న స్థాయిలో రాణించాలని సిఎం జగన్ ఆకాంక్షిస్తున్నారు.ఆ దిశలోనే ఆయన పాఠశాల విద్యా స్థాయిలో సంస్కరణలు తీసుకుని వస్తున్నారు.భవిష్యత్తు టెక్నాలాజీ రంగానికి అవసరమయ్యే నేపుణ్యాలతో ప్రభుత్వ విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిద్ది వారికి హైఎండ్ టెక్నాలాజీ రంగంలోని ఉన్నత ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.దీని కోసం ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, గ్లోబల్ టెక్ కంపెనీల ప్రతినిధలతో ఉన్నత స్థాయి వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసారు. పాఠ్య ప్రణాళిక, ఉండాల్సిన మావనవనరులు, సదుపాయాలపై వచ్చే నెల జూలూ16 నాటి కల్లా వర్కింగ్ గ్రూపు నివేదిక ఇవ్వనుంది.సిఎం జగన్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చారు.అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెన, విద్యాదీవెన లాంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పాఠ్యప్రణాళికపరంగా,మౌలిక సదుపాయాల పరంగా ఎన్నెన్నో మార్పులు తీసుకుని వచ్చారు, దీంట్లో భాగంగా 2019-20 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోల ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో 41 లక్షల మంది విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుతున్నాయి. దీనికి అనుగుణంగా విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా ప్రభుత్వం 2020-21 విద్యాసంవత్సరంలో సిఎం జగన్ ప్రభుత్వం ≫2

# జగన్ పాలన అంతా అవినీతిమయం





ఆదివారం సాయంత్రం విశాఖలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమితషా, హాజరైన జనసందోహం

### రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడోస్థానం
### ప్రధాని మోడీ ఇస్తున్న బియ్యానికి జగన్ తన ఫోటో పెట్టడమేమిటి?
### 10 లక్షల కోట్లు ఇచ్చాం.. ఏదీ అభివృద్ధి?
### విశాఖ బహిరంగసభలో అమిత్‌షా

**విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త :** విశాఖలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల రైల్వే గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మోడీ సర్కారు గత తొమ్మిదేళ్లలో 8 లక్షల కోట్లు కేటాయించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మోడీ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని వివరించారు. ఎపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలన అంతా అవినీతిమయం అని తెలిపారు. రైతులు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3 స్థానంలో ఉంది ఈ విషయంలో జగన్ సిగ్గుపడాలని మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోడీ ఇస్తున్న ఉచిత బియ్యానికి జగన్ ఫోటో పెట్టుకుంటున్నారని అన్నారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు దోపిడీ చేస్తున్నారని అన్నారు. 25 పార్లమెంటు జిల్లాలో సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. 10 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చాము ఆ అభివృద్ధి ఎక్కడ కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం నుంచి రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లను ఇచ్చామని తెలియజేశారు. అనంతరం ≫2



# 'నైరుతి' వచ్చేసింది..

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోకి నైరుతి పవనాలు ప్రవేశించాయి. తిరుపతి జిల్లా శ్రీహరి కోట సమీప ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరించాయని విజయవాడ(అమరావతి) వాతావరణ శాఖా కేంద్రం అధికారులు వెల్లడించారు. నైరుతి పవనాలు ఉత్తర కోస్తా శ్రీహరికోట, కర్ణాటక, తమిళనాడులోని ధర్మపురి,రత్నగిరి, శివమొగ్గ, హసన్ తదితర ప్రాంతాలపై ఉన్నట్లు ఐఎండి తెలిపింది. కర్ణాటక, తమిళనాడ,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి పవనాలు విస్తరించేందుకు అనువైన పరిస్థితులున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 24గంటల్లో రాష్ట్రంలోని మరి కొన్ని ప్రాంతాలకు నైరుతి ప్రభావంతో సన్నటి జల్లులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని ఐఎండి అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. రోజుకు సగటున ప్రాంతాన్ని బట్టి 42 డిగ్రీల నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం కుడా రాష్ట్ర వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత 42 డిగ్రీలున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో నైరుతి పవనాలు రాష్ట్రంలో ప్రవేశించడంతో కనీసం వాతావరణం చల్లబడి ఉపశమనం లభిస్తోందని ప్రజలు భావిస్తున్నారు.

## గోల్డ్ స్కీం నిర్వాహకుల ఆత్మహత్య 2లో
### డబ్బులు చెల్లించలేకే ఆత్మహత్యకు పాల్పడిన వైనం

## బెజవాడలో లేడీ బాక్సింగ్ కోచ్‌పై దాడి 8లో

# కడప రైతుల కష్టాలు తీరుస్తాం

### ● పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే ● రైతులతో ముఖాముఖిలో లోకేష్



ముంపు సమస్యలను పరిష్కరించాలని లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

**బద్వేలు, జూన్ 11 ప్రభాతవార్త :** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, ఈ ప్రాంతం అంతా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున రైతుల కష్టాలను తీరుస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా అట్లూరు మండలం నబియాబాద్‌లో బద్వేలు నియోజకవర్గ రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ సోమశిల ముంపు బాధితులకు వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో న్యాయం చేస్తామని ఎంపీ అవినాష్ రెడ్డి మాట ఇచ్చి కూడా తప్పడమే కాకుండా 4 సంవత్సరాలైనా ఇంత వరకూ ముంపు సమస్యలను పరిష్కరించకపోవడం దురదృష్టకరం అన్నారు. బద్వేలు తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 వేల ఎకరాలు మాత్రమే సాగులో ఉన్నాయని, 83 చెరువులు ఉన్నా నీరు లేదని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షా 70 వేల ఎకరాలు సాగులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోవర్ సీలేరు ప్రాజెక్టు ఆధునీకరణ చేస్తామని హామీ ఇచ్చి జగన్ మోసం చేశారని, రాయలసీమ రైతులకు నీరు ఇస్తే బంగారు పండిస్తారనే ఉద్దేశ్యంతో వారిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నారా లోకేష్ వివరిస్తూ రాయలసీమ కష్టాలను తీర్చేందుకు ప్రత్యేక దృష్టిపెడుతామని, ఈ యువగళం ద్వారా రైతుల కష్టాలు తెలుసుకోవడం జరిగిందని, ఖచ్చితంగా న్యాయం చేసి మళ్లీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉపాధి హామీని హార్టికల్చర్‌కు అనుసంధానం చేయించాలని రైతులు కోరారు. సగిలేరు ప్రాజెక్టు గేట్లు పోయి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. పోరుమామిళ్ళ నుండి నక్కలగండి వరకు ఉన్న కాలువలపై దృష్టిపెట్టక పోవడంతో పంటలకు సాగునీరు లేక ఇక్కట్లు పడుతున్నామన్నారు.

పోరుమామిళ్ళ, అట్లూరు, బి.కోడూరు ప్రాంతాలలో భూములు ఉన్నా పంటలు పండించలేని దుస్థితిలో ఉన్నామని రైతులు లోకేష్‌కు వివరించారు. రాయలసీమలో వైఎస్సార్సీకి అధికారం ఇచ్చారని, కానీ మీ సమస్యలను పరిష్కరించలేదని, ఈ సారి రాయలసీమ ప్రజలు తెలుగుదేశంకు మద్దతిస్తే మీ కష్టాలు తీరడమే కాకుండా రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి మీ ముందుకు వస్తామన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చి ఎంతో మంది రైతులను ఆదుకోవడం జరిగిందని, వైసీపీ వచ్చాక డ్రిప్ఇరిగేషన్‌నుకూడా నిర్లక్ష్యంచేశారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల ≫2



# నేటినుంచే బడులు

### వారం రోజులు ఒంటిపూట

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర తర్జనభజనల అనంతరం రాష్ట్రంలో నేటినుంచే పాఠశాలలను పునః ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వేసవి ఎండలు రాష్ట్రమంతటా 42 నుంచి 44 సగటు ఉష్ణోగ్రతల్లో నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పాఠశాలల పునః ప్రారంభంపై ఆలోచన చేయాలని అన్ని వర్గాల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలలను ముందుగా ప్రకటించినట్లుగా సోమవారం యధావిధిగా తెరవాలని నిశ్చయించింది. అయితే వారం పాటు అంటే ఈ నెల 17వ తారీఖు వరకు ఉదయం 7.30గంటల నుంచి 11.30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఉష్ణోగ్రతలు, వడగాల్పులు అధికంగా ఉన్న దృష్ట్యా వేసవి సెలవులు వాయిదా వేయాలని విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విపక్షపార్టీలు,తల్లిదండ్రుల కమిటీలు కోరుతున్నాయి.అయితే విద్యా సంవత్సరం నడవడికలో ఇబ్బంది ఉండకూడదని,వేళల మార్పుతో పాఠశాలలను రేపటి నుంచే తెరవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అంతే కాకుండా ఈ నెల 12నుంచి 17వ తేది వరకు జగనన్న విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది,ఈ నెల 19వ తేది నుంచి విద్యా ప్రణాళిక షెడ్యూలు ప్రకారం పాఠశాలలు పూర్తి స్థాయిలో నడుస్తాయని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. విద్యార్థులకు పాఠశాల తెరచినరోజే జగనన్న విద్యా కానుకను అందించేందుకు ఏర్పాట్లు చేసింది.

## ఇమ్రాన్‌పై మరో భూ ఆక్రమణ కేసు 13లో



# బెజవాడలో కారు బీభత్సం
### యువకుని మృతి

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** శనివారం అర్థరాత్రి బిఆర్టీఎస్ రోడ్డులో కారు బీభత్సం సృష్టించింది.కారు వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడినట్లుసమాచారం. ప్రమాదం జరిగిన తర్వాత కారు సెన్సార్ బ్లాక్ అవడంతో కారును నిర్వాహకులు అక్కడే వదిలి పరా రయ్యారు. పోలీసులు తెలిపిన ≫2

# టెంపోను ఢీకొన్న లారీ
### ఐదుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు
### వడమాలపేట టోల్ ప్లాజా వద్ద ఘోర ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన టెంపో

**వడమాలపేట, జూన్ 11 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం తిరుపతి-చెన్నై జాతీయ రహదారిలో టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. తిరుపతిలోని ఎస్ఆర్ ఇండియా ప్రైవేటు ప్రాపర్టీస్ కంపెనీలో పని చేసే ఉద్యోగి అంజేరమ్మ కనుమలో ఆదివారం పొంగళ్లుపెడుతుండగా కార్యక్రమానికి హాజరయ్యేందుకు బంధువులు, కంపెనీలో పని చేసే వారు తిరుపతి నుంచి టెంపో ట్రావెల్స్ వాహనంలో బయలుదేరారు. వడమాలపేట టోల్‌ప్లాజా నుంచి రాంగ్ రూట్‌లో అంజేరమ్మ కనుమకు వెళుతుండగా పుత్తూరు నుంచి తిరుపతికి వెళుతున్న పాల లారీ ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈప్రమాదంలో టెంపో ట్రావెల్స్ ≫2



# 'బంగారు తాపడం' ఇంకా ఎప్పటికి?

### బ్రహ్మోత్సవాలకు మరో మూడు నెలలే వ్యవధి
### ఏవో కారణాలతో పనుల్లో పెరుగుతున్న జాప్యం

**పి.పద్మనాభమ్/తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం విమాన గోపురం బంగారుతాపడం చేయాల్సిన పనులు ఈఏడాది ఇక ఎప్పుడు మొదలవుతాయనే అనుమానాలు అటు వెంకన్న భక్తుల్లో ఇటు టిటిడి వర్గాల్లో మొదలయ్యాయి. ఈ పనులు ముందుగానే అనుకున్న ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చేపట్టేందుకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. అయితే తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ గోపురం బంగారుతాపడం పనులు చేపట్టే కాంట్రాక్టర్ నిర్ణయించిన గడువులోపు పూర్తిచేయలేదనే ఒకే కారణంతో తిరుమల ఆనందనిలయం బంగారు తాపడం పనులు వాయిదావేశారు. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఆనందనిలయం బంగారు తాపడం పనులు చేపట్టే అంశంపై ఆలయ అర్చకులు, ఆగమపండితులు, టిటిడి ఉన్నతాధికారులు సంయుక్తంగా సుదీర్ఘంగా చర్చించారు. బంగారుతాపడం పనులకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేశారు. ఇందుకు అవసరమైన బంగారు కూడా దాతల నుంచి సేకరించడంతోబాటు టిటిడి వద్ద ఉన్న బంగారును వినియోగించుకోవాలని నిర్ణయించారు. దీనిపై అటు ఆగమ పండితులు, టిటిడి పాలకమండలి కూడా ఆమోదం తెలిపింది. అయితే ఈ పనులు మొదలుపెడితే ఆరునెలలు సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఇందుకు తగ్గట్లు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా రెట్టింపడం,రోజువారీగా లక్షమంది వరకు వస్తుండటం జరుగుతుంది. అంతేగాక ఏప్రిల్ నెలనుంచి జూన్ 30వరకు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు నేపథ్యంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుం ≫2

12-6Pg4 :Layout 1 6/12/23 12:00 AM Page 1



వార్త


మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# ఆత్మహత్యలపై నిషేధం!

దేశంలో దుర్భిక్ష వాతావరణం నెలకొని నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, సామాన్యుడు జీవించలేని పరిస్థితులు ఏర్పడిన తరుణంలోనే ఆత్మహత్యలు ఎక్కువ కొనసాగుతాయి. ఏదేని కుటుంబంలో ఏర్పడిన వివాదాలు, ఆస్తుల తగాదాల్లో అమాయకంగా బలయిన ప్రాణులు కూడా విధిలేని పరిస్థితుల్లో తమ సమస్యలకు పరిష్కారం ఆత్మహత్యలేనన్న నిర్ధారణకు వచ్చి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఏదేశంలో అయినా సరే దుర్భర దారిద్ర్యం, కడుపేదరిక జీవనమే భవిష్యత్తు అంధకారం అవుతుందన్న ఆక్రోశం ఈ కుటుంబాలను ఆత్మహత్యల వైపు పురిగొలుపుతోంది. ఏదేశంలో అయినా సాధారణంగా జరిగే ఆత్మహత్యలు ఆర్థిక బాధలే ప్రధానంగా కనిపిస్తాయి. కానీ ఉత్తర కొరియాలో ప్రజలకు జీవనం మరింత దుర్భరంగా ఉంటుంది. నియంతపాలనలో ఉత్తరకొరియా ప్రజలు ఆ దేవుడు చెప్పిందే వినాలి. అదే ఆచరించాలి. ఫలితంగా వారి జీవనశైలి దుర్భరంగా మారుతోంది. ఈ నియంత ఆంక్షలు, నియంత్రణలో బతుకు దుర్భరం అయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిత్యం అణుపరీక్షలు, క్షిపణుల తయారీలో నిమగ్నం అయి అగ్రరాజ్యాలకు సవాలుగా మారుతున్న కిమ్ ఇపుడు దేశంలో ఎదుర్కొంటున్న పరిస్థితులకు జవాబు దారీ కావాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఒక్కటే మార్గం అనుకున్నారోఏమో కానీ ప్రపంచంలో మరే ఇతర దేశాధినేత చేయలేని విధంగా కొత్త ఉత్తర్వులు తీసుకువచ్చారు. ఆత్మహత్యలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేసి ప్రపంచదేశాలను విస్తుపోయేలా చేసారు. దేశంలో గత ఏడాది కంటే 40శాతం ఆత్మహత్యలు పెరిగాయని అందువల్లనే హడావిడిగా తన కేబినెట్ సహచరులతో చర్చించి అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో ఆత్మహత్యలపై నిషేధం ప్రకటించారని రేడియోఫ్రీ ఆసియా ప్రకటించింది. అంతేకాకుండా పొరుగుననే ఉన్న దక్షిణకొరియా జాతీయ నిఘా సేవల సంస్థ కూడా ఈ నివేదికను ప్రకటించింది. ప్రస్తుతం కిమ్ రాజ్యంలో అంతర్గత సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారు. నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి. క్రైమ్‌రేటు కూడా పెరిగింది. ఇదంతా కూడా సులభతర జీవనవ్యవస్థలు లేకపోవడం వల్లనేనని పొరుగుదేశం చెపుతోంది. ఉత్తర హాంగ్యాంగ్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో 35 ఆత్మహత్యల కేసులు నమోదయినట్లు కిమ్‌దృష్టికి తెచ్చారు. కొన్ని కుటుంబాలయితే సమిష్టిగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కూడా అధికారులు కిమ్‌దృష్టికి తెచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం వెతకలేకపోయిన అధికార యంత్రాంగం ఈపరిస్థితికి కారణం తీవ్రస్థాయి పేదరికం, ఆకలి దప్పులేనని మాత్రం తేల్చింది. వీటన్నింటికీ పరిష్కారం నిషేధం విధించడమే అని భావిస్తున్న ఈ యువ నియంత దేశంలో ఎక్కడికక్కడ స్థానిక ప్రభుత్వాలే ఈ ఆత్మహత్యలు నిలిపివేతకు బాధ్యతలు తీసుకోవాలని కూడా హుకుం విధించారు. ఆకలి మంటలు భరించలేక కొన్ని కుటుంబాలు ఎలుకల మందులు తిని ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు అధినేత దృష్టికి వచ్చింది. అంతేకాకుండా ఆత్మహత్యలు అనేది సోషలిజానికి వ్యతిరేకం అని దేశద్రోహ నేరంగా కిమ్ అభివర్ణించి ఉత్తర్వులు కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ రహస్య ఉత్తర్వులతో దేశంలో ఆత్మహత్యలు ఆగుతాయా అంటే సందేహమే. కిమ్ విధానాల కారణంగా నిత్యావసర వస్తువులు చుక్కలనంటే స్థాయికి చేరింది. ద్రవ్యోల్బణం పతాకస్థాయికి చేరడంతో నిత్యం వినియోగించే ఆహార ఉత్పత్తులు సైతం దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆర్థికవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటున్నా కిమ్ మాత్రం తన అణుపరీక్షల్లో నిమగ్నం అవుతూ ప్రజలను పట్టించుకోవడంలేదన్నది నగ్నసత్యం. కొన్నేళ్లుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి మందగించింది. ఈ ఏడాది సుమారు ఎనిమిది లక్షల టన్నుల బియ్యం కొరతను ఎదుర్కొంటున్నట్లు దక్షిణకొరియా వేగుల సంస్థ ఎన్ఐఎస్ ప్రకటించింది. దేశంలో కరవు పరిస్థితులు మరింతగా విజృంభించడంతో ప్రజలు గత్యంతరం లేక చావును కోరుకుంటున్నారు. ఈ ఆహార కొరత వల్లనే దేశ జనాభాలో 42 శాతం మందికి పౌష్టికాహారం అందడంలేదని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కమిటీ కూడా నిర్ధారించింది. ప్రతి లక్ష మంది జనాభాలో 8.2 ఆత్మహత్యలు నమోదవుతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ఆత్మహత్యల రేటింగ్‌లో ప్రపంచ దేశాల్లో ఉత్తరకొరియా 45వ స్థానంలో నిలిచింది. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజలకు ఆహార కొరత లేకుండా చూడాల్సిన కిమ్ తన నియంతృత్వ వైఖరిని మరోసారి బయటపెట్టుకున్నారు. ఏకంగా ఆత్మహత్యలపైనే నిషేధం విధించారు. ఆపడం ఎలా సాధ్యం అన్నది పక్కనపెడితే ఇపుడు కిమ్ రాజ్యంలో అధికారులకు ఈ ఉత్తర్వులు అమలు చేయడం కూడా చావును కొనితెచ్చుకోవడం లాంటిదే. గడచిన 12 ఏళ్లుగా ఉత్తర కొరియాను ఏకఛత్రాధిపత్యంగా ఏలుతున్న కిమ్ చెప్పిందే వేదం, పలికిందే శాసనం అన్నట్లుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కిమ్‌జాంగ్ ఏ నిర్ణయం ప్రకటించినా కూడా అది ప్రపంచదేశాల్లో విస్తృతస్థాయిలో చర్చనీయాంశంగా మారుతుంది. పొరుగున ఉన్న చైనా నుంచే కొవిడ్ వచ్చే ప్రమాదం ఉందని తెలిసిన కిమ్ ఏకంగా సరిహద్దులన్నింటినీ మూసివేసి నిత్యావసరాలకు కొరతను తెచ్చిపెట్టారు. ఇలాంటి దుందుడుకు చర్యల్లో భాగమే ఇపుడు కొత్తగా వచ్చిన ఆత్మహత్యలపై నిషేధం. ఈ ఉత్తర్వులపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలు ఎలా స్పందిస్తాయో ఆదేశ ప్రజలకు ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి అన్న ప్రశ్నలకు కాలమే సమాధానం చెపుతుంది.

వివేకశూన్యుడైన మిత్రుడు వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.



షేక్స్పియర్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### బాధ్యులెవరు?

**విజయవాడ**, గుంటూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో చెత్త తరలింపునకు 8 నెలల్రకితం తెప్పించిన ఆటోలను ఇంతవరకు వినియోగించకుండా ఉంచడంతో వాటిలో చాలా వరకు పని చేయని స్థితిలోకి వెళ్లాయి. ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు ఈ విధంగా దుర్వినియోగం అవ్వడం చాలా బాధాకరం. ప్రజలు పన్నులు కడుతుంటే మీడియాకు బాధేంటి అనితుంటరి ప్రశ్నలు వేసిన సదరు అధికారి ఇప్పుడు ప్రజలకు తమ నిర్వాకంపై ఏమి సంజాయిషీ ఇస్తారు? భారీ వేతనాలు, సకల సౌకర్యాలతో ఎసి గదుల్లో కూర్చుని ప్రజలకు చేస్తున్న సేవలు ఏమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్తీలపై నిఘా పెట్టాలి

**కేకులు**, స్వీట్లు, ఐస్‌క్రీములు, వంటనూనెలు ఇలా నిత్యావసరాలన్ని కల్తీచేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు కొందరు వ్యాపారులు. ఇలాంటి కేటుగాళ్లపై నిఘా ఉండాలి. ప్రతి రెండు నెలలకొకసారైనా ఫుడ్‌సెఫ్టీ అధికారులు తనిఖీలుచేపట్టాలి. హోటళ్ల రెస్టారెంట్లల్లో వినియోగించే నూనెలు, ఇతర ఆహారపదార్థాలు నాణ్యమైనవో లేవోతనిఖీ చేపట్టాలి. హోటళ్లలోపరిశుభ్రమైన వాతావరణంఉండేలా చర్యలు తీసుకునేలా నిఘా ఉంచాలి. కిరాణా షాపులలో ఇటీవల కాలంలో నూనె ప్యాకెట్లు,సబ్బులు తదితర వస్తువులను కాలం చెల్లిన తరువాత కూడా విక్రయిస్తున్నారు. ఇలాంటివి జరగకుండా ఆహారపదార్థాల కల్తీలు చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టాలి.

-తోట యోగేందర్ మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### సఖ్యతతో పనిచేయాలి

**కర్ణాటకలో** చిత్తుగా ఓడి అధికారాన్ని కోల్పోయిన బిజెపి నాయకులు చేతులు కట్టుకుని కూర్చోరు. అవకాశం కోసం గోతికాడి నక్కల్లాగా ఎదురు చూస్తుంటారు. అసమ్మతి నాయకులని రెచ్చగొట్టి రాజకీయ సంక్షోభం సృష్టించాలని చూస్తారు. ఏమాత్రం అలసత్వంవహించినా 2019పరిణామాలు పునరావృతం అవుతాయి. ఆరాష్ట్రంలోని కాంగ్రెస్‌నాయకులతో కలిసి తెలంగాణకు చెందిన నాయకులు కూడా కర్ణాటకలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడ్డారు. ఇద్దరి కష్టం బూడిదలో పోసిన పన్నీరు కాకూడదు. 135 స్థానాలలో ఘనవిజయం సాధించామన్న సంతోషం మూడునాళ్ల ముచ్చట కాకూడదు ఇద్దరు బలమైన నాయకులు ఎన్నికలకు ముందు ఎలా కలిసిమెలిసి సఖ్యతతో పనిచేసారో ఇప్పుడు కూడా అలానే పనిచేయాలి.

-మిథునం, హైదరాబాద్

### మహిళా రిజర్వేషన్‌కు మోక్షం ఎప్పుడు?

**చట్టసభల్లో** మహిళా రిజర్వేషన్ల అంశం గత మూడు దశాబ్దాలుగా నలుగుతున్నా, ఇప్పటికీ దానికి మోక్షం లేకపోవడం బాధాకరం. దీనికి సంబంధించి రాజ్యసభలో 2010లో 108వ రాజ్యాంగ సవరణ ఆమోదం పొందినా కూడా ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. 2014,2019లో రెండు లోక్‌సభల గడువు తీరి రద్దయి ఉనికిలోకి వచ్చిన మూడవ సభలో కూడా ఇంత వరకు ఆమోదం పొందలేదు. 2008లో యుపిఏ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లునుఆమోదం తెలిపింది. తరువాత లోక్‌సభ, సగానికిపైగా రాష్ట్రాలు ఆమోదం తెలిపి ఉంటే అది చట్టరూపం దాల్చి ఉండేది. ఇంతవరకు అది జరగలేదు. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్చ కూడా జరగకపోవడం ఈ దేశంలో మహిళలు చేసుకున్న దురదృష్టం. మహిళలకు రిజర్వేషన్లు కల్పించకపోగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో కేవలం తొమ్మిది శాతమే సగటున ఉండడం చూస్తుంటే మహిళలకు రాజకీయ స్వయం ప్రతిపత్తి కల్పించడంలో అన్ని ప్రధాన పక్షాలు ఎంతటి వివక్షతను చూపిస్తున్నాయో ఇట్టే అర్థం అవుతుంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలి

**ప్రపంచంలో** హిందూ భక్తులందరూ కొలిచే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికొలువుండే తిరుమల గగనతలంపై నుండి విమానాలు వెళ్తున్నాయి. ఆగమశాస్త్రం ప్రకారం తిరుమలపైనుండి విమానాలు సంచరించకూడదు. నిఘావర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమల భద్రత, రక్షణ రీత్యానే కాకుండా హిందువుల మనోభావాలను కూడాదృష్టిలో పెట్టుకొని తిరుమల గగనతలాన్నినోఫ్లయింగ్ జోన్‌గా కేంద్రప్రభుత్వం ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతుల కష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు చోద్యంచూశారు. ధాన్యం కొనుగోలుచేయడంలేదు, చేసినదానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి!

**అన్నిప్రభుత్వ పాఠశాలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపా ధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి.**

**నరేందర్ రాచమల్ల**

వేసవి సెలవులు పూర్తవుతూ బడులు తెరుచుకోనుండడంతో పిల్లలంతా ఆటపాటలకు స్వస్తిపలుకుతూ సందడి చేస్తుంటే ప్రభుత్వ బడుల నుండి అభ్యసన పట్ల హామీ లభించడం లేదంటూ పేరెంట్స్ అందరూ ప్రైవేట్ పాఠశాలలవైపు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాలంటే భారీ ఫీజులు. ఈ ఫీజుల వివరాల విషయంలో తల్లిదండ్రుల గుండెల్లో అలజడి చెలరేగి వారిని ఏ పాఠశాలలో చేర్పించాలో సంకటస్థితి ఎదుర్కొంటున్న సందర్భం. సమాజం ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోవడంతో దేశ విద్యారంగంలో గత రెండు దశాబ్దాలుగా ఎనలేని మార్పులు చోటు చేసుకున్నాయి. సమాజంలో నానాటికీ చిన్న కుటుంబాల సంఖ్య పెరగడం, వారి పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి విద్యనుతమ పిల్లలకు అందించాలనే స్పృహ కూడా తల్లిదండ్రులలో బాగా పెరిగిపోయింది. ఈ ఆలోచనను పునాదిగా చేసుకొని కొందరు నిరుద్యోగులైన విద్యావంతులు ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేసుకుని తమ జీవితాలను వెలిగించుకోవాలని భావిస్తున్న తరుణంలో విద్యారంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ గ్రూపులు ప్రవేశించి వ్యాపార దృక్పథంతో కోట్లు గడించే కామధేనువుగా మార్చేశారు. ప్రాథమిక స్థాయి నుండే కాన్సెప్ట్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లను స్థాపించి మధ్యతరగతి వారిని, ఆ పైస్థాయి వర్గాన్ని కూడా విశేషంగా ఆకర్షిస్తున్నారు. దీంతో ఇన్నాళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద వర్గాలు కూడా కార్పొరేట్ విద్యకు వెంపర్లాడటం ప్రారంభించారు. ఇందుకు కారణం భిన్న నేపథ్యాలున్న కార్పొరేట్ పాఠశాలతో పోటీపడి ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాలు సరిలేవన్న నమ్మకం సన్నగిల్లడమే. కానీ ఇది అభిలషణీయం కాదు. ఆంగ్లభాషా వ్యామోహం, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల కొరత వంటి కారణాలతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత లోపించిందని దుష్ప్రచారం చేస్తూ పేద, మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు. కానీ నేటికి కూడా పేదవర్గాలకు చాలా వరకు అండగా నిలుస్తున్నవి ప్రభుత్వ పాఠశాలలే. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నా వాటివైపు చూసేందుకు జనం జడుస్తున్నారంటేకారణం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపంతో ప్రభుత్వ పాఠశాలల నుండి జవాబుదారీతనం లేకపోవడం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు అలంకారప్రాయంగా మారడం, ప్రతిరెండు సంవత్సరాలకు జరిగే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎలక్షన్స్ సకాలంలో నిర్వహించకపోవడం, వనరులు, మౌలిక వసతులతోపాటుగా విద్యాశాఖ సకాలంలో ప్రమోషన్స్ నిర్వహించకపోవడం, పర్యవేక్షణ లోపించడం కూడా ప్రధానమైన కారణాలుగా అంగీకరించకతప్పదు. విద్యాబోధన అంటే విద్యార్థిని అక్షరాస్యుడిగా మార్చడమే కాదు. సర్దుబాటు, సమతుల్యం,సమగ్ర మూర్తిమత్వం గల పౌరునిగా రూపాంతరం చెందడం అనే ముఖ్యమైన అంశాన్ని విద్యాబోధనలో విస్మరించి కేవలం అంకెలు, అక్షరాలు నేర్పే యంత్రాలుగా మారుస్తున్నారు. తత్ఫలితంగా సమాజంలో ఊహాజనిత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అంటే కారణం కొఠారి కమిషన్ చెప్పినట్లు పాఠశాలలో సరైన విధంగా నైతిక విద్య, విలువల విద్యను అందించకపోవడమే. కాబట్టి కొఠారి కమిషన్ సూచనలు పరిగణనలోకి తీసుకోవడం తప్పనిసరి. అప్పుడే ఊహాజనిత పరిణామాలకు చెక్‌పెట్టవచ్చు. కాబట్టి ఆ




దిశలో విద్యాబోధన జరగాలి. సమాజం అంచనాలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ప్రారంభించినా సామాన్యులు సైతం వాటివైపు మొగ్గు చూపడంలేదంటే జరుగుతున్న పొరపాటు ఎక్కడా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంతోపాటు ఉపాధ్యాయులపైన కూడా ఉంది. అందుకని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు సరైన మార్గదర్శకం చేస్తూనే ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీచేసి ఇన్‌ఛార్జీల పాలనకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో నేడు అత్యధిక లాభాలు అందించే పరిశ్రమగా విద్యావ్యాపారం నడుస్తున్న తరుణంలో తమకున్న ఒకరిద్దరు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల తపనే అవకాశంగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కళ్లముందుఅందాల బృందావనాలు చూపిస్తూ ఎక్కడికక్కడ లెక్కకుమించి ప్రకటనలతో ఆకర్షిస్తున్నారు. వాస్తవానికి నాణ్యమైన వసతులతో, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ఉన్న ప్రమాణాలతో నడిచే పాఠశాలలు కొద్ది మాత్రమే ఉన్నాయి. అత్యధిక పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కుపిడి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యావ్యాపారంలో లాభాలు గడిస్తున్నాయి. బాగా చదివే విద్యార్థులను ఎంచుకొని తమతమ పాఠశాలల్లో చేర్చుకొని దండన, శిక్షలతో వారికి కాస్త మెరుగుపెడుతున్నాయి. విద్యార్థి సామర్థ్యాన్ని తమ ప్రతిభగా చెప్పుకుంటూ మా పాఠశాలలో చేరితే అందరిని ఇలాగే మార్చేస్తామంటూ లక్షలు ఖర్చు చేసి ప్రకటనలు గుప్పిస్తూ కోట్లు ఆర్జిస్తున్నారు. ఇదే వాస్తవమని భ్రమపడుతూ మనో విజ్ఞానశాస్త్రపరంగా అసాధ్యమనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తించడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో నూతన పోకడగా ఆటస్థలమనేది లేకుండా, అపార్ట్‌మెంట్‌లలో తరగతి గదులలోనే ప్రార్థన నిర్వహిస్తూ మానసిక ఉల్లాసానికి ఆటలు, వ్యాయామ విద్య ఇతర సహపాఠ్య కార్యక్రమాలకు అవకాశం లేకుండా ఉదయం 8నుంచి రాత్రిపూట8వరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారు. పైతరగతుల పాఠాలు కింది తరగతిలోనే బోధిస్తుండడంతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది. వేలాది రూపాయలు చెల్లించి తమ పిల్లలను బట్టీ పట్టే యంత్రాలుగా తల్లిదండ్రులే మార్చుకుంటున్నారు. పక్కింటి వాళ్ల అబ్బాయో, అమ్మాయో టెక్నో స్కూళ్లలో చేరారని సమాజంలో తమ స్టేటస్ తగ్గకూడదు అంటే మా పిల్లలను కూడా కార్పొరేట్ పాఠశాలలో చేర్పించాలనే మనస్తత్వాన్ని విడిచిపెట్టాలి. స్థానికంగా ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలకు హాజరై విద్యార్థుల అభ్యసన విషయంలో ప్రశ్నించడం మొదలు పెట్టినప్పుడు ఆటోమేటిక్‌గా ఉపాధ్యాయులు జవాబుదారీతనం వస్తుందని గ్రహించాలి. ప్రభుత్వం ప్రతి ప్రభుత్వపాఠశాలలో పౌష్టికాహారంతోపాటు వారానికి మూడు గుడ్లను కూడా అందిస్తుంది. అంతేకాదు ఈ విద్యాసంవత్సరం నుండే రోజు తప్పించి రోజు ఉదయం పిల్లలకు రాగిజావ అందించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు,ఈ విద్యాసంవత్సరం నుండి 1-5 తరగతుల విద్యార్థులకు ఉచిత వర్క్‌బుక్‌లు 6-10 తరగతి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్‌ను కూడా అందించనుంది. అన్నిప్రభుత్వ పాఠశాలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపాధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి. ●

# బాలకార్మిక వ్యవస్థ అంతమే పంతం కావాలి!

**బుర్ర మధుసూదన్ రెడ్డి**

కరోనా వాతావరణ ప్రతికూల విపత్తుల ఫలితంగా బాలకార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 217 మిలియన్ల బాలకార్మికులు (ప్రతి పది మందిలో ఒకరు) ఉన్నారని గమనించాలి. బాలకార్మిక వ్యవస్థ ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేధింపులు, విద్యకు దూరం కావడం, శరీరక మానసిక ఎదుగుదల మందగించడం, అసంఘటిత కార్మికుడిగా బతుకు భారం కావడం లాంటివి వస్తాయి. 5-14 లోపు వయస్సు కలిగిన బాలల్ని పనిలో వినియోగించడం చట్టపరంగా నేరంగా చూడబడుతుంది. కౌమారదశలో 14-18 ఏళ్లలోపు యువతను పరిమిత గంటలు సురక్షిత పనులకు మాత్రమే వినియోగించవచ్చని ప్రమాదకర వాతావరణం, రసాయనాలు లాంటి పరిశ్రమల్లో పనికి వినియోగించవద్దని చట్టం చేయబడింది. విపత్తుల విజృంభణతో పేదలందరూ నిరుపేదలుగా, ఉద్యోగులు నిరుద్యోగులుగా మారడం చూస్తుండగానే జరిగిపోయింది. ఆర్థిక అభద్రత, కుటుంబ ఆదాయం తగ్గడం, సాంఘిక భద్రత కొరవడడం, పాఠశాలలు లేకపోవడం లాంటి కారణాలతో పేదకుటుంబాల పిల్లలు కార్మికులుగా అవతారమెత్తడం మినహా మరోమార్గం లేకుండాపోయింది. లాక్‌డౌన్‌లు పేదలపాలిట అశనిపాతంగా మారిన విషయం మరిచిపోలేదు. పని లేకపోవడంతో ఆకలి చావులకు ఆస్కారం ఏర్పడింది. విద్యాలయాల మూసివేతతో కనీసం మధ్యాహ్న భోజన వసతులకు కూడా దూరం కావడం జరిగింది. బాలల హక్కులను, స్వేచ్ఛను హరించే బాలకార్మిక వ్యవస్థ అనే దురాచారాన్ని రూపుమాపడానికి 2002 నుంచి ఐరాస, యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థసంయుక్తంగా ప్రతియేటా జూన్ 12న ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస తీర్మానం ప్రకారం2021 యేడాదిని అంతర్జాతీయ బాలకార్మికవ్యవస్థ నిర్మూలన సంవత్సరంగా కూడా జరుపుకోవడం




చూశాం. ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలని సంకల్పించి తగు కార్యాచరణను అమలు పరుస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోనే 90 శాతం బాలకార్మికులు ఉన్నారని అర్థం అవుతున్నది. ఆఫ్రికాలో 72 మిలియన్లు (20 శాతం) ఆసియా-పసిఫిక్‌లో 62 మిలి యన్లు (7 శాతం,) అమెరికాలో 11 మిలియన్లు (5 శాతం,) యూరప్ సెంట్రల్ ఆసియాలో 1 మిలియన్ (4 శాతం) అరబ్ ప్రాంతంలో 3 శాతం బాలకార్మికులు ఉన్నారని అంచనా. సహజంగానే పేద ఆర్థికంగా వెనుకబడిన దేశాల్లో చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్లుపడుతున్నాయి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో 9 శాతం ఉన్నత మధ్యతరగతి ధనికదేశాల్లో 7శాతం బాలకార్మికులు ఉన్నారు. 5-17ఏళ్లలోపు వయస్సు ఉన్న 73మిలియన్ల బాలలు ప్రమాదకర విషవలయంలో మగ్గుతున్నారు. బాలకార్మికుల్లో 5-11ఏళ్ల వారు 48 శాతం, 12-14 ఏళ్లవారు 28 శాతం, 15-17 ఏళ్లలోపు వారు 24 శాతం ఉన్నారు. బాలకార్మికులు ముఖ్యంగా 71శాతం వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల్లోనే పనిచేస్తున్నారని, 17 శాతం సేవారంగంలో, 12శాతం పారిశ్రామికరంగంలో గడుపుతున్నారని తేలింది. ప్రపంచ బాలకార్మికవ్యవస్థ వ్యతిరేకదినం2023 నినాదంగా వీక్ ఆఫ్ ఆక్షన్ అగెనెస్ట్ ఛైల్డ్ లేబర్ అనే అంశాన్ని తీసుకున్నారు. విపత్తులతో నిరుపేద కుటుంబాలకు చెందిన అభాగ్యబాలలు అక్రమ రవాణా,అమ్మాయిలు, బలవంతపుకార్మిక సంకెళ్లు, పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకొని లొంగదీసుకోవడం లాంటి వాటికి లోనయ్యారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం వేదికగా వారంరోజులపాటు పలు కార్యక్రమాలను నిర్వహించతలపెట్టారు. ఇటుకబట్టీలు,మట్టి తట్టలు,బాణసంచా తయారీలు, వ్యవసాయ కూలీలు, గృహసం బంధపనులు, వెట్టిచాకిరీలు, శ్రమదోపిడీ, అమానవీయ చర్యలు, వలసలు, గృహవసతి లేమి లాంటిప్రమాదకర పనుల్లో చిన్నారులు బతుకులు చితికిపోవడం అమానవీయం. దీనిని గమనించి ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు, కార్మిక సంఘాలు, పౌరసమాజం సమన్వయంతో నడుంబిగించి బాలలకువేసిన కార్మిక సంకెళ్లనుతొలగించే ముమ్మర ప్రయత్నాలుచేయాలి. బాలల్ని శారీరక, మానసిక, సాంఘిక,మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్టచర్యలు చేపట్టాలి. ●

# మాతాశిశు సంక్షేమమే ప్రగతికి గీటురాయి!

**డా.మధుపాళి**


ప్రతి వెయ్యి మంది జన్మించిన ఐదు యేళ్లలోపు శిశువుల్లో మరణించిన వారి సంఖ్యను శిశుమరణాల రేటు (ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్, ఐయంఆర్)గా వర్ణిస్తారు. దేశ శిశుమరణాల రేటు ఆధారంగా ఆ దేశ ప్రజల ఆరోగ్య సంక్షేమం ఉంటుందని మనకు తెలుసు. ఇటీవల విడుదల చేసిన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం ప్రస్తుత శిశుమరణాల రేటు 28 (ప్రతి వెయ్యి శిశు జననాల్లో 28 మరణాలు) ఉందని తెలుస్తున్నది. గత వివరాల ప్రకారం భారతదేశ శిశుమరణాల రేటు 44 నుంచి నేడు 28కి తగ్గించడం కొంత విజయమే అయినా ఈ సమస్యను ప్రధానమైందని తలచి మరింత కృషి చేయాల్సి ఉందని గమనించాలి. యూనిసెఫ్- 2020 నివేదిక ప్రకారం శిశుమరణాల రేటు అతి తక్కువగా ఉన్న దేశాల జాబితాలో 1.54తో ఐస్‌లాండ్, 1.56తో సాన్ మరీనో, 1.65తో ఎస్టోనియా, 1.76తో స్లోవియా, 1.79తో నార్వే, 1.82తో జపాన్, 1.85తో సింగపూర్, 1.88తో ఫిన్‌లాండ్, 1.95తో మాంటెనిగ్రో, 2.15తో స్వీడెన్‌లు ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2022లో ప్రపంచ దేశాల సగటు శిశుమరణాల రేటు 27 ఉంది. అత్యధిక శిశుమరణాల రేటు నమోదైన దేశాల జాబితాలో సియెరా లియోన్‌లో 80 సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లికన్‌లో 76, సోమాలియాలో 73, నైజీరియాలో 72, కాంగోలో 64, సౌథ్ సూడాన్‌లో 63, మాలిలో 59 అగ్రభాగాన నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో యేడాదికి నాలుగు మిలియన్ల (75 శాతం) మరణాలు నమోదు అవుతున్నాయి. 2020లో తొలి మాసంలోనే 2.4 మిలియన్లు 1 మిలియన్ తొలి గంటలో (ఐదేళ్లలోపు మరణాల్లో 47 శాతం) శిశు మరణాలు నమోదు కావడం విచారకరం. ఆఫ్రికన్ ప్రాంతంలో యేడాదిలోపు శిశువుల మరణాల రేటు 52 ఉండగా, యూరోప్ ప్రాంతంలో ఏడు ఉన్నది. గ్రామీణ భారతంలో ఐయంఆర్ 48 నుంచి 31వరకు, పట్టణాల్లో 29 నుంచి 19 వరకు తగ్గడం గమనించారు. అంతర్ రాష్ట్రాలు, పట్టణాలు, గ్రామాల మధ్య శిశుమరణాల రేటులో వ్యత్యాసాలు కొన్ని ప్రమాదకర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా శిశుమరణాల రేటు తగ్గినా ప్రతి 36 మంది శిశువుల్లో ఒకరు యేడాదిలోపు మరణించడం గమనించారు. భారతదేశంలో క్రమంగా శిశుమరణాల రేటు తగ్గినప్పటికీ మన ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే మనం వెనుకబడి ఉన్నామని తెలుస్తున్నది. బంగ్లాదేశ్, నేపాల్‌లో ఐయంఆర్ 24, భూటాన్‌లో 23, శ్రీలంకలో ఆరు ఉండగా పాకిస్థాన్‌లో మాత్రం 56 వరకు ఉండడం గమనించాలి. పెద్ద దేశాలైన బ్రెజిల్, చైనాల కన్నా భారత శిశుమరణాల రేటు ఎక్కువగా ఉందని తెలుస్తున్నది. భారత రాష్ట్రాల్లో అత్యల్ప ఐయంఆర్ మిజోరాంలో 3, కేరళలో 6 నమోదైంది. చిన్న రాష్ట్రాల్లో శిశుమరణాలు తక్కువగా నమోదు



కావడం గమనించారు. యంపిలో 43, యూపిలో 38, ఛత్తీస్‌గఢ్‌లో 38, బీహార్‌లో 27, జార్ఖండ్‌లో 25 శిశుమరణాల రేటు అధికంగా ఉండడం విచారకరం. దేశంలో తొలిపుట్టిన రోజు ఉత్సవాలు జరుపుకోకుండానే శిశువులు తుదిశ్వాస విడవడం గర్హనీయం. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం భారతీయ శిశువుల్లో పోషకాహారలోపం అధికంగా ఉండడంతో సాధారణ బాల్య జబ్బులైన డయేరియా, న్యూమోనియా, మలేరియా లాంటి అనారోగ్యాలకు కూడా శిశు బలికావడం శోచనీయం. పోషకాహారలోపంతో వ్యాధినిరోధకశక్తి పడిపోవడం, మరణాల రేటు పెరగడం సహజంగా జరుగుతోంది. 2022లో ఆంధ్రాలో 24, తెలంగాణలో 21 శిశుమరణాల రేటు ఉండడం విచారకరమే. 2021లో దేశంలో ఐయంఆర్ 30 ఉండగా, పట్టణాల్లో 20, పల్లెల్లో 34గా నిర్ధారించబడింది. తెలంగాణలో శిశుమరణాల రేటు 23 (గ్రామీణంలో 26, పట్టణాల్లో 18) ఆంధ్రప్రదేశ్‌లో25 (గ్రామీణంలో 28, పట్టణాల్లో 19గాన మోదైంది. 2018లో ఐయంఆర్ దేశంలో 32, తెలంగాణలో 27, ఆంధ్రప్రదేశ్‌లో 29గా నిర్ధారించబడిన విషయం మనకు తెలుసు. 2014లో తెలంగాణలో ఐయంఆర్ 39 ఉండేదని గమనించాలి. తెలంగాణలో మాతాశిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం, మాతాశిశు ఆరోగ్యం కొంత మెరుగుపడడం గమనించబడింది. శిశు సంబంధ ఔషధాల కొరత, నైపుణ్యం కలిగిన వైద్యసిబ్బంది లేమి, తాగేనీటి అలభ్యత, పోషకాహారలోపం లాంటి సమస్యలు ప్రజారోగ్యాన్నే కాకుండా శిశుమరణాల రేటును ప్రభావితం చేస్తున్నాయని విదితమవుతోంది. తీవ్రాతితీవ్రమైన పోషకాహారలోపం (సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్, యస్ఏయం) భారతీయ బాలల్లో ప్రమాదకరంగా మారింది. ఒక మోస్తారు పోషకాహారలోపం (మాడరేట్ మాల్ న్యూట్రిషియన్, యంఏయం)తో బాధపడుతున్న భారత బాలలు కూడా మరణాల అంచున ఉన్నారని అర్థం అవుతున్నది. భారత్‌లో తక్కువ బరువు కలిగిన శిశు జననాలు మరో తీవ్ర సమస్యగా నిలుస్తున్నది. ఇండియాలో ఆస్పత్రి ప్రసవాలు కొంత పెరిగినా, అన్ని ఆస్పత్రుల్లో సమాన అవసర వసతులు లేవని, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది కొరత కూడా ఐయంఆర్ సమస్యాగ్నికి ఆజ్యంపోస్తున్నది. భారతీయ మాతల్లో పోషకాహార సమస్య కూడా శిశు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. తాజా నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే వివరాల ప్రకారం 15-49 ఏళ్ల వయస్సు గల భారత గర్భిణీ స్త్రీల్లో 52శాతం రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. తల్లీబిడ్డల్లో రక్తహీనతతో మాతాశిశు ఆరోగ్యం దెబ్బతింటున్నది. ప్రభుత్వాలు జిడిపిలో ఒక్క శాతం మాత్రమే వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం సమస్య తీవ్రతను జటిలం చేస్తున్నది. ఢిల్లీ, త్రిపుర, లాంటి రాష్ట్రాలు జిడిపిలో 10 శాతం వరకు వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం హర్షదాయకం. అనుసరణీయం. నేటి శిశువులే రేపటి పౌరులు. నేటి శిశు ఆరోగ్యమే రేపటి దేశ సౌభాగ్యం. శిశురక్షణ మనందరి బాధ్యత. శిశు ఆరోగ్య యజ్ఞంలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమతమ కర్తవ్యాలను నిర్వహించాలి. పోషకాహార భద్రత ప్రాథమిక మానవ హక్కు కావాలి. శిశు మరణాలు జాతికి మాయని మచ్చలని, పోషకాహార లభ్యతే సరైన ఔషధమని గుర్తిద్దాం. మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వాలు కళ్లుతెరవాలి. కుటుంబాలకు పోషకాహార భద్రత కల్పిద్దాం. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరబూసేలా ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలి. మన పిల్లలే మనదేశ భవ్యభవిత వెలుగులని నమ్ముదాం. ●

# ఎన్నికలకు ముందే ఓటమికి కారణాలు వెతుక్కుంటున్న విపక్షం

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త

ఓట్లు తీసేస్తున్నరంటూ చేస్తున్న ఓవర్ యాక్షన్ చూస్తుంటే ఎన్నికలకు ముందే విపక్షం ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నట్టు అనిపిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఓట్లు పీకేస్తున్నారంటూ విపక్షం చేస్తున్న ఆరోపణపై ఆయన తనదైన శైలిలో ధీటుగా స్పందించారు అలాగే ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు.

**ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు:**

ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి సమస్యకు శాశ్వతంగా చరమగీతం పాడేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు రూ. 700 కోట్లతో చేపట్టిన మంచినీటి పథకం ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు సిద్ధం అయినట్లు తెలిపారు. ఉద్దానం ప్రాంతానికి శుద్ధమైన తాగునీరు సరఫరా చేసేందుకు 100 కిలోమీటర్లు దూరం నుంచి పైప్ లైన్ ద్వారా నీటిని తరలిస్తోందని అన్నారు. ఈమేరకు నదుల కింద కొండల్ని తొలిచి భూగర్భ పైపులోన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా దృష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మిగతా 11లో



# తొమ్మిదేళ్ళలో ఏపికి 10 లక్షల కోట్లు కేటాయించాం

- రైతుల ఆత్మహత్యల్లో ఏపి 3వ స్థానంలో ఉంది - మోడీ ఇచ్చిన ఉచిత బియ్యం ప్రభుత్వం ఇస్తున్నట్టు జగన్ చెప్పుకుంటున్నారు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా






11లో

# మా దేవుడు.... బూడి అన్న

## లంకవానిపాలెం గ్రామస్తులు అభిమాన నాయకుడు



11లో



# ఎన్నికలకు ముందే విపక్షం ఓటమికి కారణం వెతుకుతుంది

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త

వైఎస్సార్‌సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను చూసి లేనిపోని ఆరోపణలు చేస్తున్న విపక్షాలు ఎలాగైనా వైఎస్సార్సీపిపై చేస్తున్న ఆరోపణల్లో ముఖ్యంగా ఓట్లు తీసేస్తున్నారంటు చేస్తున్న ఆరోపణలు ఎన్నికలకు ముందే విపక్షం ఓటమికి కారణాలు వెతుకుతున్నట్టుందని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# రసకందాయంలో పాయకరావుపేట రాజకీయం

- కొంపముంచుతున్న జనసేన, టిడిపి పొత్తు
- టిడిపిలో అనితకు టికెట్ ఇస్తే పనిచేయమంటున్న జనసేన నాయకులు గెడ్డం బుజ్జి వర్గం - పొత్తులో భాగంగా పేట టికెట్ జనసేనకు ఇవ్వాలంటున్న గెడ్డం బుజ్జి - ఏంచేయాలో పాలుపోని ఇరుపార్టీల రాజకీయ నాయకులు - 14వ తేదీన జరగనున్న వారాహియాత్రలో పవన్‌కళ్యాణ్ దృష్టికి పాయకరావుపేట ముఖచిత్రం తీసుకువెళ్లే అవకాశం





పాయకరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో జనసేన, టిడిపి పొత్తుకుదిరితే ఇక్కడ ఉన్న టిడిపికి జనసేనలోఉన్న ప్రధాన నాయకుడు గెడ్డం బుజ్జి వర్గం మద్దత్తు ఇవ్వమని బహిరంగంగా చెప్పడం చర్చాంశనీయమైంది. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఏంచేయాలో తోచని గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రస్తుత టిడిపి నియోజకవర్గ ఇంచార్జు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు టికెట్ ఇవ్వకపోతే జనసేన మద్దత్తు తెలియజేస్తామని అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో ఓబ్రాండ్ అంబాసిడర్‌గా పేరు తెచ్చుకున్న అనితకు పాయకరావుపేట అసెంబ్లీ టికెట్ కేటాయించాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్టు బోగట్టా. గతంలో 2019లో పాయకరావుపేటలో వర్గవిభేదాల వల్ల ఆమెకు టికెట్ ఇవ్వకుండా కొవ్వూరుకు పంపించి అక్కడ టికెట్ ఇచ్చారు. అక్కడ కూడా అనిత ఓడిపోవడంతో మళ్ళీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జు భాద్యతలు అప్పగించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టిలో రాష్ట్రమహిళా అధ్యక్షురాలుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌తో అత్యంత సన్నిహితంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మిగతా 11లో

# స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో ప్రధమ స్ధానమే లక్ష్యం

## ఇకో వైజాగ్ 1 కె వాక్ ప్రారంభించిన నగర మేయర్




విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రధమ స్ధానమే లక్ష్యంగా నగర ప్రజల సహాకారంతో సాధిస్తామని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి సబ్మేరియన్ వరకు 1 కె వాక్ జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ దేశమలోనే విశాఖ నాలుగవ స్ధానం సాధించిందని అలాగే ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చి విశాఖ నగరాన్ని ప్రధమ స్ధానంలో నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్ బృందం సర్వేక్షణ్లో మంచి ర్యాంకుకు కృషి చేయాలన్నారు. విశాఖ నగరాన్ని పరిశుభ్రత నగరంగో తీర్చిదిద్దేందుకు ఇఒ వైజాగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజల అవగాహన కొరకు 2కె వాక్ ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగ సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నగరంలో పూర్తిగా నిషేదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్లాస్టిక్ నిషేధంపై ఆదేశాలిచ్చారని ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు ప్రజలందరికీ వివరించి ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులైన క్లాత్ బ్యాగులను ఉపమోగించే విధంగా ప్రజలకు పూర్తిస్ధాయిలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. విశాఖ నగరంలో ఇప్పటికే నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలన అమల్లో ఉందని అయినప్పటికి కొంతమంది వ్యాపారస్తులు తక్కువ ధరకే దొరుకుతుందన్న నిషేధత ప్లాస్టిక్ ని వినియోగిస్తున్నారని వారి కోరకు ప్రత్యేక స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశామని ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణదారుల నుంచి భారీ స్ధాయిలో అవరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో నగరానికి మొదటి ర్యాంకే లక్ష్యంగా అందిరి సహాకారంతో సాధిద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇకో వైజాగ్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యంగా ప్లాస్టిక్స్ కలిగి వున్న దుకాణదారుల నుంచి భారీ స్ధాయిలో అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విశాఖ నగరానికి ఎంతోమంది దేశ విదేశీయులు పర్యాటకులు సందర్శకులు సారించడం జరుగుతుందన్నారు. వివాఖ నగరాన్ని ప్రపంచ స్ధాయి గుర్తింపు తెచ్చేందుకు స్వచ్ఛభారత్ అంబాసిడర్లు ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్ధలు అర్డబ్ల్యూ ఎస్ నగర పౌరులు కృషి చేయాలని విజ్ఞాప్తి చేశారు. 1కె వాక్ ద్వారా స్వచ్ఛత, పారిశుధ్యం ప్లాస్టిక్ నిర్యూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు నగరంలోని ప్రతి జోన్ పరిధిలో ప్రత్యేక స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జివిఎంసీ మిగతా 11లో



జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా బంధు, ప్రజల మనిషి
మన ప్రియతమ నాయకులు
భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు,
మాజీ మంత్రివర్యులు
గౌ॥శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గార్కి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు



భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు

జలవనరుల శాఖ
భీమిలి నియోజక వర్గం

# పాడేరు ఎమ్మెల్యేగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాలనకు నాలుగేళ్లు పూర్తి

- పాలనలో తనదైన శైలీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మార్క్
- రికార్డు స్థాయిలో 42,221 గడపలకు వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





(ఫైల్‌ఫోటో)

6లో



# ఈనెల 15న మరిడిమాంబ పండుగ

మాడుగుల, జూన్ 11, ప్రభాతవార్త

మాడుగులలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీమరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం ఈనెల 15వ తేదీన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ఆదివారం సాయంత్రం తెలిపింది. ఈమేరకు ఆదివారం సాయంత్రం గ్రామంలో చాటింపు వేశారు. ఈనెల 13వ తేదీ ఉదయం అమ్మవారి కొలువు ఏర్పాటు చేస్తారు. 15వ తేదీన అమ్మవారి పండుగ నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం అమ్మవారి తిరువీధి ఉత్సవం మహాబూబ్నగర్ నిర్వహించనున్నారు. కాబట్టి వరప్రసాదులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి జాతరను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వడదెబ్బకు ఇరువురు మృతి

12లో

జన్మదిన శుభాకాంక్షలు



భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు



ప్రజల మనిషి,
నిరంతర శ్రామికుడు
మన ప్రియతమ
నాయకులు, భీమిలి
నియోజకవర్గ
శాసనసభ్యులు,
మాజీ మంత్రివర్యులు
గౌ॥శ్రీముత్తంశెట్టి
శ్రీనివాసరావు గార్కి
మా హృదయ
పూర్వక జన్మదిన
శుభాకాంక్షలు





PL & C
Department,
G.V.M.C

# చింతూరు- మారేడుమిల్లి ఘాట్ రోడ్డుపై నుంచి లోయలో జారిపడ్డ వాహనం

## స్వల్ప గాయాలతో బయటపడ్డ 12 మంది భక్తులు



**చింతూరు జూన్ 11 ప్రభాతవార్త**

చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డుపై 12 మంది భక్తులతో ప్రయాణిస్తున్న మ్యాజిక్ వాహనం అదుపుతప్పి సుమారు 200అడుగుల లోతు ఉన్న లోయలోకి పడిపోయింది.ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది.ఈ ఘటనలో అనకాపల్లి జిల్లా మార్టూరు గ్రామానికి చెందిన ఒక కుటుంబం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం వెళ్లిందగా ఈ ప్రమాదం జరిగింది. శనివారం రాత్రి 8గంటల సమయంలో నలుగురు పిల్లలు,ఆరుగురు కుటుంబ సభ్యులు,ఇద్దరు డ్రైవర్లు మొత్తం 12 మంది మార్టూరు నుండి బయలుదేరారు.మారేడుమిల్లి-చింతూరు మధ్య ఘాట్‌రోడ్డులో ప్రయాణిస్తూ ఉండగా వారు ప్రయాణిస్తున్న మ్యాజిక్ వాహనం ఎపి 39,టిబి4018 స్టీరింగ్ పట్టేయేటంతో చింతూరుకు 20 కిలోమీటర్ల దూరంలో లోయలోకి దూసుకొని పోయింది. అదృష్టం బాగుండి వాహనం ఘాట్‌రోడ్డు పై నుండి సుమారు 200 అడుగుల లోతు ఉన్న లోయలో పడ్డ వాహనంలో ఉన్న మొత్తం 12మందిలో ఐదుగురికి మాత్రమే స్వల్పగాయాలు అయ్యాయి.వ్యాన్‌లో ఉన్న కొందరు ప్రమాదం నుండి తేరుకొని ఘాట్ రోడ్డుపైకి పాకుకుంటూ వచ్చి ఆ మార్గం గుండా వెళ్ళే వాహనాలను ఆపి జరిగిన విషయం తెలిపారు. దాంతో 108కు సమాచారం అందించటంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రులను స్ట్రెచర్‌పై పైకి మోసుకొచ్చి చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వరలక్ష్మి, రాజ్యలక్ష్మి, లీల, లక్ష్మణ్, కుమారిలకు స్వల్పగాయాలు అయ్యాయి.చింతూరు ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు.





# అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్లు పట్టివేత

**చింతూరు జూన్ 11 ప్రభాతవార్త**



చింతూరు మండలం చట్టి వద్ద అక్రమంగా పశువులను తరలిస్తున్న మూడు కంటైనర్లను చింతూరు పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఒడిశాలోని నౌరంగ్‌పూర్ నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా హైదరాబాద్ తరలిస్తున్న 230 ఆవులను పట్టుకున్న పోలీసులు వాటిని గోకవరంలోని గోశాలకు తరలించారు. గోవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు యస్.ఐ.శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా ముగిసిన విద్యార్థుల వేసవి శిక్షణా శిబిరం

**పాయకరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త**



పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో గత కొంత కాలంగా నిర్వహిస్తున్న విద్యార్థుల విజ్ఞాన వేసవి శిక్షణాశిబిరం ఆదివారం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా ముగిసాయి. గ్రంథాలయ ఇంఛార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి కెవిఎస్‌గాంధీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు నరేష్, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్‌వివిఎస్‌ఆచార్యులు తదితరులు విశిష్టఅతిధులుగా పాల్గొని విద్యార్థులకు వేసవిశిబిరం ప్రాముఖ్యతను తెలియచేసారు. 35 రోజుల పాటు పలుపాఠశాలల విద్యార్థులకు అనేక అంశాలపై రిసోర్సుపర్సన్‌లచే శిక్షణ ఇప్పించారు. పద్యపఠనం, స్పోకెన్ఇంగ్లీష్, చిత్రలేఖనం, యోగా పుస్తక సమీక్ష పేపర్‌క్రాఫ్ట్ భగవద్గీతశ్లోకపఠనం దేశభక్తిగేయాలు వంటి పలుఅంశాలపై ఈ వేసవి శిబిరంలో శిక్షణ ఇచ్చారు. ప్రతిరోజూ పలుఅంశాలపై పోటీలను నిర్వహించి విజేతలను ఎంపికచేసారు. ఆదివారం నిర్వహించిన ముగింపు సమావేశంలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు ప్రశంసాపత్రాలు జ్ఞాపికలు అందచేసారు. రిసోర్సుపర్సన్‌లకు ఘనసత్కారం ఈ వేసవి శిబిరంలో పలు అంశాలపై అవగాహన కల్పించి పోటీలను నిర్వహించిన రిసోర్సుపర్సన్‌లు శ్రీనివాసరాజు, సీతారామయ్య, అప్పలరావు, వాసుదేవరావులతో పాటు ముఖ్యఅతిధులు కెవిఎస్‌గాంధీ, నరేష్, విజయలక్ష్మి, తేజోమూర్తులవెంకటేశ్వరరావు, ఎన్‌వివిఎస్ ఆచార్యులు తదితరులను గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు ఘనంగా సత్కరించారు.

# భానుడు భగ .. భగ

## పేటలో 40 డిగ్రీలతో మండిపోయిన ఎండలు

**పాయకరావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త**

ఆదివారం పాయకరావుపేటలో ఎండలు దారుణంగా ఉన్నాయి. ఉదయం నుంచే వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల ఎండ తీవ్రత అధికమైంది. వడగాల్పులతో అల్లాడిపోయారు. ఇదివరకెప్పుడూలేని విధంగా భరింపశక్యంకాని ఎండవేడిమితో ప్రజలు ఆపసోపాలు పడ్డారు. సాయంత్రం 5 గంటలు దాటినా వాతావరణం ఏమాత్రం చల్లబడలేదు. ఇళ్లల్లోనుంచి ప్రజలు బైటకు రాకపోవడంతో వీధులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎండ వేడిమితో అవస్థలు పడ్డ ప్రజానీకం రాత్రి సమయంలో సైతం వేడి వాతావరణంతో నానాఇబ్బందులు పడ్డారు. గతవారంరోజులుగా ఎండలు దంచికొట్టడంతో వృద్ధులు చిన్నారులు వర్ణణాతీతమైన అవస్థలు ఎదుర్కొన్నారు.

# బీజేపీ కార్యవర్గ సమావేశం

**చోడవరం, జూన్ 11, ప్రభాతవార్త**



చోడవరం బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ చోడవరం మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బుద్ధా అమర్‌నాద్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ నాయకులు ఏఆర్‌జీకర్ల, మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంఠర్ల రమణమూర్తి, విస్తారక్ లక్ష్మణ హాజరయ్యారు. సమావేశంలో కేంద్రంలో బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు విస్తృత ప్రచారం చేస్తున్నామని నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పోతల శ్రీనివాసు, మరలోపు భాస్కర్, రాజ వరప్రసాద్, బైన కామేశ్వరరావు, వదరం సూర్యనారాయణ, ఆబోతు మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పలువురు ఇతర పార్టీల నుంచి కొత్తగా జాయిన్ అయ్యారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం





**పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం లోపల బయట భక్తులతో కిటకిటలాడింది.అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఇదివారం ఉదయం నుంచే బారులు తీరారు.దీంతో భక్తులతో ఆలయం ప్రాంగణం అంతా కలకలాడింది.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు మధుమతి రాము కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు పర్యవేక్షణలో చర్యలు తీసుకున్నారు.

# పాడేరు ఎమ్మెల్యేగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాలనకు నాలుగేళ్లు పూర్తి

## పాలనలో తనదైన శైలీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మార్క్- రికార్డు స్థాయిలో 42,221 గడపలకు వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

## 818 గ్రామాల్లో పర్యటన..64 గ్రామ సచివాలయాల్లో - నియోజకవర్గంలో 67 గ్రామ పంచాయితీల్లో పర్యటనలు

**పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త**

కొట్టగుల్లి భాగ్యలక్ష్మి రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టి పాడేరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఈనెల 12వతేదీ నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తి కానుంది.గత సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అత్యధిక భారీ మెజార్టీతో పాడేరు ఎమ్మెల్యేగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గెలుపొందారు. పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తన దైన శైలీలో పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూ వస్తున్నారు. వైసిపి ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందుతున్నాయో లేదో తెలుసుకోవడానికి మారుమూల గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ వారికి వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తూ వస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో పాడేరు జిల్లా కేంద్రంగా తీసుకురావడానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు పార్టీ పెద్దలను తరుచూ కలుస్తూ పాడేరు జిల్లా కేంద్రం రావడానికి ఎంతో సఫలీకృతం అయ్యారు. కృషి చేసారు. దీంతో ఎమ్మెల్యే కృషి ఫలితంగా పాడేరు జిల్లా కేంద్రంగా అల్లూరిసీతారామరాజు జిల్లా సిఎం ప్రకటించగా భాగ్యలక్ష్మి ఈ విషయంలో సఫలీకృతులయ్యారు. అలాగే గిరిజనులకు శాశ్వత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాడేరు నియోజకవర్గ కేంద్రంలో సుమారు ఐదు వందల కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ మంజూరు చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కృషి చేస్తున్నారు.మెడికల్‌కాలేజీ నిర్మాణ పనులను ఎప్పటి కప్పుడూ పర్యవేక్షిస్తూ కాలేజీ పనులు అనుకున్న సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. పాడేరు కేంద్రంలో చారిత్రాత్మకంగా మెడికల్ కాలేజీ ఏర్పాటు అవుతుందంటే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కృషి ఎంతైనా ఉంది.మెడికల్ కాలేజీ నిర్మాణ పనులకు అరకు ఎంపి గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు ఎంతో అట్టహాసంగా శంఖుస్థాపన పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. అలాగే పాడేరు నియోజకవర్గంలో అటవీ హక్కు చట్టంకింద పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులు రికార్డు స్థాయిఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాలను గిరిజనులకు పంపిణీ చేసేకార్యక్రమంచేపట్టడం అలాగే వైసిపి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత సిఎం వైఎస్ జగన్ బాక్సైట్ జిఒ-97 రద్దు చేయడం అలాగే స్వాతంత్ర్య గిరిజన సమరయోధులు పేరిట పాడేరు నియోజకవర్గం లంబసింగిలో గిరిజనమ్యూజియం మంజూరు కాడమే కాకుండా శంఖుస్థాపన పనులు కూడా ప్రారంభం కావడం జరిగింది. అలాగే మారు మూల గిరిజనగ్రామలకు రహదారులు నిర్మాణాలు, తాగునీటి సౌకర్యాలు కల్పన తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి భృహత్తర కార్యక్రమాలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నాలుగేళ్ల పాలనలో జరుగుతున్నాయి. తన నియోజకవర్గం పరిధిలో ఉన్న కొయ్యూరు మండలం నుంచి పాడేరు వరకూ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం తన హయాంలో జరగడం గొప్ప విషయంగా చెప్పవచ్చు. నియోజకవర్గంలో ఉన్న గిరిజనులు సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికి మన ఊరుకు-మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రతిష్టాత్మకంగా చేపట్టి గిరిజనులతో మమేకం కావడంతో పాటు గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కరించే దిశగా ఆ కార్యక్రమాలు ద్వారా సమస్యలుపరిష్కరించే దిశగా ఎమ్మెల్యే కృషిచేస్తూ ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చురుగ్గా పాడేరు నియోజకవర్గంలో ఉన్న పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి తదితర మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం పేరిట గ్రామాల్లో పర్యటిస్తూ గడప గడపకు వెళ్లి వైసిపి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది స్వయంగా తెలుసుకుంటూ ఒక వేళ అర్హులై ఉన్నా సంక్షేమ పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి కృషిచేయడం వంటి చర్యలు తీసుకుంటూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం పేరిట గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మారుమూల గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం పాడేరు నియోజకవర్గంలో విజయవంతానికి శ్రమిస్తూ వస్తున్నారు. ఎండ అనక వాననకా, చలిని లెక్కచేయకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నాలుగేళ్ల పాలన నియోజకరవ్గంలో సంతృప్తి కరంగా పాలన సాగిస్తూ ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో వైసిపి అధిష్టాణం సూచనలు, ఆదేశాలు ప్రకారం పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటూ అలుపెరగకుండా పాడేరు నియోజకవర్గంలో పర్యటిస్తూ గిరిజనాభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తూ గిరిజనుల మన్ననలు పొందుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు.

**రికార్డు స్థాయిలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి:-**

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్రహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారు. గ్రామాల్లో పర్యటించే ముందు స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, సచివాలయం సిబ్బందికి సంబందిత అధికారులను సమన్వయం చేస్తూ వైసిపి కేడర్‌తో గ్రామాల్లో పర్యటిస్తూ నూతన ఉత్సాహాన్ని కేడర్‌లో నింపుతూ గడపగడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కొండలు, గుట్టలు దాటుతూ. వాగులు దాటుతూ ద్విచక్రవానం వెళ్లలేని గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తూ పార్టీ అధిష్టానంలో మంచి మార్కులు వేసుకుంటున్నారు. ఆమె వెళ్లిన ప్రతీ గడకు స్టిక్కర్ అంటిస్తూ మీకు వైఎస్ జగన్ భరోసా అంటూ ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు. పాడేరు నియోజకవర్గంలో ఇప్పటి వరకూ గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా 67 గ్రామ పంచాయిల్లో పర్యటించి 64 గ్రామ సచివాలయాల పరిదిలో గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు.ఇప్పటి వరకూ నియోజక వర్గంలో 818 గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి 42,221 గడపలను రికార్డు స్థాయిలో టచ్ చేసి ఆయా గడపల కుటుంబాలతో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా ఒక వేళ అందక పోతే పథకాలు అందేలా సంబందిత గ్రామ సచివాలయం సిబ్బంది ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆదేశిస్తూ ముందుకు వెళుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ప్రారంభం దగ్గర నుంచి ఇప్పటి వరకూ సుమారు 163 రోజులుగా యుద్ధ ప్రాతిపధికన గడపగడపకు మన ప్రభుత్వం అలుపెరని రీతిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటిస్తూ రికార్డు స్థాయిలో గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతం చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థులు సమ్మేళనం : 20 సం.లు తరువాత కలుసుకున్న చిన్ననాటి మిత్రులు

**రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సం.లో పదోతరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు, గురువులు సమ్మేళన కార్యక్రమం ఆదివారం అదే పాఠశాల ప్రాంగణంలో జరిగింది. అప్పటి విద్యార్థులు, ప్రస్తుత రాజవొమ్మంగి గ్రామస్థులయిన సప్పా వీరబాబు, ముచకర్ల సురేష్‌బాబు, తాటితూరి అప్పారావు, జెట్టి మధుశేఖర్, నీలాద్రి విష్ణువర్ధన్, గారా దుర్గాప్రసాద్, మిరియాల శ్రీనివాస్‌లు ఈకార్యక్రమ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో ఉంటున్న 80 మంది చిన్ననాటి మిత్రులు, గురువులు రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్‌కు చేరుకోవడంతో పండుగ వాతావరణం ఏర్పడింది. 20సం. క్రితం చదువుకునే రోజుల్లో జరిగిన ముచ్చట్లను గుర్తుకు తెచ్చుకుని ఆత్మీయతను పంచుకున్నారు. అప్పుడు విద్యాబోధన చేసిన తేజోమూర్తుల వెంకటేశ్వరశర్మ, కుమార్ మాష్టారు, ఇమ్మానియేలు, నీలం అప్పారావు, బాబూరావు, వరలక్ష్మి, విజయలక్ష్మి గురువులను పూర్వ విద్యార్థులు అందరూ ఐక్యంగా పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించి ఆశీస్సులను తీసుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపి విందు అనంతరం అందరూ తిరుగు ప్రయాణమయ్యారు.

# 25 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్టు

**రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కొండలింగంపర్తి గ్రామంలో ఆదివారం 25 లీటర్లు నాటుసారాతో ఓవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి, సారాను సీజ్ చేసామని జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. సారా పట్టుబడిన వ్యక్తిని సోమవారం కోర్టులో హాజరుపర్చుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, కానిస్టేబుల్‌లు దుర్గారావు, సురేష్‌లు విధులను నిర్వహించారు.

# విస్తృతంగా వాహన తనిఖీలను చేసిన పోలీసులు

**రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి.. చెరుకుంపాలెం గ్రామాల మధ్య ఆదివారం జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ ఆద్వర్యంలో డైనమిక్ పద్ధతిలో వాహన తనిఖీలను పోలీసులు విస్త్రృతంగా నిర్వహించారు. వాహనదారులు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అవగాహన కల్పించారు. జెడ్డంగి వారపుసంతలో కూడా పోలీసులు తనిఖీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, కానిస్టేబుల్ దుర్గాప్రసాద్, ఎపియస్‌పి పోలీసులు విధులను నిర్వహించారు.

# రాజవొమ్మంగి యంపిడిఓగా యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్. యాదగిరేశ్వరరావు మంగళవారం విధుల్లోకి చేరనున్నట్లు ప్రస్తుత యంపిడిఓ కె.బాపన్నదొర తెలిపారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం యంపిడిఓ కార్యాలయంలో ఇఓపిఆర్డీగా పనిచేస్తున్న యాదగిరేశ్వరరావు ప్రమోషన్‌పై రాజవొమ్మంగి యంపిడిఓగా వస్తున్నారు. తాను అడ్డతీగల మండలపరిషత్ కార్యాలయ యంపిడిఓగా బదిలీ అయినట్లు ప్రస్తుత యంపిడిఓ బాపన్నదొర తెలిపారు.

# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

**రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త**

2023..24 విద్యాసంవత్సరంలో భాగంగా సోమవారం నుండి పాఠశాలలు ప్రారంబమవుతున్నాయని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. ఎండలతీవ్రత దృష్ట్యా విద్యాశాఖ కమీషనర్ నుండి వచ్చిన ఆదేశాలు ప్రకారంన ఈనెల 17 తేదీ వరకూ ఉదయం 7.30. నుండి 11.30 ని.వరకూ ఒకపూట మాత్రమే పాఠశాలలు నిర్వహణ జరుగుతుందన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాల సంగమం భారతీయం



**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**

'భారతీయంలో అమృతకాలం అనే అంశంపై ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఇంజనీరింగ్‌కాలేజీ గ్రౌండ్స్‌లో గల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో శివానంద సుపథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సద్గురు శివానందమూర్తి దివ్య ఆశీసుసలతో నిర్వమించిన జాతీయ స్థాయి సదస్సు రెండోరోజుతో ఘనంగాముగిసింది. సదస్సులో పాల్గొన్న వ్యక్తులు పలు అంశాలపై ప్రసంగించి భారతదేశ ఔన్నత్యాన్ని, భారతీయతను, సంస్కృతి సాంప్రదాయాలు కలబోసిన ఈ భారతదేశంలో భారతీయాన్ని భారదీయతత్వాన్ని పొందిన మనం ఈ పుణ్యభూమిలో భారతీయులగా జన్మించడం గొప్పఅదృష్టమన్నారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన రపముఖులు, ఆచార్యులు, జ్యోతిష్యులు పాల్గొన్నారు. రక్షణ వ్యవస్థపై మేజర్ మదన్‌కుమార్, శిక్షణవ్యవస్థపై నీరజ్‌అత్రి, ఆధ్యాత్మికత-భారతీయత పై ఆచార్య ఆర్.రాఘవేంద్రన్, ఆర్థవ్యవస్థపై మామిడి గిరిధర్, పాలనవ్యవస్థపై డాక్టర్ ఆర్‌విఎస్‌ఎస్ అవధానులు,తదితర అంశాలపై ప్రసంగించి వాటి విలువలపైనా, ప్రాముఖ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ ,శివానంద సుపథ ఫౌండేషన్ ప్రతినిధులు ఎన్.రాధాకుమారి, ఎన్విడిఎస్ రాజు, డాక్టర్ వివిహెచ్ రావు, ఎన్ఎన్ విటల్,రాజ్‌కందుకూరి, ఎం.అప్పారావు, సత్యారావు, డా.రమన్,తివారి, దివాకర్‌డా.మురళీ, ప్రొ.సోమరాజు,ప్రొఫెసర్ ఆదిభట్ల,విశాఖ ప్రముఖులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు రోటరీ గవర్నర్ సత్కారం


**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**



రోటరీ విశాఖపోర్టు సిటీ ఆధ్వర్యంలో నగరంలోగల ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో సేవాకార్యక్రమాలపై రోటరీగవర్నర్ భాస్కరరామ్ విశ్వనాథం సమక్షంలో 9 రోటరీ క్లబ్బుల సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరి ప్రశంసలు అందుకున్నారు. వీరి వ్యాఖ్యానానికి మంత్రముగ్ధులైన రోటరీ గవర్నర్ భాష్కరరామ్ వీరిని ప్రశంసించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ విశాఖపోర్టు సిటి అధ్యక్షులు యుఎస్‌శర్మ, కార్యదర్శి సుధీర్‌చౌదరి, కోశాధికారికె. కళాధర్‌రాజు, డివి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి బ్యాటరీ స్వాపింగ్‌మిషన్‌ను ఆవిష్కరించిన లోహియా

**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**



లోహియా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో , ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) నిధులతో విశాఖపట్నం యొక్క ప్ర ట ప్ర మ ద ట బ్యాటరీ-స్వాపింగ్ స్టేషన్‌ను ఆవిష్కరించింది. స్థిరమైన రవాణాలో విప్లవాత్మక మార్పులు చేసింది. ఈ విన్నూత్న కార్యక్రమం ఎలక్ట్రిక్ వాహనాల యాక్సెస్‌బిలిటి , సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా చెత్త సేకరణకు కీలకమైన సేవలు అందిస్తుంది. బ్యాటరీ స్వాపింగ్ సిస్టమ్‌పూర్తిగాచార్జ్ చేయబడిన వాటితో డ్రైన్డ్ బ్యాటరీల అతుకులు లేకుండా మార్పిడిని అనుమతిస్తుంది.రీచార్జ కోసం వేచి ఉండకుండా నిరంతరాయంగా పనిచేసేలా చేస్తుంది.ఈ విన్నూత్న బ్యాటరీస్వాపింగ సిస్టమ్‌ను విశాఖపట్నంకు తీసుకురావడానికి మేము ఎంతో సంతోషిస్తున్నామని లోహియా సిఇఒ మస్టర్ ఆయుష్‌లోహియా హర్షం వ్యక్తం చేసారు.ఈ విషయంను నగరానికి విచ్చేసిన వైద్యశాఖ మంత్రి విడదల రజని దృష్టికి లోహియా తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఎస్‌డిపి పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్తగా కొప్పుల జగదీష్

**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**



విశాఖజిల్లా పెందుర్తి నియోజకవర్గం భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ సమన్వయకర్తగా కొప్పుల జగదీష్ నియమితులయ్యారని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతాడ సూర్యం తెలిపారు. యువతకు ,మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ఎన్ని చేసి ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రాష్ట్రాన్ని ,దేశాన్ని కాపాడాల్సిన భాధ్యత వారిదే అని జాతీయ అధ్యక్షులు చితాడ సూర్యంసంతోషం వ్యక్తం చేసారు. అలాగే కొప్పులు జగదీష్ పెందుర్తినియోజవర్గంలో మంచి అనుభవం పట్టు ఉన్నవ్యక్తి, మంచి కార్యకర్తగా పేఉ సాధించారన్నాఉ. అటువంటి వ్యక్తులే ఎంపిలు, ఎమ్మెల్యేలుగా పార్టీ తరుపున పోఈచేయడానికి అవకాశం ఇస్తుందన్నారు.ఈసందర్భంగా తనను బలపరిచిన రేజేటిత్రినాధ్ బిఎస్‌డిపి పశ్చిమ సమన్వయకర్త జోసెఫ్‌రాజు పాస్టర్ ప్రకాష్ , బిఎస్‌డిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చారిటీ సంస్థలకు ఆస్తిపన్ను రద్దుచేయాలని డా.జాన్‌వెస్లీకి పలు సేవా సంస్థల అభ్యర్థన

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డా.జాన్‌వెస్లీ హామీ



**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**

విశాఖపట్నం డయాసిస్ సోషల్‌సర్వీస్ సొసైటీ, సెయింట్‌ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాల సంయుక్తంగా, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీని ఆయన కార్యాలయంలోకలిసి లాభాపేక్ష లేకుండా నడుపుతున్న క్రిస్టియన్ మైనార్టీకి సంబంధించిన చారిటీల సంస్థలకు ఆస్తిపన్ను తగ్గించే విధంగాను, మాఫీ చేసేవిధంగా ప్రభుత్వం దీష్టికి తీసుకువెళ్ళి మాఫీచేసే విధంగాకృషి చేయాలని కోరుతు వినతిపత్రంను అందచేసారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామి ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో ఫాదర్ జాన్‌ప్రకాష్, ఫాదర్ సుధాకర్, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, సిస్టర్ రెజీ తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఇంటెన్సివ్‌కేర్ వైద్యం

**జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త**



పేదవారికి, మధ్యతరగతి వారికి అతి తక్కువ ధరకే ఇంటెన్సివ్ కేర్ వైద్యం అందివ్వాలని యాజమాన్యం నిర్ణయించుకుని ఈ ఇంటెన్సివ్ కేర్‌ను ప్రారంభించిందని వెంకట్ మెగా మెడికల్స ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర, మేనేజింగ్ పార్టనర్ సుభాష్‌వర్మ అధినేతలుగా మిత్ర క్రిటికల్‌కేర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు.సెయింట్ ఆంథోని చర్చి ఎదురుగా వెంకట్ మెగా మెడికల్ష ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాసీనియర్ జనరల్ పిజీషియన్ డాక్టర్ రామ్మూర్తి , దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సిపి సీనియర్ నాకులు సీతంరాజు సుధాకర్, గృహప్రియ ఫుడ్‌సఅధినేత సిఎస్ఎన్ రాజు, 29వవార్డు కార్పొరేటర్ ఉరుకూటినారాయణరావు హాజరయ్యారు.

## అరకు ఏరియా ఆసుపత్రిలో ఏపిఎస్ రొట్టెలు, పండ్లు పంపిణీ



అరకులోయ, జూన్ 11, ప్రభాతవార్త

అరకులోయ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ ఆధ్వర్యంలో ఏపీఎస్ నాయకులు ఎల్ బి రవీంద్ర, మణికుమార్, చట్టు ప్రశాంత్ కుమార్, రాజు తదితరులు రోగులకు రొట్టెలు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చట్టు మోహన్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు వంద మంది రోగులకు అరటి పళ్ళు, మామిడి పండ్లు, రొట్టెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో అందరి సహాయ, సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు.

## రేపటి నుండి చంద్రంపాలెం గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు మహోత్సవం

### వాహన దారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు చేయాలి

పీఎం పాలెం, జూన్ 11, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామ దేవత చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ దుర్గాలమ్మ ఉత్సవాలు గతనెల రోజుల నుండి జరుగుచున్నది. ముఖ్యంగా 12న సోమవారం తొలేళ్ల ఉత్సవం, 13న మంగళవారం ప్రధాన పండుగ జరుగుతుందని తెలిపారు. పండుగ రోజు ఉదయం చద్దన్నం దండడం, ఉదయం జోగి దండడం, నూకాలమ్మ పసుపు కుంకుమ సమర్పించడం, అనంతరం ఉయ్యాల కంబాల ఎత్తడం మధ్యాహ్నం 2:00గంటకు పాలధార తిరగడం, అనం తరం అమ్మవారి గటాలు గ్రామంలో తిరగడం, అనంతరం అమ్మవారి సంబరం ప్రారంభం కానుంది ముందుగా అమ్మవారిని ఉయ్యాలలో పెట్టి ఊపడం అక్కడ నుండి సంబరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, వివిధ నేల డాన్సులు పలుసాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించడంతో అనుపు కార్యక్రమం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా మధురవాడ పరసర ప్రాంతాల ప్రజలు, బహుళ అంతస్తుల భవనంలో నివసించువారు వాహన చోదకులు అందరూ 13, 14 తేదీలలో మిదిలాపురి ఉడా రోడ్డు జంక్షన్ నుండి కొమ్మాది జంక్షన్ వరకు జాతీయ రహదారుల ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించాలని కోరారు, పండగకు వచ్చే అతిథులు, బంధు మిత్రులు కొమ్మాది వైపునుండి వచ్చే 4చక్రాలు, టూ వీలర్స్ కోపరేటివ్ బ్యాంకు (విశాఖ హాస్పిటల్ (జంక్షన్ నుండి వాంబే కోలనికి రోడ్డులో పార్కింగ్ ఏర్పాటు చేసిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని, విశాఖపట్నం వైపు నుండి పండుగకి వచ్చే అతిథులు బంధు మిత్రులు తమ వాహనాలు దుర్గానగర్2 జంక్షన్ నుండి వెళ్లి ఎన్‌జిఒ లేఅవుట్ రోడ్డు ఇరువైపులా ఆ కాలని వాసులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ చేసుకోవాలని కోరడమైనది, ఈ విషయం చంద్రంపాలెం గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైభవంగా అనంతపద్మనాభ స్వామి ముఖద్వారంనకు భూమి పూజ



పద్మనాభం, జూన్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ గ్రామంలో గిరిపై వెలిసియున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి ఘాట్ రోడ్‌కు వెళ్లే ప్రారంభ మార్గములో శ్రీ అనంత పద్మనాభ స్వామికి ముఖ ద్వారం ఏర్పాటు చేయుటకు శ్రీ అనంత పద్మనాభ స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా భూమి పూజ జరిగినది. అర్చకులు మంత్రాలతో గోపూజతో ప్రారంభించి విశేష పూజలను జరిపి అనంతపద్మనాభ స్వామి ముఖ ద్వారమునకు భూమి పూజ ఘనంగా నిర్వహించారు. గిరిపై ఉన్న అనంతునికి ముఖద్వారం ఏర్పాటు చేయడంతో భక్తుల హర్షతిరేకాల్ని వ్యక్తం చేశారు. ఈ ముఖ ద్వారం నిర్మాణ బాధ్యతలు అన్నియు శ్రీ అనంతపద్మనాభ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగునని సమితి సభ్యులు తెలిపారు. ఈ ఘనమైన కార్యక్రమానికి పద్మనాభ మాజీ ఎంపీపీ గోపాలకృష్ణ మూర్తి రాజు పద్మనాభ మాజీ జడ్పీటిసి కె దామోదర్ రావు విశాఖ జిల్లా రైతు సంఘ అధ్యక్షులు మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) పద్మనాభ ఎంపీటీసీ కె లక్ష్మీ నాయుడు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన సమాజ సేవకులు నందమూరి బాలయ్య : రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు


భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



సమాజ సేవకులు, నీతి నిజాయతీ గల రాజకీయ జిజ్ఞాసి, టాలీవుడ్ సినీ దిగ్గజం నందమూరి బాలకృష్ణ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. యువరత్న నందమూరి బాలకృష్ణ 63వ జన్మదినం సందర్భంగా భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. భీమిలి జోన్ 1వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు గేదే సత్యనారాయణ, నందమూరి బాలకృష్ణ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తగరపువలస జంక్షన్ నుండి భీమిలి పార్టీ కార్యాలయం వరకు బారీ బైక్ ర్యాలీ నిర్వహించి, భీమిలిలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ గొప్ప సమాజ సేవకులు అని అన్నారు. వాళ్ళ అమ్మగారి పేరుమీద ఏర్పాటు చేసిన బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి నిర్వహణ గొప్ప చరిత్ర అని అన్నారు. దీనికి చైర్మన్‌గా బాలకృష్ణ వ్యవహరించడం మరోక చరిత్ర అని అన్నారు. వందకు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అద్భుతమైన సందేశాత్మక సినిమలు నిర్మించిన ఘనత ఆయన నైజం అని చెప్పారు. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైన దగ్గరనుండి అనుక్షణం పేదలకు అండగా ఉంటూ ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. అన్న నందమూరి తారక రామారావుకి తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ ఉంటారని చెప్పారు. అనుక్షణం ప్రజా సేవలో నిమగ్నమయ్యే బాలయ్య బాబు ఇంకా ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, 3వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలరాజు, వాసుపల్లి వంశీ, దొలపల్లి హరీష్, అధిక సంఖ్యలో బాలయ్య బాబు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఫాబ్ సహాయం


భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



కళాశాల ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్న తాడి వాడ సోనీ అనే విద్యార్థినికి ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) వారు పదివేల రూపాయల ధన సహాయం చేశారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన ఈ విద్యార్థిని తండ్రి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అందువలన బిఎస్సీ చదవాలని వున్నప్పటికీ తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఇబ్బంది పడుతోందని తెలుసుకున్న ఫాబ్ తక్షణమే స్పందించి ఆమెకు ధన సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి సభ్యులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, సత్యనారాయణ విజ్జపు, సాయి గుగ్గిళ్ళ, నరేంద్ర కుమార్ కందివలస, దేవానంద్ రాజు, అశోక్ కట్టమూరి, రమణ రావు కట్టమూరి, శ్రీరామ్ మూర్తి మొకర పాల్గొన్నారు.

## 17 వరకు ఒంటి పూట బడులు : అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త



వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు ఈ నెల 12వ తేదీ నుండి పునః ప్రారంభం కానున్న విషయం విధితమే. అయితే జిల్లాలోని అన్ని పాఠశాలలు ఈ నెల 12వ తేదీ నుండి నుండి 17వ తేదీ వరకు ఒంటి పూట పని చేస్తాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. 12 నుండి 17వ తేదీ వరకు ఉదయం 7.30గం.ల నుండి 11.30గం.ల వరకు పాఠశాలలు పని చేస్తాయని చెప్పారు. ఈ మేరకు ఒంటి పూట బడుల నిర్వహణపై పాఠశాల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ఇతర యాజమా న్యాల క్రింద పనిచేస్తున్న అన్ని పాఠశాలలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయన్నారు. రానున్న నాలుగు, ఐదు రోజులు పాటు ఎండల తీవ్రత 40 డిగ్రీలపైన ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ప్రభుత్వం సమయాలను మార్పు చేసిందని వివరించారు. 19వ తేదీ నుండి యథాతథంగా పాఠశాలలు పనిచేస్తాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఉదయం 7.30గంటలకు పాఠశాలలు ప్రారంభం అవుతుండగా, 8.30గంటల నుండి 9గంటల వరకు రాగి జావ సరఫరా చేస్తారని, 11.30గంటల నుండి 12గంటలలోగా మధ్యాహ్న భోజనం ముగించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## అగ్నిగుండంలా ఉన్న రాష్ట్రంలో స్కూళ్లు తెరవడం సబబు కాదు

### భీమిలి టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12 నుంచి ప్రభుత్వ స్కూళ్లు రీ ఓపెన్ కాబోతున్నాయి. అయితే పాఠశాలల పునఃప్రారంభాన్ని వాయిదా వేయాలని టీడీపీ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు .. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ జూన్ 12 నుంచి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించాలన్న నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా స్కూళ్ల పునఃప్రారంభం వాయిదా వేయాలని ఈ తుగ్లక్ ముఖ్యమంత్రి చేసిన పనికి స్కూల్లు కూడా నడిచి వెళ్లడానికి అనువుగా లేకుండా ప్రాథమిక పాఠశాలలను హైస్కూల్లో కలిపి తరగతి గదులు నిర్వహిస్తున్న సందర్భంగా వారికి పాఠశాలలకి వెళ్లడానికి నడిచి చాలా దూరం వెళ్ళవలసి వస్తుంది. దీనివల్ల విద్యార్థులు చాలా అసౌకర్యానికి గురై ఎండ తాకిడికి తట్టుకోలేక వడదెబ్బ బారిన పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వం ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వారి స్థానంలో ఉండి ఆలోచించి ఏసీ గదులను ఏసీ కారులను విడిచిపెట్టి ఒక్కసారి రోడ్ ఎక్కి ఆలోచించాలని అలా రోడ్లపైకి వస్తే ప్రజలు పడుతున్న కష్టాలు తెలిసొస్తాయని ఏసీ రూముల్లో ఉండి నిర్ణయాలు తీసుకోవడం వల్ల వారికి ప్రజల ఇబ్బందులు అర్థం అవడం లేదు వారి పిల్లలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏసీ బస్సుల్లో వెళ్లి ఏసీ రూముల్లో చదువుకోవడం వల్ల పేద మధ్య తరగతి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల మీద ఆధారపడి చదువుకుంటారన్న విషయం వారి దృష్టిలో పెట్టుకోవాలని అధిక ఉష్ణోగ్రత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో పాఠశాలలకు విద్యార్థులు హాజరైతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది అన్నారు. ఎండ వేడికి తట్టుకోలేక మంత్రులు, ఎమ్మెల్యేలు ఏసీ రూముల్లో నుంచి బయటకు రావడం లేదన్నారు. అలాంటిది చిన్న పిల్లలు పాఠశాలలకు ఎలా వస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల పునఃప్రారంభం పది రోజులు వాయిదా వేయాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. మరొక వారం రోజులు వేడిగాలులు, ఎండలు కొనసాగుతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఈ క్రమంలో సోమవారం నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభంకానుండటంతో.. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వం నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ప్రతిపక్షాలతో పాటూ ఉపాధ్యాయ సంఘాల రిక్వెస్ట్‌పై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందేలా నిర్ణయం తీసుకోవాలని భీమిలి తెలుగుదేశం పార్టీ తరఫున కోరుకోవడం జరుగుతుంది.

## ఎమ్మెల్యే నిధులతో సీ.సీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### పాల్గొన్న ఏనుగు రాయి సర్పంచ్ సిరగం నరసింగరావు నిధులు మంజూరు చేసిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కృతజ్ఞతలు తెలిపిన ఏనుగు రాయి గ్రామస్తులు

ముంచంగిపుట్టు, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని ఏనుగురాయి పంచాయతీ గ్రామంలో పది లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆ పంచాయతీ సర్పంచ్ సిరగం నర్సింగరావు శంకుస్థాపన చేశారు. ఇటీవల ఏనుగు రాయి పంచాయతీ గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు తమ గ్రామంలో వర్షాకాలం వస్తే భ్రమయంగా మారుతుందని దానివలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన తక్షణమే ఆ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించాలని అందుకు గాను 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి పది లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. దీంతో ఆదివారం ఏనుగుడై పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింహారావు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు శంకుస్థాపన నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింగరావు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందాలని లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా ప్రతి గ్రామానికి ప్రధానంగా త్రాగునీరు రహదారి విద్యుత్తు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా జగనన్న నిరంతర కృషి చేస్తున్నారని వారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకుగాను గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తుందని నేరుగా ఎమ్మెల్యేలు మంత్రులు వివిధ స్థాయి నాయకులు గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో పర్యటించి గ్రామ సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకొని తద్వారా సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతి గ్రామానికి పక్కా రహదారులు త్రాగునీరు సదుపాయం కల్పించడం జరుగుతుందని వారన్నారు. గడపగడపకు కార్యక్రమంలో తమ సమస్యలు విని తమ గ్రామంలో సిసి రోడ్డు వెంటనే మంజూరు చేసినందుకుగాను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు ఏనుగురాయి ఈ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు, సుజన కోట సెగ్మెంట్ ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లాల చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర భర్త జల్లిపల్లి మూర్తి, సచివాలయ కన్వీనర్లు, వార్డు మెంబర్లు కోడా రామారావు, గ్రామ నాయుడు పంప గెన్ను, ఆర్ లక్ష్మణ్ సిహెచ్ సీతారాం కే మధు ఎం ఆనంద్ కే అర్జున్, పలువురు వైసిపి కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం

### కథలు.... కథనాలు..... సృజనాత్మక కృత్యాలు

పాడేరు, జూన్11, ప్రభాతవార్త



పాడేరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన సంబరాలు సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులకు మే నెల 8వ తేదీ నుంచి ఈ నెల 11వ తేదీ వరకు ఆటలు పోటీలు, పుస్తకాలు చదవడం, క్విజ్ పోటీలు, తెలుగు పద్యాలు చదవడం, పుస్తకాలు చదవడం వల్ల ఉన్న ఉపయోగం గురించి వివరించడం జరిగిందని పాడేరు శాఖగ్రంథాలయం. లైబ్రేరియన్ మోరి సత్యవతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు. వివిధ ఆటలపోటీలకు పాల్గున్న విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేయడం జరిగిందన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలని వినతి

పిఎంపాలెం, జూన్ 11, ప్రభాతవార్త



తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం విశాఖలో పర్యటించిన మంత్రి విడదల రజనికి వైద్య ఆరోగ్యశాఖ టీబీ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు వినతిపత్రం అందించారు. ఒకరి నుంచి ఒకరికి ఈ వ్యాధి అంటుతుందని తెలిసినా కూడా ఇల్లు గడవడం కోసం ఉద్యోగాలు చేస్తున్నామని, ఈ వ్యాధి సోకి పలువురు ఉద్యోగులు మృతి చెందారని వివరించారు. 20 ఏళ్లుగా చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ యూనియన్ నాయకులు గోపి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కోనవానిపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటో డ్రైవర్ మృతి... ముగ్గురుకి తీవ్ర గాయాలు

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలో తిమ్మాపురం శివారు కోనవానిపాలెం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కోరుప్రోలుకు చెందిన దొడ్డి కిరణ్ (35) పాయకరావుపేట మండలం పెంటకోటకి చెందిన డి.చందు (16), డి.వెంకటలక్ష్మి (40), జుల్లారి సౌమ్య (16)లను ఎక్కించుకుని పాయకరావుపేట వైపు వస్తుండగా కోనవానిపాలెం వద్ద ఉన్న బంకు వద్దకు వచ్చే సరికి పెట్రోల్ కోసం బంకు లోకి వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న ఇసర్ వ్యాన్ ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడి డ్రైవర్ కిరణ్ రోడ్డుపై పడడంతో వెనకే వస్తున్న లారీ తొక్కేయడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో సంఘటా స్థలానికి చేరుకుని హైవే పెట్రోలింగ్ సిబ్బంది, ఎస్ఐ ప్రసాదులు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ప్రసాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వృత్తి న్యాయవాది... ప్రవృత్తి వివిధ దేశాల నోట్ల సేకరణ







మాధవధార, జూన్ 11, ప్రభాతవార్త

వృత్తి రీత్యా న్యాయవాది అయిన ప్రవృత్తిగా వివిధ దేశాలకు చెందిన నోట్ల సేకరణ అలవాటుగా 48వ వార్డు శ్రీనివాస్‌నగర్‌కు చెందిన అమీర్. ప్రపంచ వ్యాప్తంగా 197 దేశాలకు చెందిన నోట్లను సేకరించాలని భావించి అందులో 100 దేశాలకు చెందిన నోట్లను సేకరించినట్లు ఆదివారం ప్రభాతవార్తకు తెలియజేశారు. మిగిలిన దేశాల నోట్ల సేకరణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు పురాతణ వస్తువులను సేకరిస్తున్నట్లు తెలిపారు.

## పర్యాటక కేంద్రాలకు పోటెత్తిన పర్యాటకులు

### - వంజంగి మేఘాల కొండకు, కొత్తపల్లి జలపాతం వద్ద కిక్కిరిన పర్యాటకులు

పాడేరు, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాడేరు మండలం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి ఆదివారం తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి పర్యాటకులు రావడంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. వంజంగి వెళ్లే రహదారి పొడవునా వందలాది వాహనాలు బారులు తీరాయి. దీంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పర్యటకులు వంజంగి కొండ ప్రాంతంలో ఇచ్చే ప్రకృతి అందాలైన మేఘాల అందాలు అలాగే కొండల మధ్య నుంచి తెల్లవారుజామున ఉదయించే సూర్యుడు కాంతి కిరణాలు అద్భుతంగా కనిపించడంతో పర్యాటకులు తన్మయం చెందుతున్నారు. అంతేకాకుండా మేఘాల అందాలను, సూర్యుని కాంతి కిరణాలను సెల్ కెమెరాలతో బంధిస్తూ ఆ అందాలను సెల్ఫీలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేశారు. వేకువజామునే వంజంగి కొండపైకి చేరుకుంటేనే మేఘాలతో పాటు సూర్యడు ఉదయించే సమయంలో ఆకాశం పసుపు పచ్చగా మారడంతో పాటు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ పర్యాటకుల మనస్సు దోచుకుంటూ వారిని కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ మళ్లీమళ్లీ రావాలంటూ వారి అభిప్రాయాలను ఎంతో సంతోషంగా తెలియజేస్తున్నారు.వంజంగి మేఘాల కొండపై మేఘాలు విడిచినా ఆ ప్రదేశంలో కనిపించే కొండలు దీవులు మాదిరిగా కనిపిస్తూ పర్యాటకులను మరింత కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండను ఆదివారం ఒక్క రోజే వేలాది మంది తరలివచ్చారు.రెండవ శనివారంతో పాటు ఆదివారంకలిసి రావడంతో వంజంగి మేఘాల కొండను తిలకించడానికి పర్యాటకులు పోటెత్తారు. దీంతో వంజంగి రహదారి అంతా వాహనాలు రాకపోకలతో కిక్కిరిసిపోయింది. అంతేకాకుండా పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న టిఫిన్, భోజన హోటల్స్ రద్దీగా మారాయి. ఇదిలా ఉండగా మరో పర్యాటక ప్రదేశం అయిన జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు కొత్తపల్లి జలపాతం చూసేందుకు బారులు తీరడంతో జి.మాడుగుల -చింతపల్లి ప్రధాన రహదారి వాహనాలతో రద్దీగా మారింది. పర్యాటలకు కొత్తపల్లి జలపాతం సందర్శించడానికి ఆదివారం ఒక్క రోజే 2వేల మంది పర్యాటకులు రికార్డు స్థాయిలో రావడం గమనార్హం. కొత్తపల్లి జలపాతం ప్రదేశంలో ఏ మూల చూసినా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉన్న అన్ని పర్యాటక ప్రదేశాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయి రద్దీగా ఉన్నాయి. దీంతో అల్లూరి జిల్లా ఏజెన్సీ అంతా పర్యాటకులతో సందడిగా మారింది.

## 110 ఏళ్ళు దాటినా..

### ఆగని మలేరియా మరణ మృదంగం.. దోమల పట్ల అప్రమత్తతే రక్ష

విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చక్రవర్తి చివరకు దోమకాటుకు గురై మరణించాడని చరిత్ర చెబుతున్న సత్యం. రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా దోమలద్వారా ప్రబలుతున్నట్లు తొలిసారిగా మన హైదరాబాద్‌లోనే గుర్తించి ప్రపంచానికి చాటిచెప్పి దాదాపుగా 112ఏళ్ళు దాటినా నేటికీ మలేరియాకు మాత్రం నూరేళ్ళు నిండలేదు. తరచూ మలేరియా జ్వరంతో ప్రాణాలు విడవడం దేశంతోపాటు చాలా జిల్లాల్లోను పెరుగుతున్న మలేరియా ఉధృతిని సూచిస్తోంది. ఒకవైపు గోరువెచ్చని వాతావరణం, చీకటి పడుతున్న కొలది కొద్దికిద్దిగా చల్లదనం పెరుగుతూ, రాత్రి 10 గంటలయ్యేసరికి పూరి_ చలిపరిస్థితి కలగడంతో ఫ్యానులు లేకుండా నిద్రిస్తుండడం వలన దోమలు విజృంభించే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివలన మలేరియా తదితర జ్వరగ్రస్తులు ఎక్కువుగా నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకై ఈ ప్రత్యేక కథనాన్ని ప్రభాతవార్త మీముందుంచుతుంది.

**మలేరియా వ్యాప్తి :** మలేరియా దోమలద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ అహారంకోసం తాము నిశిస్తున్న ఇళ్ళలోని మనుషులుపైనే అధారపడతాయి.ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోవాలు ఏకకణజీవులు. కాని వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేస్తున్నాయి.

**మలేరియాలలో ముఖ్యమైనవి:** మలేరియాలో ముఖ్యమైనవి అరు రకాలుగా చెప్పవచ్చు. అవి. 1. ప్లాస్మోడియం పాల్సిఫారం 2. ప్లాస్మోడియం వైవాక్స్ 3. ప్లాస్మోడియం మలేరియై 4. ప్లాస్మోడియం ఒవేల్ 5. ప్లాస్మోడియం సెమీఒవేల్ 6. ప్లాస్మోడియం నోవెస్లీ. వీటిలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం పాల్సిఫారం ఎక్కువమంది ప్రజలకు సోకుతాయి. వీటిలో ప్లాస్మోడియం పాల్సిఫారం అన్నిటికంటే ప్రాణాంతకమైనదిగా వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు.

**మలేరియా చరిత్ర ఏమిటి :** 50వేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టిపీడిస్తోన్నట్లుగా చరిత్రలు చెబుతున్నాయి. క్రీ.పూ 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియాలింటి జ్వరాలు వచ్చినట్లుగా అధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు మల అరియ అనే ఇటాలియన్ పదాలనుండి పుట్టినట్లుగా తెలుస్తుంది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండడంవల్ల ఈజ్వరాన్ని మార్స్‌ఫీవర్(చిత్తడి జ్వరం) అనికూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యలో వైద్యుడైన చార్లెస్ లూయీ అల్ఫోన్స్ లావెరన్ అల్జీరియాలో పనిచేస్తున్నపుడు ఎర్రరక్త కణాలలో పరాన్నజీవులను కనుగొన్నాడు. ఈపరాన్నజీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. ఈపరాన్నజీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్ఫియఫవా మరియు ఎంజల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తర్వాత సంవత్సరానికి కార్లోసి ఫిన్లే అనే క్యూబా డాక్టరు ఈపరాన్నజీవులు వోమలద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు. 1898లో సర్‌రోనాల్డ్‌రోస్ భారతదేశంలో పరిశోధన చేస్తున్నపుడు దానిని నిరూపించాడు. అందుకుగాను అతనికి 1902లో నోబెల్‌బహుమతి లభించింది.

**మలేరియా ఎలాసోకుతుంది:** మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటువలన జరుగుతుంది. తన జీవిత చక్రాన్ని పూర్తిచేసుకోవడం కోసం మలేరియా పరాన్నజీవికి మనుషులు అవసరం మనిషికి కుట్టినపుడు లాలాజలాన్ని వదులుతుంది. అలాలాజలంలో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అక్కడనుండి అవి మీరోజాయిట్స్‌గా కాలేయం, ఎర్రరక్త కణాలలో పరిణితి చెందుతాయి. ఇలా పరిణితి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలో అడదోమలువల్ల మాత్రమే మనుషులకు వ్యాధిసోకుతుంది. ఇతరమార్గాలవల్ల ద్వారాకూడా ఈవ్యాధి సోకవచ్చు.

**ఈ పరాన్నజీవులు మనుషులలో ఎలా బ్రతుకుతాయి:** మనుషులలోకి వచ్చిన ప్లాస్మోడియాన్ని స్పోరోజోయిట్స్ అని పిలుస్తారు. మనుషులలోకి ప్రవేశించిన వెంటనే ఇవి కాలేయంలోకి వెళ్ళి అక్కడ తమ సంతతిని వృద్ధిపరుచుకుంటాయి. అప్పుడే అవి మెరోజోయిట్ దశకు చేరుకుంటాయి. మెరోజోయిట్స్ దశలో ఉన్న ప్లాస్మోడియం ఎర్ర రక్తకణాలలో చేరుతాయి. అక్కడ మరలా మరిన్ని మెరోజోయిట్స్‌ని సృష్టిస్తాయి. వాటి సంతతి అలా పెరిగిపోయి ఎర్రరక్తకణాలలో ఏమాత్రం ఇమడలేక వాటిని బద్దలు చేసుకుని బయటకు వచ్చేస్తాయి. సరిగ్గా ఈదశలోనే వ్యాధిసోకిన మనిషి బాగా నీరసంగా కనిపిస్తాడు. జ్వరంకూడా వస్తుంది. ఇలా కొన్నిరోజులు పాటు జరుగుతూఉంటుంది. దీనిని పరోక్షిసం అని అంటారు అనగా హఠాత్తుగా జరిగే దాడి. అయితే పైన చెప్పిన ప్లాస్మోడియంలలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం ఒవేల్ కాలేయంలో ఎక్కువసేపు ఉంటాయి. అవి కాలేయంలో ఉన్నంతసేపు మనిషి బాగానే కనిపిస్తాడు. కానీ లోపల అవి వాటి సంతతిని వృద్ధి చేసుకుంటాయి. దీనిని నిద్రాణదశ అని అనుకోవచ్చు. కొన్ని వారాలు లేదా నెలల తర్వాత ప్లాస్మోడియం కాలేయం నుండి మెల్లగా రక్తంలోనికి ప్రవేశిస్తుంది. అసమయంలోనే మనిషికి జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. ప్లాస్మోడియం పాల్సిపారం అన్నింటికన్నా భయంకరమైన మలేరియా. ఇది రక్తంలో వ్యాప్తి చెందటంవలన మనిషి అరోగ్యము మరింత క్షీణిస్తోంది. అంతేకాదు దీనివలన ఎర్రరక్త కణాలు బంకగా తయారయ్యి రక్తకణాలకు అడ్డుపడతాయి. దీనివలన ఇరతఅంగాలు దెబ్బతినే అవకాశం ఉంది.

**మలేరియాను ఏవిధంగా గుర్తించవచ్చు:** మలేరియా సోకిన 10 నుండి 30 రోజులలో జ్వరం రావచ్చు. అతరువాత ఇంకో వారం రోజులకిగాని వ్యాధి లక్షణాలు కనిపించవు. ఎక్కువమందికి 10 నుండి 30 రోజులలో జ్వరం ఒస్తుంది. మలేరియా సోకినప్పుడు జ్వరం హఠాత్తుగా వస్తుంది. జలుబు చేసిందేమోనన్న అపోహను కలుగజేస్తుంది. కీళ్ళ నొప్పులు, తలనొప్పి, వాంతులు, ఓపిక లేకపోవడం లేక మగతగా అనిపించడం, రక్తహీనత, చర్మం పచ్చగా మారడం, దగ్గు, కాలేయం పెరగడం, అతిగా చెమట పట్టడం, అతిగా చలి అనిపించడం, కోమాలోకి వెళ్ళిపోవడం పేర్కొనవచ్చు.

**వ్యాధి నివారణకు మనం ఏమిచేయాలి:** మలేరియా సోకినట్లుగా అనుమానం వస్తే ముందుగా దగ్గరలో ఉన్న వైద్యసిబ్బందిని సంప్రదించి రక్తపూత పరీక్షలు చేయించాలి. అప్పటివరకు సాధ్యమైనంతవరకు మందులు వాడకుండా జాగ్రత్త పడాలి. మందులు వాడినట్లయితే మలేరియా వ్యాప్తికి కారకమైన క్రిమి మందుల ప్రభావం వలన ముక్కలు అయిపోవడంతో, రక్తపూత పరీక్షలో అది ఎక్రిమో పోల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

# బిజెపి రాష్ట్రాల్లో పరిస్థితులు సరిచేసుకోండి

## నడ్డాకు సూచించిన మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వమని మాజీ మంత్రి, ఎంఎల్ఏ, వైకాంగ్రెస్ పార్టీ కీలక స్పోక్స్‌మెన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిన్న కాళహస్తి బహిరంగ సభలో చేసి విమర్శలపై నాని తీవ్రంగా స్పందించారు. ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ ఏపీలో సీఎం జగన్ నాయకత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అగ్రవర్ణపేదల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇప్పటి వరకు సరాసరి రూ.2,16,000 కోట్లును వారి బ్యాంకు ఖాతాల్లో వేసామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నాలుగేళ్ళుగా ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన ప్రభుత్వం ఏదనా ఉందంటే అది వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనన్నారు. నడ్డా మాట్లాడుతూ తాము చూసిన ప్రభుత్వాల్లో అత్యంత అవినీతిమైన ప్రభుత్వం వైకాంగ్రెస్ పార్టీ విమర్శించడాన్ని బట్టి చూస్తేనే ఆయనకు రాష్ట్రం విషయంలో ఎంత అవగాహన ఉందో అర్థమైందన్నారు. డిల్లీ నుంచి ఏపీకి వచ్చి ఎవ్వరో చెప్పిన మాటలను బట్టీపట్టి మాట్లాడటం సరికాదన్నారు. ఒక పార్టీకి జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్ని నాని వ్యాఖ్యానించారు. మేము గట్టిగా ప్రశ్నించి అడుగుతున్నాం, ఏపీలో జరుగుతున్న అభివృద్ధి మీ పార్టీపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా జరుగుతుందా ?అన్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోయినా అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. పైసా లంచం ఇచ్చే అవసరం లేకుండా మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. కర్ణాటకలో మీ ప్రభుత్వ అవినీతిని ప్రజలు గమనించారు, కాబట్టే ఎన్నికల్లో గట్టిగా బుద్ది చెప్పారన్నారు. ఇవాళ పరిస్థితి చూస్తుంటే బీజేపి కాస్తా టీజేపిగా మారినట్లు కనిపిస్తోందన్నారు. ఏదీ మాట్లాడినా ఆలోచించి మాట్లాడాలన్నారు. నడ్డాగారు మీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో పరిస్థితులు సరిచేసుకొండంటూ నాని వ్యాఖ్యానించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏపీలో భారతీయ జనతా పార్టీ ఒక్క స్థానంలో కుడా విజయం సాధించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో విపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో మోత మోగిస్తున్నాయి, కేంద్ర ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేస్తున్నాయి. ఓ నడ్డా గారూ ,మీకు చేతనైతే మీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలపై విపక్షాలు సమాధానం చెప్పండంటూ పేర్ని నాని తీవ్రంగా విమర్శించారు. ఏపీ నేతల మాటలు కోటలు దాటుతాయని ,చేతలు మాత్రం తక్కువని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యాలు చేయ దంపై నాని స్పందిస్తూ హరీశ్‌కు చేతలు తక్కువనే కేసీఆర్ పక్కన పెట్టారన్నారు. ఏపీకి చెందిన ఇద్దరు నేతలు తీరు కారణంగా ఆ రాష్ట్రం ఇప్పుడు బొర్లా పడిందని హరీశ్ రావు మాట్లాడటం అతని అజ్ఞానానికి, చేతగాని తనానికి నిదర్శనమన్నారు. హరీశ్ రావు ఇలాగే సీఎం జగన్ గురించి మతితప్పి మాట్లాడితే తీవ్ర స్థాయిలో బుద్ది చెబుతామన్నారు. హరీశ్‌రావు సర్టిఫికేట్ తమకు వద్దన్నారు.



# బెజవాడలో దారుణం

## లేడీ బాక్సింగ్ కోచ్‌పై యువకుల దాడి, వారిపై మాచవరం పోలీసులు కేసు నమోదు

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** బెజవాడలో మరో దారుణం వెలుగు చూసింది. లేడీ బాక్సింగ్ కోచ్‌పై ఒక హోటల్‌లో యువకులు మద్యం మత్తులో దాడికి తెగబడ్డారు. వారిని వారించడానికి వచ్చిన మరో కోచ్‌తోపాటు ఆమె సహాయకునిపై కూడా సదరు యువకులు దాడికి తెగబడటంతో సహాయకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఫిర్యాదు మేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. దీని కోసం లయోలా కళాశాలకు టెక్నికల్ ఆఫీసర్‌గా కృష్ణాజిల్లా పెనమలూరు మండలం, వణుకూరుకు చెందిన బాక్సింగ్ కోచ్ గూడూరు రమ్య వచ్చారు. వీరికి బస నిమిత్తం కళాశాల ఎదురుగా ఉన్న ఒక హోటల్‌లో గదిని కేటాయించారు. ఈనెల 9న కళాశాలకు వెళ్లేందుకు హోటల్ గది నుండి బయటకు వస్తున్న బాక్సింగ్ కోచ్ రమ్యతో పక్కగదిలో ఉన్న 6గురు యువకులు అసభ్యంగా ప్రవర్తించారు. ఆమె ప్రతిఘటించడంతో దాడికి దిగారు. ఇది చూసి వారిని వారించేందుకు యత్నించిన మరో లేడీ కోచ్, ఆమె సహాయకుడైన వినయ్‌పై కూడా వారు దాడికి తెగబడ్డారు. అతనిని గాజు డోర్‌కు కొట్టడంతో తలకు బలమైన గాయం అయ్యింది. అనంతరం రమ్యపై దాడికి తెగబడ్డారు. హోటల్ సిబ్బంది వచ్చి ఘర్షణను నివారించి దాడికి తెగబడ్డ 6గురు యువకులను పోలీసులకు అప్పగించారు.

యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గ్రహించారు. కేసు నమోదు చేసిన మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులు దీనిని గోప్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తోంది.

# బాపురంలో జంట హత్యలు

## అత్త, భార్యను కడతేర్చిన అల్లుడు

## కేసు నమోదు చేసిన పోలీసులు



సంఘటన జరిగిన ప్రాంతంలో మృతదేహాలను పరిశీలిస్తున్న ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

**కౌతాళం, జూన్11, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని బాపురం గ్రామానికి చెందిన తలారి హనుమంతమ్మ, ఆమె కుమార్తె మహాదేవిలను అల్లుడు బోయ రమేష్ అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బాపురం గ్రామానికి చెందిన బోయ తలారి హనుమంతమ్మ (45), బాపురం గ్రామంలో తలారిగా పనిచేస్తుంది. ఆమెకు ఒక్కగానొక్క కుమార్తె మహాదేవి(25) బాపురం వలంటీర్‌గా పనిచేస్తుంది. గత ఐదు సంవత్సరాల క్రితం మహాదేవిని ఈర్లదిన్నె గ్రామానికి చెందిన దస్తగిరికి ఇచ్చి వివాహం చేశారు. వ్యక్తిగత కారణలతో కొంతకాలానికే వారు విడిపోయారు. మహాదేవి రెండో వివాహం కర్ణాటక రాష్ట్రం టెక్కలకోటకు చెందిన బోయ రమేష్‌తో గత నెల రోజులక్రితం హచ్చోల్లి మఠంలో పెద్దలు వివాహం జరిపించారు. అయితే పెళ్లి అయ్యాక టెక్కలకోటలో ఉండాలని రమేష్ మహాదేవిని అడగగా గొడవ మొదలయ్యింది. తాను వలంటీర్‌గా బాపురంలో పనిచేస్తున్నాఉ ఇక్కడే కాపురం ఉండాలని ఆమె చెప్పగా, ఇరువురి మధ్య గొడవ పెద్దదయ్యింది. ఈనెల 9వ తేదీన రాత్రి గొడవ పడగా, బంధువులు సర్ది చెప్పి వెళ్లారు. అదేరోజు రాత్రి ఈ విషయంలో గొడవ పడి రమేష్ తన భార్య మహాదేవిని, అత్త హనుమంత్మని బలమైన వస్తువుతో తలలపై కొట్టి చంపాడు. శనివారం తలారి హనుమంతమ్మ అన్న అయిన అయ్యప్ప, ఆమె బంధువులు వారికి ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో ఇంటికి చేరుకున్నారు. ఇంటి కిటికీలో నుంచి చూడగా ఇరువురు నేలమీద పడి ఉండడం చూసి తాళం పగలగొట్టి చూడగా హనుమంతమ్మ, మహాదేవి రక్తపుగాయాలతో పడి ఉన్నారు. ముద్దాయి రమేష్‌పై అనుమానంతో కౌతాళం పోలీసులకు హనుమంతమ్మ అన్న అయ్యప్ప ఫిర్యాదు చేశాడు. సంసారం పెట్టే విషయంలోనే ఇరువురి మధ్య గొడవ జరిగిందని ఫిర్యాదు చేయగా కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

# ఓవైపు కోతలు.. మరోవైపు వాతలు

## బిల్లులు ముట్టుకుంటే షాక్ : మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



వెంకటాపురంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టే పరిస్థితి వచ్చిందని, మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా విద్యుత్ చార్జీలు పెంపుపై వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ నివాసంలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి హయాంలో విద్యుత్ చార్జీలు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో ఒక్కసారి ప్రజలు చూసుకోవాలన్నారు. సీఎం జగన్‌రెడ్డి చర్యలతో విద్యుత్ రంగం కుదేలైందన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని విమర్శించారు. ప్రజలపై భారం మోపుతూ నాలుగేళ్లతో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం అవినాష్‌రెడ్డి, విజయసాయిరెడ్డి కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా విద్యుత్ రంగంలో చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు పెద్ద స్కామ్ అని రూ.10వేలు ఖరీదులేని ఈ మీటర్లను రూ.31 వేలకు కొనుగోలు చేయడం దారుణమన్నారు. మీ ధన దాహం వల్ల విద్యుత్‌చార్జీల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు కూడా ఊరూరా తిరుగుతూ విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నాలుగేళ్లలో 50 వేల కోట్లు ప్రజల నుంచి విద్యుత్ రూపంలో ముక్కు పిండి వసూలు చేశారన్నారు. పక్కనున్న రాష్ట్రాల్లో పెరగని విద్యుత్ చార్జీలు ఒక్క ఏపిలోనే ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. ఓవైపు విద్యుత్ చార్జీలు పెంచడమే కాకుండా, అప్రకటిత విద్యుత్‌కోతలతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ ప్రభుత్వాన్ని సాగనంపకపోతే, భవిష్యత్తులో ఇలాంటి భారాలు మరిన్ని మోయాల్సి వస్తుందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.

# విద్యను మించిన బలమైన శక్తి మరొకటి లేదు

## టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



అక్షర ప్రగతి ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :** ఎవరినైనా అత్యంత ప్రతిభాశీలులుగా, ప్రభావ వంతులుగా చేయగలిగిన శక్తి విద్యకు మాత్రమే ఉన్నదని, విద్యార్థులు చదువులపట్ల అత్యంత శ్రద్ధ వహించటం ద్వారా ఉన్నతమైన స్థానాలకు ఎదగవచ్చునని టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిఆల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీమార్కండేశ్వరస్వామి వారి దేవాలయ వీధిలో గత 40 రోజులుగా వేసి సందర్భంగ అక్షర ప్రగతి ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ వేసవి విజ్ఞాన శిబిరం ఉచిత శిక్షణా తరగతుల ముగింపు సభను ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని విలువైన సందేశాన్ని అందించారు. ఫౌండేషన్ ఏర్పాటుచేసిన పరీక్షల ప్యాడ్స్, కలాలు, జామెట్రీ పెట్టెలను బాలలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో దాతలు లిటిలేంజిల్స్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరీక్షల ప్యాడ్స్ వితరణగా అందజేసిన యాపిల్ శ్రీనివాస్, ఫౌండేషన్ ఆర్గనైజర్లు రచ్చా శ్రీను, గోసిక శ్రీను, గంజి కొండలు, శ్రీనివాసరావు, ప్రవచన పాంచజన్య డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, విశ్వభారతి డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జెల్లా తిరుపతిరావు, స్థానిక నాయకులు మేకా వెంకటేశ్వర్లు, రచ్చా రామారావు, రచ్చా వెంకట్, పాత్రికేయులు మెటికల శ్రీనివాసులు, అల్లి రవిచంద్, యలదండి శ్రీనివాసరావు, బేతు రంగా తదితరులు పాల్గొన్నారు.

**మిగులు విద్యుత్ రాష్ట్రాన్ని లోటుగా మార్చిన సిఎం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో సమస్యలను అధిగమిస్తూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో కూడిన పరిపాలనతో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దితే నేటి అసమర్థ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి లోటు విద్యుత్‌తో, కరెంట్ కోతలతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఈపరిస్థితుల్లో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబూనటం దుర్మార్గమని, తక్షణమే విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకుని ప్రజలకు భారం పడకుండా చూడాలని టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2022లో తొలిసారిగా పవర్‌హాలిడే ప్రకటించిందన్నారు. 2022 ఏప్రిల్‌లో రోజుకు 40-50 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడిందన్నారు. కరెంటుకోతలతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్కువ ఓల్టేజి విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు గం.9ల ఉచిత విద్యుత్ ఇస్తానని జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని అమలు పర్చటంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కనీసం మూడు, నాలుగు గంటల కరెంటు కూడా సరఫరా జరుగటంలేదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు కారణంగా 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతోందన్నారు. ప్రతి ఎస్‌సి, ఎస్‌టి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయారన్నారు. విద్యుత్‌ను యూనిట్ నాలుగు రూపాయల నుండి ఏడు రూపాయల వరకు పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని, అసలు రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందా అంటూ ఎద్దేవా చేశారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, గొట్టే నాగరాజు, మారేపల్లి శౌరి, షేక్ మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు పూర్వవైభవానికి కృషి

## చండీహోమం మండపాన్ని పరిశీలించిన చైర్మెన్



చండీహోమ మండపాన్ని పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత పురాతన కాలం నాటి అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన ఆలయంలో పునర్నిర్మాణం జరుపుకున్న చండీ, రుద్రహోమ మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. వీటిని రూ.18లక్షలతో మరమ్మత్తులు చేసారు. గతంలో దక్షిణ ద్వారం పక్కనే ఉన్న చండీ, రుద్రహోమాల మండపాలను 50మంది జంటగా కూర్చొని హోమాలు జరుపుకునే విధంగా ఆధునీకరించారు. ఈ పనులు దాదాపు పూర్తి కావచ్చింది. సుమారు 25రోజుల్లో పనులు పూర్తి చేసారు. కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మండపంలో గాలి వెలుతురు బాగా వచ్చేవిధంగా తీర్చి దిద్దామన్నారు. గతంలో ఇరుకు మండపంలో ఎంతో ఇబ్బంది పడుతూ పూజలు జరుపుకునే వారు. కనీసం ఐదారు జంటలు కూడా కూర్చొలేక పోయే వారని కానీ ప్రస్తుతం ఏకకాలంలో 50జంటలు ఇక్కడ హోమాలు జరుపుకునే అవకాశం కల్పించామన్నారు.

**నాలుగు ఆలయాలకు కుంభాభిషేకాలు:** ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణ నలుమూలల్లో ఉన్న నాలుగు ఆలయాలు, చక్రేశ్వరస్వామి, చల్లేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి ఆలయాల మరమ్మత్తులు పూర్తి అయ్యాయని వాటికి కుంభాభిషేకం జరుపుటకు సన్నాహాలు చేస్తున్నామని చైర్మెన్ వివరించారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద మండపాన్ని పడగొట్టి కొత్త మండపం నిర్మాణానికి మూడు ఇళ్ల స్థలాలను సేకరించాల్సి ఉందని ప్రతిపాదన అంచనాలను కమిషనర్ కార్యాలయానికి పంపామని వారి అనుమతి కోసం ఎదురు చూస్తున్నామన్నారు. నాలుగు ఆలయాలకుంభాభిషేకానికి సంబంధించి ప్రధానర్చాకులు సంబంధం గురుకుల్‌ను కోరా మన్నారు. ఆయన సుహూర్తం సూచిస్తే నాలుగు ఆలయాలకు ఒకేసారి కుంభాభిషేకం జరిపిం చుటకు సన్నాహాలు చేస్తున్నామని శ్రీనివాసులు వివరించారు.

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జన జాతర

## అధిక స్థాయిలో పూజలు: అభిషేకాలకు రద్దీ, పరిశీలించిన ఇఓ సాగర్‌బాబు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న ఇఓ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకస్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్తజనులు సతమతమయ్యారు. అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేలు దాటాయి. ఇక అభిషేకాలు వందదాటాయి. సాధారణ, ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా సుమారు 4వేలు దాటింది.

**బససదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటంలేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. అధికారులు అందించిన సమాచారం మేరకు నిత్యకళ్యాణం 5జరిగితే స్వామి అమ్మవార్ల అభిషేకంలకు 90మంది మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు27 రాహుకేతుదోష నివారణ పూజలు 5097 శీఘ్రదర్శనం, ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు ద్వారా 3058మంది అధికారికంగా అధికారులు అందించిన సమాచారంమేరకు 30వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు వివరించారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆలయం నుంచిసుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

## విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

# ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు


**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :** ఎన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65)పై ఘోర ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఎలక్ట్రీషియన్ షేక్ బాబా కాలుకోల్పోయి చికిత్స పొందుతూ మృతి చెందగా మరొక యువకుడు నరేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. శనివారం రాత్రి ఈప్రమాదం జరిగింది. రామాపురం క్రాస్ రోడ్ నుండి షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి బైక్‌పై వస్తుండగా హైవేపై ఆర్‌టిఓ చెక్‌పోస్టు వద్ద రోడ్‌పక్కనగల ఐరన్ బోర్డును బైక్ ఢీ కొట్టటంతో ఇరువురు యువకులు ఎగిరిపడ్డారు. అప్పుడే వెనుకనుండి వస్తున్న లారీ బాబా కాలు మీదుగా పోవటంతో కుడికాలు తొడవరకు తెగిపోయి ఇరువై అడుగుల దూరంలో పడి పోయింది. పక్కనగల నరేష్‌కు గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో బాబాను ప్రభుత్వవైద్యశాలకు చేర్చగా చికిత్సపొందుతూ విజయవాడకు తరలిస్తున్న క్రమంలో కన్నుమూశాడు. బాబా కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రమంలో మునిగిపోయారు. చిల్లకల్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ బివి రామారావు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**లారీని ఢీకొట్టిన తెలంగాణ ఆర్టీసి లగ్జరీబస్సు**

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని హైవేపై వెంకటసాయి ఫుడ్‌ప్లాజా సమీపంలో జగ్గయ్యపేటకు వస్తున్న లారీని వెనుకభాగంలో తెలంగాణ ఆర్టీసి లగ్జరీబస్సు ఢీకొట్టింది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈప్రమాదంలో ముగ్గురు ప్రయాణీకులు గాయపడగా వారిని విజయవాడ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మిగిలిన ప్రయాణీకులను వేరొక బస్సుఏర్పాటుచేసి హైదరాబాద్‌కు పంపారు. టిఎస్ ఆర్టీసి బస్సు వైజాగ్ నుండి మియాపూర్ వెళ్తుండగా ఈప్రమాదం జరిగింది. డ్రైవర్‌పై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎస్ఐ బివి రామారావు తెలిపారు.

## ఘాట్‌లో ప్రమాదాల నివారణకు

# 14న మహాశాంతి హోమం



**తిరుమల,జూన్ 11 ప్రభా తవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో వరుసగా జరుగుతున్న వాహనాల ప్రమాదాల నివారణకు టిటిడి ఇక మంచి కార్యక్రమానికి పూనుకుంది. ఇందుకోసం ముహూర్తం ఖరారుచేసింది. వరుసగా మొదటి ఘాట్‌లో జరుగు తున్న వాహనాల ప్రమాదాలను నివారించడానికి ఈనెల 14వతేదీ బుధవారం ఉదయం టిటిడి ఆధ్వర్యంలో తిరుపతికి దిగే మొదటిఘాట్‌లోని 7వ మైలువద్ద ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద మహాశాంతి హోమం జరిపించనుంది. భక్తులైన యాత్రికుల భద్రత, మానవాళి శ్రేయస్సుకు 14వతేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ హోమం నిర్వహించేలాచూస్తారు. రెండు ఘాట్ రోడ్లలో భక్తుల శ్రేయస్సు, భద్రతకోసం టిటిడి ఈ విశిష్టహోమాన్ని జరిపి స్తోంది. నియంత్రణ లేని వేగంతో ప్రతిరోజూ తిరు మలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహ నాల ప్రమాదాలు వరుసగా జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌ల ను, రక్షణగోడలను ఢీకొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగి పోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో మొదటిఘాట్‌లో రక్షణగోడలు ఎత్తుపెంచడం, క్రాష్ బారియర్స్ ఏర్పాటు వంటివి చేపట్ట దంతోబాటు మహాశాంతి హోమం జరిపించేందుకు సిద్దమైంది.

# మొదటి ఘాట్‌లో మళ్లీ టెంపో బోల్తా: తప్పిన పెనుప్రమాదం



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరుని దర్శనం ముగించుకుని తిరుమల నుంచి తిరుపతికి తిరుగుప్రయాణమైన తమిళనాడు భక్తుల వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆదివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. మొదటిఘాట్‌లో తిరుపతికి దిగుతున్న టెంపోవ్యాన్ తమిళనాడు భక్తులతో ప్రయాణిస్తుండగా నాల్గవ మలుపువద్ద డ్రైవర్ వాహనాన్ని అదుపుచేయలేక బోల్తాపడింది. చిన్నపాటి గోడను ఢీకొంది. వ్యాన్‌లో వున్న ఏడుమంది భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. అంబులెన్స్ చేరుకునేలోపు భక్తులు అలిపిరికి చేరుకున్నారు. బ్రేక్‌ఫెయిల్‌కావడంతో ఈప్రమాదం జరిగిందని తెలుస్తోంది. వ్యాన్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 12 జూన్ 2023

# ఏజెన్సీలో మండుతున్న ఎండలు

### – రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
### – జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిన రోడ్లు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 11 ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోనిగత కొన్ని రోజులుగా ఎండలు భగభగమంటున్నాయి. ఈ ఎండల ప్రభావంతో ఉదయం 11 గంటల నుండే వడగాల్పులు వీస్తున్నాయి. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 41 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. జూన్ రెండవ వారం ప్రారంభమైన వర్షాలు కానరాకపోగా భానుడు ప్రతాపానికి ప్రజలు ఉక్కిరి తబిక్కిరవుతున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. మండుతున్న ఎండలు కారణంగా మండల కేంద్రంలోని మధ్యాహ్నం వేళలో జనసంచారం స్తంభించి పోవడంతో ప్రధాన రహదారులన్నీ కర్ఫ్యూ వాతావరణంని తలపిస్తున్నాయి. ఎండ వేడిమి వడగాల్పులు తట్టుకోలేక వ్యాపార సముదాయాలన్నీ మధ్యాహ్న సమయంలో మూతపడుతున్నాయి. ప్రజలు అత్యవసరం తప్ప బయటికి రావడం లేదు. ఇది ఇలా ఉండగా పగటిపూట ఎండలు దాటికి రాత్రి వేళలలో వేడి తగ్గకపోగా ఉక్క పోత వేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతూ నిద్రావస్తకు గురవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగనే మరికొన్ని రోజులు ఎండలు కొనసాగితే వృద్ధులు, రోగుల పరిస్థితి ప్రాణ సంకటంగా మారనుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## పచ్చకామెర్లుకు ఉచితంగా వైద్యం




**పార్వతీపురం, జూన్ 11 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం బెలగాం, కాలేటి వారి వీధి, హిందీ భవన్ దగ్గర పచ్చకామెర్లు కు ఉచితంగా వైద్యం అందజేస్తూ ఆరోగ్యం మీద పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ యమ్మల జనార్ధన్ రావు, వైద్యం కోసం వచ్చిన వాళ్ళు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణా తరగతులు



**దత్తిరాజేరు, జూన్ 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను నేడు ప్రారంభం కావడంతో వేసవిలో నిర్వహించే శిక్షణ తరగతులు 35 రోజులు పూర్తయ్యా యని గ్రంథాలయశాఖ అధికారి శ్రీనివాస రాజు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరు లకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులకు విద్యా ర్థులు నుండి మంచి స్పందన లభించిందని. విద్యార్థులు రోజుకు గ్రంథాలయానికి వచ్చి చందమామ కథలు పుస్తకాలుచదవడం వంటి. వినోదదాయకమైన కథలను చదివించడం గణితంలో మెలకువలు గురించి చెప్పడం రాత పరీక్షలు పెట్టంచడం బొమ్మలు వేయడం చిత్రలేఖలు రాయించడం క్రమశిక్షణ నేర్పించడం రోజు చదివిన సిలబస్ మీద పరీక్ష పెట్టి రాయించడం వంటివి నేర్పించామన్నారు. సెలవులలో శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడ్డాయని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన కాంట్రాక్టు ఉద్యోగులు



**బొబ్బిలి, జూన్ 11 ప్రభాతవార్త :** కాంట్రాక్టుఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాలలోకి వెలుగునింపిన సిఎం జగన్‌మోనరెడ్డికి ధన్యావాదాలు తెలియ జేస్తూ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిప్పల నాయుడు గ్రామం పక్కిగ్రామం వెళ్ళి కృత జ్ఞతలు తెలియజేసారు. బొబ్బిలి ఎన్‌జిఓ అద్యక్షుడు సూర్యనారయణ అద్యక్షతన సీఎం చిత్రపటానికి క్షిరాభి శేఖం చేసారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ రెగ్యూలర్ చేసి ఇచ్చిన మాట నిల బెట్టుకొన్నారని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అడినమాటతప్పడన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం 99శాతం హామీలు నెరవేర్చా రన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాలు ప్రచారంకే అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎపిఎన్‌జిఓ జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగమేశ్వరరావు, ఎపి ఎన్‌జిఓ సంఘం ప్రతినిదులు పాల్గొన్నారు.

## రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట, జూన్ 11 ప్రభాతవార్త :** మండలంంలో కొట్టాం గ్రామంలోని గ్రామ పెద్దలు అండ్ రామాలయం నిర్మాణ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రామా లయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సమక్షములో రామాలయం ఆలయ విగ్రహ, విమానశిఖర, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు రామాలయంలోని సీతాసమేత శ్రీరామమూర్తి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొట్టాం మాజీ ఎంపీటీసీ రెడ్డి రాధ, మాజీ సర్పంచ్ రెడ్డి నారాయమూర్తి, టీడీపీ నాయకులు రెడ్డి అప్పలసత్యం, శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఐటీడిపి నియోజక వర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర దిగ్విజయంగా కొనసాగాలి

### – పూజలు నిర్వహించిన జనసైనికులు



**వీరఘట్టం, జూన్ 11 (ప్రభాత వార్త) :** జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ ఈనెల 14న ప్రారంభించ బోయే వారాహి యాత్ర దిగ్విజయంగా సాగాలనీ, ఏ విధమైన ఆటంకాలు, అడ్డంకులు లేకుండా చూడాలని, దుష్టశక్తి పాలన పోవాలని, ప్రజలకు మళ్లీ రామ రాజ్యం లాంటి రాజ్యాధికార పాలన వచ్చే విధంగా పవన్‌కళ్యాణ్ చేపట్టబోతున్న వారాహి యాత్రను దిగ్విజయంగా కొనసాగించాలని కోరుతూ వీరఘట్టం మండలంలో ఉన్న జనసేన పార్టీనాయకులు, జనసైనికులు ఆధ్వర్యంలో ఆదివారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని ఆశీస్సులు పవన్‌కళ్యాణ్‌పై రక్షణగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వారాహియాత్రకు ఉండే దిష్టి పోయే విధంగా జై జనసేన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగుపోయింది. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర క్రియాశీలక నాయకులు బి.పి.నాయుడు, క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్పందనే అభివృద్ధికి మూలం

### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి




**విజయనగరం కార్పొరేషన్, జూన్11 (ప్రభాత వార్త) :** ప్రజా స్పందనే అభివృద్ధికి మూలమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 26, 27 డివిజన్ల పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆదివారం ఉదయం జొన్నగుడ్డి రామ మందిరం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల, జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజా స్పందన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పట్ల ప్రజా స్పందన తెలుసుకునేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును పరిశీలించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వేదికగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్ర స్వామిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, దుప్పాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణలో

## 25 కోట్ల మేర అవినీతి జరిగింది

### – మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ఆరోపణ



**గంట్యాడ, జూన్ 11 ప్రభాతవార్త :** గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణా నికి చేపట్టిన భూ సేకరణలో 25 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని గజపతి నగరం మాజీ శాసనసభ్యులు కొండపల్లి అప్పల నాయుడు ఆరోపించారు. ఆదివారం గంట్యాడ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడత గెజిట్ నోటిఫికేషన్ జూన్ 20, 21 నా ఇచ్చిన తరువాత ల్యాండ్ కన్వర్షన్ చేసి ఎమ్మెల్యే అధికారులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ ఆధార నిర్మాణంలో భాగంగా గంట్యాడ మండలంలోని కోర్లం, బురదపాడు, గ్రామాల్లో సేకరించిన భూముల్లో 25 కోట్ల అవినీతి జరిగిందన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సదరు భూములకు సంబంధించి ల్యాండ్ కన్వర్షన్ చేయడానికి ఆస్కారం లేదని నిబంధనలకు విరుద్ధంగా డిజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత ల్యాండ్ కన్వర్షన్ చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మోసం చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు. అవినీతిపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అల్లు విజయ్ కుమార్, రంది చిన్న రామునాయుడు, బూడి గాంధి, పార్టీ నాయకులు పల్లి వెంకటరావు, రొంగలి కృష్ణ, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రంథాలయ వాతావరణం అలవర్చాలి

### – జడ్పీటీసీ వాకాడ



**గరివిడి, జూన్ 11 ప్రభాతవార్త :** విజ్ఞాన, వికాసానికి గ్రంథాలయాలు దోహదకారిగా నిలుస్తాయని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకుని జ్ఞానవంతులుగా తయారవ్వాలని ఆయన కోరారు. గరివిడి శాఖ గ్రంథాలయంలో 35 రోజులు పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ వాకాడ ఉపన్యసిస్తూ ప్రభుత్వ సపూచనలు మేరకు గ్రంథాలయంలో చిన్నారులకు నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం విద్యార్థులకు వరంలా నిలిచిందన్నారు. విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతగానో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. విజ్ఞాన బాండాగారాలుగా నిలిచే గ్రంథాల యాలు విద్యార్థులు భవిష్యత్ నిర్దేశానికి నిలయాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. నెలరోజులు పాటు గణితం, పజిల్స్, క్విజ్, చిత్రలేఖనం పేపర్ క్రాఫ్ట్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులు మధ్య నిర్వహించిన పోటీలో విజేతలకు వాకాడతో పాటు ప్రత్యే ఆహ్వానితులు జ్ఞాపికలకు, ప్రశంసా పత్రాలను అందించారు. గ్రంథాలయ వాతావరణంలో విద్యార్థులు జ్ఞాన సంపత్తిని పెంపొందించుకు నేందుకు మార్గం సుగమం అవుతుందని వక్తలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవా ధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి పి.రామారావు అభ్యాస్ పాఠశాల ప్రిన్సిపాల్ సుదీర్, గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి పాల్గొని గ్రంథాలయ ప్రాధాన్యత, వేసవి శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

## ఘనంగా ముగిసిన వేసవి శిక్షణా కార్యక్రమం



**పాచిపెంట, జూన్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట గ్రంథా లయంలో నిర్వహించిన వేసవి, శిక్షణ తరగ తులు, ముగింపు కార్యక్రమంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఆమె అన్నారు. విద్యార్థులు సెలవుల్లో కాలాన్ని వృధా చేయకుండా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి తరగతులు విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయన్నారు. తరగతులకు హాజరైన విద్యార్థులకు గ్రంథాలయం నిర్వాహకులు బహుమతులను ఎంపీపీ, చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఎంపీటీసీ ఏడుకొండల, స్థానిక ఎస్ఐ వెంకటరమణ, ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ పాంచాలి కృష్ణాజిరావ్, విశ్రాంతి ఉపాధ్యాయులు మన్మధరావు గ్రంథాలయ నిర్వాహకులు, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అపారిశుద్ధ్యంగా జయతి రహదారి



**మెంటాడ, జూన్ 11 ప్రభాతవార్త :** మండలంలో జయతి గ్రామం సచివాలయం వీధిలో రహదారి అపరి శుద్ధంగా తయారైంది. రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్డు పైకి చేరి అధ్వానం తయారైంది. మురికి నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో దోమలకు ఆవాసంగా మరి వ్యాధుల బారిన పడుతు న్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమస్యపై తెలిపిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా సమస్యపై స్పందించాలని కోరారు.

## త్రాగునీటి బోరును ప్రారంభించిన టీడీపీ నేతలు



**బాడంగి, జూన్ 11 ప్రభాతవార్త :** మండలంలోని ఏరుకులపాకల గ్రామ రెవెన్యూ పరిధిలోని నాలుగు గ్రామాల రైతులు (లక్ష్మీపురం, గజ రాయునివలస, తెంటువలస, పెద్దపల్లి) రైతులకు పంట పొలాల్లో తాగునీటిని రైతులకు అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర టీడీపీ ఎస్‌టి సెల్ జనరల్ సెక్రటరి పాలవలస ఆధ్వర్యంలో బేబినాయన సొంత నిధులతో ప్రజల సౌకర్యార్థం తీయడం జరిగింది. ఆదివారం లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి, గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, తాగునీటి బోరును ప్రారంభించి రైతులకు అంకితం చేశారు.

## వారాహి యాత్ర పోస్టర్లు, స్టిక్కర్లు ఆవిష్కరణ



**విజయనగరం, జూన్ 11 ప్రభాతవార్త :** స్థానిక పాల్‌నగర్ దగ్గర ఆదివారం జన సేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14 నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించే "వారాహి యాత్ర" జనసేన పార్టీ శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయాలని జన సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్వి పిలుపునిచ్చారు. మీడియా సమావేశం సమక్షంలో వారాహి యాత్ర పోస్టర్లు, స్టిక్కర్స్ ఆవిష్కరణ యశస్వి ఆధ్వర్యంలో జనసేన నాయకులు సమక్షంలో జరిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ కమిటీ సభ్యులు సనక సుబ్రహ్మణ్యం, మత్స్యకార విభాగ కమిటీ గనగల రాజు, జనసేన నాయకులు డాక్టర్ సారిక మురళీమోహన్, దాసరి యోగేష్, మోపాడ అనిల్, కిలారి ప్రసాద్, పతివాడ చిన్ని, కర్రోతు ఆనంద్, ఆబోతుల గోవింద్, కొర్నాన రామకృష్ణ, బూర్లి వాసు, బొబ్బాది చంద్రనాయుడు, కొవ్వాడ సతీష్, మీసాల శ్రీకాంత్, సారిక విశ్వ, దువ్వి రాము, శ్రీను, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సత్తెమ్మతల్లి పండగ



**విజయనగరం, జూన్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని రామానాయుడు రోడ్డులో వేంచేసియున్న శ్రీ కోట సత్తెమ్మతల్లి అమ్మ వారి పండగ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణేష్ పూజతో ప్రారంభమైన పూజా కార్యక్ర మాలలో భాగంగా పంచామృతాభిషేకం, దుర్గా గణపతి హోమం, లలితా సహస్రనామ పారాయణం, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి దర్శించి పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. ఆలయ ధర్మకర్త బొబ్బిలి శెట్టి వెంకటరమణమూర్తి (రామ్ జి) భారతి దంపతులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ధర్మకర్త రాంజీ మాట్లాడుతూ ఏటా అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే ఈ పండుగ వేడుకలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు జరుగుతాయన్నారు. ఉత్సవాల చివరి రోజు అయిన మంగళవారం ఉదయం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని పూజించి సాయంత్రం అమ్మవారికి తెప్పోత్సవం, ఘటాలు ఊరేగింపు, ఉయ్యాల కంబాలతో ఉత్సవాలు ముగిస్తాయన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కే.సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు కె.వి.ఆర్. కోటేశ్వరరావు, పేర్ల సీతారామయ్య శెట్టి, ఒబ్బిలిశెట్టి ఏడుకొండలు తోపాటు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక మంగళ వీధి, తుపాకుల వీధి, డాబా తోట, చిన్నవేది కర్రల మార్కెట్, పిడబ్ల్యూ మార్కెట్, ఉల్లివీది తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు.

## 17 వరకు ఒంటి పూట బడులు : కలెక్టర్ నిశాంత్‌కుమార్

**పార్వతీపురం, జూన్11 (ప్రభాత వార్త) :** పాఠశాలలు ఈ నెల 12 నుండి 17 వరకు ఒంటి పూట పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 12 నుండి 17వ తేదీ వరకు ఉదయం 7.30 గంటల నుండి 11.30 గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒంటి పూట బడుల నిర్వహణపై పాఠశాల కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ఇతర యాజమాన్యాల క్రింద పని చేస్తున్న అన్ని పాఠశాలలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. రానున్న నాలుగు, ఐదు రోజుల వరకు ఎండల తీవ్రత 40 డిగ్రీలపైన ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రభుత్వం సమయాలను ప్రస్తుతం మార్పు చేసిందని ఆయన అన్నారు. 19వ తేదీ నుండి యథాతథంగా పాఠశాలలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉదయం 7.30 గంటలకు పాఠశాలలు ప్రారంభం అవుతుందని, 8.30 గంటల నుండి 9 గంటల వరకు రాగి జావ సరఫరా చేస్తారని, 11.30 గంటల నుండి 12 గంటలలోగా మధ్యాహ్న భోజనం ముగించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, జూన్11 (ప్రభాత వార్త) :** విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్య నారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు పేర్కొన్నారు. ఆదివారం గుర్ల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతిలు ప్రధానం చేశారు. పూర్వ గ్రంథాలయం మాస్టర్ సాంబశివరావును, హిందీ ఉపాధ్యాయులను దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు లాంటవని, వాటిని ఎప్పుడూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాల్లో చదువుకొని పోటీ పరీక్షలో అర్హత సాదించి కొలువులు సంపాదించిన వారు ఉన్నారని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎల్ డిఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, స్థానిక సర్పంచ్ ప్రసాద్, స్థానిక ఎంపిటిసి సభ్యులు పి.సీతారాం, బి.జోగునాయుడు గ్రంథాలయం మాస్టర్ పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలకు చేరాలంటే పుస్తక పఠనం అవసరం



**లక్కవరపుకోట, జూన్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో మే నెల 6 నుంచి జూన్ 15 వరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు కార్య క్రమంలో ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రంథా లయ సంస్థ విజయనగరం ఆదేశానుసారం పాఠశాల విద్యార్థులకు ఈ క్యాంపు వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు, కథనాలు, సృజనాత్మకత కృత్యాలు, లక్కవపుకోట లైబ్రేరియన్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపులో కథలు, కథనాలు, క్లాసికల్ డ్యాన్ నృత్యాలపై పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపిపి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకప్పుడు గ్రంథాలయం కంటే ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే ముఖ్యమైన పుస్తకాలు విద్యా సమాచారం పోటీ పరీక్షల సమాచారం పూర్తిగా లబిస్తోందని ఇంటర్ నెట్ సదుపాయం కూడా అందుబాటులో ఉంచడం చాలా గొప్ప వియమన్నారు. వేసవిలో విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకునేలా ఈ సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం మంచి ఆలోచనం అని అన్నారు. ఎస్.కోట గ్రంథాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న గ్రంథాలయ అదికారి డి.శ్రీదర్ ఎంపిపి ప్రశంసించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయం తరపున ఎంపిపిని గ్రంథాలయ అధికారి సిబ్బంది విద్యార్థులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయంలో లభించే విజ్ఞానాన్ని వినియోగించకుని విజయాలు సాధించాలని ఎంపిపి విద్యార్థులకు సూచించారు.

# విజయనగరంలో ఫ్యాన్సీ డిజైనర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**విజయనగరం, జూన్11 (ప్రభాత వార్త) :**
మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్యాన్సీ డిజైనర్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. మాత్రిక డిజైనర్స్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో విజయనగరం యువరాణుల కోసం ఎస్‌విఎన్ లేక్ ప్యాలెస్‌లో ఆదివారం ఎగ్జిబిషన్, సేల్ ఏర్పాటు చేశారు. మేయర్ విజయలక్ష్మి ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వస్త్ర రంగంలో కూడా ఎన్నో మార్పులు వస్తున్నాయని చెప్పారు. విజయనగరం యువరాణుల పేరిట ప్రత్యేకంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ యువతుల మనసును ఆకట్టుకునే విధంగా వెరైటీ వస్త్రాలను తగ్గింపు ధరలకు అమ్ముతున్నారని





చెప్పారు. డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయాయాదవ్‌లు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో అన్ని రకాల పట్టు, ఫ్యాన్సీ, బెనారస్, కాటన్, టసర్ శారీస్, కుర్తీస్, లెహంగాస్, చుడీదార్స్, లేటెస్ట్ వెరైటీలతో సరసమైన ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని యువతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు గురాన అయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండలింగాలవలసలో అగ్ని ప్రమాదం



**మెంటాడ, జూన్ 11 ప్రభాతవార్త :**
మండలంలోని కొండలింగాలవలస గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామంలోని డోల తిరుపతిమ్మ, కోటేశ్వర రావు, రమణమ్మ, నాగమ్మలకు చెందిన ఇల్లు కాలిబూడిదయ్యాయి. తిరుపతమ్మ ఇంట్లో దేవుడికి వెలిగించిన దీపం ద్వారా మంటలు వ్యాపించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో నాలుగు ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామంలో జరుగుతున్న దేవుని ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తు లందరూ నిమగ్నమవగా ఈ అగ్నిప్రమాదం సభంవించడంతో కట్టు బట్టలతో ఆయా కుటుంబాలు వారు మిగిలిరాఉ. ఈ అగ్ని ప్రమాదంలో ఒక వంటగ్యాస్ సిలిండర్ కూడా పేలినట్లు తెలుస్తోంది. స్థానికులు అతికష్టంపై మంటలను అదుపు చేశారు. అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందజేయడంతో వారు వచ్చేసరికి నాలుగు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆక్రమణ భూమిలో అంబేద్కర్ విగ్రహం



**లక్కవరపుకోట, జూన్ 11 ప్రభాతవార్త :**
మండలంలోని కొట్యాడ గ్రామ పంచాయితీలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఇందుకు సంబం ధించిన వివరాల్లోవెళితే... కొట్యాడలో జగనన్న కాలనీకి ఆనుకొని సర్వే నెంబర్ 2181లో పాలసీతలీకరణ కేంద్రం, ఇతర ప్రభుత్వ కట్టడాల కోసం సుమారు 20 సెంట్లు భూమిని కేటాయించారు. ఈ భూమ్మి విషయం లో కొంత వివాదం జరుగుతూనే వుంది ఈ మధ్య నే అధికారులు నోటీసు బోర్డు పెట్టి ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే గ్రామానికి చెందిన కొందరు అంబేద్కర్ కమిటీ భవనానికి అంటూ కొత్త నినాదాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఈ తరుణంలో నోటీసు బోర్డు ని లెక్క చేయకుండా అంబెద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి శనివారం విగ్రహావిష్కరన దళిత నాయకుల చే చేయించారు. ఈ విషయంపై ఆదివారం గ్రామానికి చెందిన కొందరు దళిత యువత మహిళలు ఈ వివాదస్పద స్థలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం తమకు సంబంధం లేదని గ్రామానికి చెందిన కొందరు దళితులు కావాలని ఇక్కడ ఈ విగ్రహాన్ని ప్రతిష్టించి కలతలు రేపుతున్నారని ఇప్పటికే విగ్రహ ప్రతిష్ట కోసం ఎస్‌సి కాలనీకి ఆనుకుని పెద్దలు స్థలం కేటాయించారని ఈ కేటాయించిన స్థలంలోనే తాము విగ్రహాము ఏర్పాటు చేసుకుంటామన్నారు ఎవరికీ వారు ఇష్టం వచ్చినట్లు అందర్నీ కాదని వ్యవహరించడం తగదని గ్రామము లో గొడవలు రేపొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కాలనీ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి



**గంట్యాడ, జూన్11 (ప్రభాత వార్త) :**
మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. శాఖ గ్రంథాలయ అధికారి రామభద్రరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గంట్యాడ గ్రామ ఉప సర్పంచ్ కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాఖ గ్రంథాలయ అధికారి రామభద్ర రాజు మాట్లాడుతూ విద్యార్థుల పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## నాటు సారా తయారీపై ఉక్కు పాదం



**గుమ్మలక్ష్మీపురం, జూన్11 (ప్రభాత వార్త) :**
ఎల్విన్‌పేట పోలీస్ సర్కిల్ పరిధిలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల కాలంలో దాడులు చేసి స్వాధీనం చేసుకున్న 1705 లీటర్ల నాటు సారాని ధ్వంసం చేయడమే కాకుండా సంబంధిత వ్యక్తులపై 49 కేసులు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం ఎల్లంపేట సర్కిల్ పరిధిలోని ఎల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 239.5 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకుని 18 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలో 1292 లీటర్ల నాట్ సారాను స్వాధీనం చేసుకొని 11 కేసులను నమోదు చేశారు. అదేవిధంగా నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని 173 లీటర్ల నాటు సారాన్ని స్వాధీనం చేసుకుని 20 కేసులను నమోదు చేశారు. మొత్తం ఈ విధంగా దాడులు చేసి లభ్యమైన 1705 లీటర్ల నాటు సారాను ఆదివారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని జె.కె.పాడు సమీపంలో పాలకొండ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కృష్ణ రావు సమక్షంలో ఎల్లంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎల్విన్‌పేట సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ధ్వంసం చేశారు. అంతే కాకుండా వివిధ పాత్రల్లో క్యాన్లలో నిల్వ చేసిన నాటు సారాను అధికారుల సమక్షంలో నిప్పంటించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నాటు సారాపై ప్రత్యేక దృష్టిని సారించి దాడులు నిర్వహిస్తామని అక్రమ నాటు సారాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## వాహన చోదకులకు అవగాహన



**పార్వతీపురం, జూన్ 11 ప్రభాతవార్త :**
పట్టణంలోని రోడ్లపై ఆదివారం పోలీసు వారు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను నడుపుతున్న మైనర్లను గుర్తించి వారిని వారి వాహనాలను స్టేషన్లు తరలించి సిఐ కృష్ణారావు ముందు హాజరపరచగా వారి తల్లి దండ్రులకు స్టేషన్లకు పిలిపించి మైనర్లకు సిఐ ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారి కారణంగా ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వాహనం యజమాని, తల్లిదండ్రులు కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కొనవలసి వస్తుందని ఈ సందర్భంగా తెలియపరిచారు.

## నియోజకవర్గ సమస్యలపై స్పందించాలి

### – జనసేన గిరడ



**బొబ్బిలి, జూన్ 11 ప్రభాతవార్త :**
నియోజకవర్గ సమస్యలపై పార్టీలన్నీ ఏకమై స్పందించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిరడ అప్పలస్వామి అన్నారు. ఆదివారం స్థానిక లోకబందు రెసిడెన్షియల్‌లో జనసేనపార్టీ రాష్ట్ర ఐటి వింగ్ ఇన్‌ఛార్జ్ గేదెల సతీష్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి అఖిలపక్షస్థాయి చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి చెందిన రౌతు రామమూర్తినాయుడు, సుంకరి సాయి రమేస్, గెంబలి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలి పట్టణంలో వైఎస్ఆర్‌సిపి చేసిన అభివృద్ధి ఎక్కడ కానరాలేదని,అన్ని చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. పట్టణ నడిబొడ్డున 6వవార్డు అభివృద్ధి చేయడంలో ఎందుకు వెనుకంజవేస్తున్నారన్నారు.కంచి వెంకటరావు, మరిశర్ల కృష్ణమూర్తినాయుడు, దామోదరరావు మాట్లాడుతూ చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి దీంతో మత్స్యసంపద, పశుపక్షాదులకు తాగు నీరు, సాగునీరు తదితర ఆంశాలతో ముడిపడి ఉన్న చెరువు ఆన్యాకాంతం అవకుండా అఖిలపక్షం ఒక్కటై నిలువరించాలని కోరారు. గ్రోత్ సెంటర్ అభివృద్ధి చేసి నిరుద్యోగం తరిమికొట్టాలని అన్నారు. దీనికి సతీస్‌కుమార్ మాట్లాడుతూ మీసలహాలతో మా పార్టీ ఎజెండా తయారు చేస్తామన్నారు. అన్ని పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

### పార్వతీపురం నుండి కూనేరు వరకు

## నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధించాలి



**కొమరాడ, జూన్11 (ప్రభాత వార్త) :**
మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ తీరు మారాలని పార్వతీపురం నుండి కొమరాడ మీదుగా కూనేరు వరకు నైట్ హాల్ట్ బస్సు రాత్రి గంటల 9:30 నిమిషాలకు బస్సు ను వెంటనే పునరుద్ధరించాలని ఈ సందర్భంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి, సిఐటియు నాయకులు గిరిజన సంఘం నాయకులు ఇమరిక లక్ష్యం, సిఐటియు భవన కార్మికుల సంఘం నాయకులు ఇమరిక గౌరినాయుడు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందే సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా నైట్ ఆల్ట్ ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేయడం జరిగింది. కరోనా వైరస్ తగ్గుముఖం పట్టిన కొన్ని రూట్లో ఆర్టీసీ నైట్ హాల్ట్ బస్సు ను పునరుద్ధరించడం జరిగింది కానీ కొమరాడ మండలంలో సుమారు 31 పంచాయతీలకు సంబంధించి ప్రయాణికులకు అనుకూలంగా ఉన్న రాత్రి తొమ్మిది గంటల 30 నిమిషాలకు పార్వతీపురం నుండి కొమరాడ మీదుగా కూనేరు వరకు నైట్ హాల్ట్ బస్సు ఉండేదని, దీనివల్ల విజయనగరం, విశాఖ పట్నం, ఇతర ప్రాంతాల నుండి, పార్వతీపురంలో తమ పనులు ముగించుకొని సుదీర్ఘ ప్రాంతాల నుండి రాత్రివేళ వచ్చిన ప్రయాణికులకు అటు గిరిజన గ్రామాలతో పాటు ఒరిస్సా గిరిజన గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు చాలా ఉపయోగపడే పరిస్థితి ఉంది.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



**రేగిడి, జూన్ 11 ప్రభాతవార్త :**
మండలం దేవుదల గ్రామంలో స్థానిక కేజీబీవీ పాఠశాలలో మరుగప్ప గ్రూప్ సంకిలి ఈఐడి ప్యారి చక్కర కర్మాగారం యాజమాన్యం, శ్రీకాకుళం మెడికల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో మెడికల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ వైద్యనిపుణులు గుండె వైద్యనిపుణులు డాక్టర్ అన్నాజీరావు, మురళీ కృష్ణ, పి.ఎ.కుమార్, గైనకాలజిస్ట్‌లు శ్రీధర్, పద్మావతి, అలాగే సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించేందుకు కె.అమూల్య తదితరులు ఈ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్యం చేపట్టగా 200 మందికిపైగా రోగులకు వైద్య సేవలందించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండెవ్యాధి లాగే గైనిక్ సమస్యతో ఉన్న 30 మంది రోగులకు ప్రత్యేక చికిత్స కోసం శ్రీకాకుళం మెడికల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. అనారోగ్యం విషయంలో ఏ ఒక్కరు భపడవద్దని సేవలు అందించేందుకు ఎప్పుడు తాము అండగా ఉంటామని చక్కెర కర్మాగారం యాజమాన్యం వాహనాలు ద్వారా ఉచితంగా గ్రామానికి వెళ్లి ప్రతి రోజు వైద్యసేవలు అందిస్తూ ఉన్నారని అయినప్పటికి ఈ విధంగా కూడా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రజలు యాజమాన్యానికి, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడ్డయ్య, ఎంపీటీసీ శ్రీరాములు, సంకిలి ఈఐడి ప్యారి చక్కర కర్మాగారం సిబ్బంది హెచ్‌ఆర్ మురళీకృష్ణ, ఈశ్వరరావుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో వినాయక, సాయిబాబా విగ్రహాలు ప్రతిష్ట



**శృంగవరపుకోట, జూన్ 11 ప్రభాతవార్త :**
మండలంలోని కొట్టాం గ్రామంలో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయంలో వినాయక, సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎస్.కోట టీడీపీ యువనేత గొంప కృష్ణ పాల్గొన్నారు. ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. అనతరం ఆలయ అర్చకులు ద్వారా గోత్రనామాలు, వేద మంత్రాలు, శ్రీశ్రీశ్రీ కోదండ, రామాలయ, వినాయక, సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గొంప కృష్ణను శాలువ కప్పి సన్మానించడం జరిగింది. టీడీపీ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సమక్షంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర దేవాలయం కమిటీ సభ్యులకు రూ.10,116 విరాళం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విశాఖపార్లమెంటు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మండల పార్టీ సెక్రటరీ జుత్తాడ రామసత్యం, వినాయకపల్లి సర్పంచ్ గలివాడ సన్యాసినాయుడు, పార్టీ ప్రెసిడెంట్‌లు మండా త్రినాద్, ఎర్నినాయుడు, తదితరులు పాల్గొన్నారు.


## టీడీపీ నేత కొల్లాకు మాతృవియోగం





**సంతకటి, జూన్11 (ప్రభాత వార్త) :**
రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ జడ్పిటిసి కోళ్ల అప్పల నాయుడుకు మాతృవియాగం జరిగింది. రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకుడు గొల్లపల్లి మండలంలో 1987 నుంచి 2019 వరకు ఎంపీపీగా జడ్పిటిసిగా ఏక చక్రాధిప్రతిగా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచారు. ఎమ్మెల్సీ టికెట్ కోసం పోరాడి చివర దశలో విఫలమైనప్పటికీ పార్టీ మీద ఎటువంటి ధ్వేషమూ లేకుండా ఆ పార్టీని నమ్ముకుని రాష్ట్ర మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోండ్ర మురళికి అత్యంత సన్నిహితుడుగా మెలుగుతూ పార్టీని తానే అన్నై నడిపించడం గమనార్హం. కొల్లా మాతృమూర్తి కొల్లా పుణ్యవతి (80) ఆదివారం సాయంత్రం పరమపదించారు. మండలాలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు అభిమానులు రాజకీయాలకు అతీతంగా పార్టీలకతీతంగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి మురళీమోహన్, మాజీ ఎమ్మెల్యే భద్రయ్య హుటాహుటిన మామిడి పల్లి చేరుకొని పుణ్యవతి మృతదేహానికి నివాళులర్పించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా నియోజకవర్గంలో నలుమూలల నుంచి వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు మామిడిపల్లి చేరుకొని పుణ్యవతి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్టు భాను, గట్టు తిరుమలరావు, ముయ్యి నారాయణప్పుడు, చల్లా శ్రీరాములు, వావిలపల్లి రమేష్, సురవరం మాజీ సర్పంచ్ గంటా రాము, రఘునాథ తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతకు గ్రంథాలయాలు తోడ్పడతాయి



**విజయనగరం, జూన్11 (ప్రభాత వార్త) :**
పిల్లల్లో ఉండే సృజనాత్మకతకు గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడతాయని విజయనగరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి కొనియాడారు. ఆదివారం నాడు గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వాసవి విజ్ఞాన శిక్షణ శిబిర ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె ముందుగా మే 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వాసవి శిక్షణ శిబిరాల్లో పిల్లలకు నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ కథలు వినడం చిత్రలేఖనం పేపర్ క్రాఫ్ట్ మ్యాథ్స్ ట్రిప్స్ ట్రిక్స్ చదవడం మాకిష్టం కథలు చెప్పించడం ఇటువంటి వివిధ అంశాలపై పిల్లలకు నేర్పి వాటి మీద పోటీలు పెట్టి అందు విజేతలైన విద్యార్థులకు ముందుగా ఆమె చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల ప్రతి ఒక్కరు ముందు తల్లిదండ్రులను గౌరవించాలి మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి అన్నారు. ఎంత ఆంగ్ల మధ్యమ బోధనలు జరిగిన ఆంగ్లభాషను నేర్చుకున్న మన మాతృభాషనైన తెలుగును మర్చిపోకూడదని విద్యార్థులకు తల్లిదండ్రులకు కోరారు తల్లిదండ్రులు పిల్లలను రాసి విజ్ఞాన శిబిరాలకు పంపినందుకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకొని ఏర్పరచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో జీవితం బహుముఖం, జీవితంలో ఇప్పుడు అన్ని నేర్చుకోవాలి దేవాలయాల్లో దేవుళ్ళు ఉంటారు ఈ గ్రంథాలయం అనే దేవాలయాల్లో పుస్తకాలే దేవుళ్ళు భారత భావితరం మీరే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు ఉపాధ్యాయులు చలం డాక్టర్ పి వి ఎల్ ఎన్ సుబ్బారావు, గణిత ఉపాధ్యాయులు జి.రాము, కె.భాస్కరరావు చింతల నాగేశ్వరరావు, గ్రంథాలయ ఉపాధికారి ఉప లైబ్రేరియన్ బి లక్ష్మి ఇతర, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల టి20 కప్ విజేత విజయనగరం రాయల్స్

### – వైజాగ్ డాల్ఫిన్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు



**విజయనగరం, జూన్ 11 (ప్రభాత వార్త) :**
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల టి20 కప్ రెండో సీజన్ విజేతగా విజయనగరం రాయల్స్ జట్టు నిలిచింది. నగరం సమీపంలోని చింతలవలస వద్ద డా.పివిజి రాజు ఏసిఏ నార్త్ జోన్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయనగరం రాయల్స్ జట్టు వైజాగ్ డాల్ఫిన్స్ జట్టుపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి మహిళల టి20 కప్‌ను కైవసం చేసుకుంది. జూన్ 4 నుంచి 11వ తేదీ వరకు జరిగిన మహిళల టి20 రెండో సీజన్ క్రికెట్ మ్యాచ్‌లు ఆదివారంతో ముగిశాయి.

ఫైనల్ మ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు జట్ల సభ్యులను పరిచయం చేసుకొని క్రీడాకారులను అభినందించారు. మ్యాచ్ నిర్వహణకు స్పీకర్ సమక్షంలో టాస్ వేశారు. టాస్ గెలిచిన వైజాగ్ డాల్ఫిన్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసింది. ఈ జట్టులోని హిమబిందు 44 (44 బంతుల్లో) రంగలక్ష్మి పి 31(28 బంతుల్లో) చేశారు. విజయనగరం జట్టుకు చెందిన సరయూ 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీసింది. అనంతరం 134 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన విజయనగరం రాయల్స్ జట్టు 19.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. జట్టులో దేవిక 45 (30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్‌లు), విన్ని సుజాన్ 29 (22 బంతుల్లో 5 బౌండరీలతో), పద్మజ 24 (25 బంతుల్లో 3 బౌండరీలతో) పరుగులు సాధించి జట్టును విజయ తీరాలకు చేర్చారు. వైజాగ్ డాల్ఫిన్స్ జట్టులో తమన్నా 37 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు.

విజేతలకు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఆంధ్ర మహిళల క్రికెట్ బ్రాండ్ అంబాసిడర్ రష్మి గౌతమ్, టోర్నమెంట్ స్పాన్సర్ చేసిన హానీ గ్రూప్ చైర్మన్ ఓబుల్ రెడ్డి తదితరులు (ట్రోఫీ, నగదు బహుమతిని అందజేశారు. విజేతగా నిలిచిన విజయనగరం రాయల్స్ జట్టుకు రూ.6 లక్షలు, రన్నరప్‌గా నిలిచిన వైజాగ్ డాల్ఫిన్స్ జట్టుకు రూ.4 లక్షలు నగదు బహుమతి అందించారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో స్వార్డ్ సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్‌గా విజయనగరం రాయల్స్ క్రీడాకారిణి విన్నీ సుజాన్, స్వార్డ్ సూపర్ బౌలర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.సరయు, హానీ గ్రూప్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా విజయనగరం రాయల్స్‌కు చెందిన కె.దేవిక ఎంపిక కాగా వారికి అతిథులు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నార్త్ జోన్ కమిటీ చైర్మన్ ఎం.వి.శివారెడ్డి, విజయనగరం జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, భారత మహిళల జట్టు మాజీ క్రీడాకారిణి ఎస్.గీత తదితరులు పాల్గొన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా క్రీడాస్ఫూర్తితో ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న మహిళా క్రికెట్ క్రీడాకారిణులను అతిథులంతా అభినందించారు. ఈ క్రీడా మైదానంలో వరుసగా రెండో ఏడాది కూడా మహిళల టి20 కప్ విజయవంతంగా పూర్తికావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.





# ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం

## నేడు నియంతృత్వానికి వ్యతిరేక పోరాటం: రామ్‌లీలా మైదాన్ మహార్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జూన్ 11:** అవినీతికి వ్యతిరేకంగా 12 ఏళ్లక్రితం ఇదే మైదానంలో ఉద్యమించామని, ఇపుడు కొత్తగా ఒక నియంతను తొలగించేందుకు మళ్లీ ఉద్యమిస్తున్నామని, ఆనాడు అవినీతికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఫలితాలు సాధించామని, నేటి ఉద్యమంలో కూడా ఖచ్చితంగా విజయం సాధిస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలామైదాన్‌లో వేలాదిగా హాజరయిన పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వం అధికారాలను కేంద్రం దోపిడీచేస్తోందని, ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తెచ్చి అధికారాలపై ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచే ఆమ్ ఆద్మీపార్టీ ఆవిర్భవించిందని, ఇపుడు ఒక నియంత పరిపాలననుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి కల్పించేందుకు మళ్లీ పోరాటం ప్రారంభించినట్లు వివరించారు. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రామ్‌లీలామైదాన్ ఒక పవిత్రమైన వేదిక అని అదే వేదికపైనుంచి మళ్లీ ఒక నియంతను తొలగించేందుకు పోరాటం ప్రారంభించామన్నారు. తిరిగి మళ్లీ ప్రజాస్వామ్య వ్యవస్థను తీసుకువచ్చేందుకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకురావడంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలిచింది ఏపార్టీ అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే అధికారాలు ఉంటాయని స్పష్టంగా చెప్పినప్పటికీ కేంద్రం న్యూఢిల్లీ అధికారాలన్నీ తమవద్దనే కొనసాగేటట్లు ప్రత్యేకార్డినెన్స్‌ను తెచ్చిందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. ఇపుడు సుప్రీంకోర్టు తప్పుచేసిందా? అని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి నిబంధనలకు కట్టుబడి పనిచేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆయన ఏ ఒక్కరిమాట పట్టించుకోకుండా ఆర్డినెన్స్‌ను తెచ్చారన్నారు. ప్రధానిమోడీ తెచ్చిన ఆర్డినెన్స్‌తోనే ఢిల్లీలో నియంతృత్వం కొనసాగుతున్నదని తేలిందని, ఈ ఆర్డినెన్స్‌ద్వారా ప్రజలే అత్యున్నత వ్యక్తులు కాదని ప్రధానిమోడీ సర్కారు తేల్చిచెప్పిందని, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనని చెపుతోందని ఆయన ఎద్దేవాచేసారు. ఢిల్లీలోప్రజలు వారికి ఇష్టం వచ్చిన పార్టీకి ఓట్లువేసి గెలిపించుకోవచ్చని, అయితే ఢిల్లీని మాత్రం కేంద్రమే పరిపాలిస్తుందని విమర్శించారు. కేవలం ఢిల్లీతోనే ఆగిపోదని, దేశంలోని ఇతర ప్రాంతాలు రాష్ట్రాలకు కూడా ఇటువంటి ఆర్డినెన్స్‌లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇదే ఆర్డినెన్స్‌లు రేపు మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లలో వచ్చినా ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు. గడచిన 21 ఏళ్లుగా ప్రధానిమోడీ అధికారంలో ఉన్నారని, గుజరాత్ సిఎంగా 12ఏళ్లు, ప్రధానిగా తొమ్మిదేళ్లు పనిచేసారని, కానీ తాను కేవలం ఎనిమిదేళ్లపాటు ఢిల్లీ సీఎంగా పనిచేస్తున్నానని అన్నారు. ఢిల్లీలో ఎనిమిదేళ్ల సిఎంగా తాను ఎక్కువచేసానో లేక 21 ఏళ్లలోప్రధానిమోడీ ఎక్కువచేసారో అధ్యయనంచేయాలని కోరారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎన్నో ఏర్పాటుచేసానని, ప్రజలకు ఉచితంగా వైద్యం అందించానని, చిన్నారులకు ఉత్తమ విద్యను చేరువచేసామని, ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేసారు. అయితే మోడీ మాత్రం తాను ఉచితాలను అనుచితంగా పంపిణీచేస్తున్నట్లు విమర్శించారన్నారు. మోడీజీ మొత్తం దేశాన్ని, మొత్తంకేంద్ర ప్రభుత్వాన్ని ఆయన స్నేహితునికి అప్పగించారని ఆరోపించారు. దేశరాజధాని సంక్షేమం కోసం వారుచేస్తున్న కృషిని అడ్డగించేందుకే డిప్యూటీసిఎం మనిష్ సిసోడియా, సత్యేంద్రజైన్‌ను అరెస్టుచేసారన్నారు. కానీ పార్టీకి వందమంది సిసోడియాలు, వందమంది జైన్లు వస్తారన్నారు. త్వరలోనే వారు విడుదలవుతారని, ప్రజలకు మంచిచేస్తారన్నారు.

అలాగే ర్యాలీలో ప్రధానిమోడీ డిగ్రీపైనా ఆయన ప్రస్తావనచేసారు. కొందరు సాధువులు ఆయన కుటుంబీకులకు చెప్పారని మీవాడు పెద్దరాజు అయిపోతాడని చెప్పారని ఆయన ఎద్దేవాచేసారు. ఇపుడు ఆరాజు పెద్దనోట్లరద్దుతెచ్చి దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీసా రన్నారు. కొందరు రెండువేల నోట్లు తీసుకురమ్మని కోరితే తెచ్చారని, ఇపుడు కొందరు అడిగారని రెండువేల నోట్లను రద్దుచేసారని, కొన్నాళ్ల తర్వాత మరికొన్ని నోట్లు రద్దుచే యాలనికోరితే అవికూడా చేస్తారని ఆయన ఎద్దేవాచేసారు. రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ కూడా ఆప్ మహార్యాలీలో పాల్గొన్నారు. ప్రధాని మోడీకి, కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.



## ఇమ్రాన్‌పై మరో భూ ఆక్రమణకేసు

### మాజీ ప్రధానిపై ఇప్పటివరకూ 140 కేసులు

**ఇస్లామాబాద్, జూన్ 11:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌పై మరో భూకుంభకోణం కేసు నమోదయింది. ఐదువేల కానాల భూమి అంటే 625 ఎకరాల భూమిని అత్యంత తక్కువధరలకే చట్టవిరుద్ధంగా దేశంలోని పంజాబ్ ప్రావిన్స్‌లో కొనుగోలుచేసారని ఆరోపణలు వచ్చాయి. దీనితో 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై మొత్తం 140 కేసులు నమోదయ్యాయి. ప్రధానిగా ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన తర్వాత గత ఏడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకూ భారీ సంఖ్యలోకేసులు నమోదుకావడం గమనార్హం. ఖాన్‌పై నమోదయిన కేసుల్లో ఎక్కువశాతం ఉగ్రవాదం, ప్రజల్లో హింసాత్మక వాదం రెచ్చగొట్టడం, ఆరాచకం దాడులు, దైవదూషణలు, హత్యాయత్నం, అవినీతి, మోసం వంటి కేసులే ఎక్కువ నమోదుచేసారు. పంజాబ్‌లోని అవినీతి వ్యతిరేకసంస్థ ఈకేసులు ఎక్కువభాగం నమోదయ్యాయి. ఇమ్రాన్ సోదరి ఉజమా ఖాన్ ఆమె భర్త పంజాబ్ మాజీ సిఎం ఉస్మాన్ బుజదార్‌లను కూడా ఈకేసులో నిందితులుగా నమోదుచేసారు. ఖాన్‌తోపాటు ఇతర అనుమానితులు 625 ఎకరాలభూమిని కారుచౌక ధరలకు కొనుగోలుచేసారని, పాకిస్థాన్ రూపాయిల్లో 13కోట్లకే కొనుగోలుచేసారని వాస్తవ ధర 600 కోట్ల రూపాయలుగా ఉందని అవినీతినిరోధకశాఖ ఏస్ వెల్లడించింది. రాజకీయ పరపతిని ఉపయోగించి 500కానాల భూమిని స్థానికులనుంచి లాక్కున్నారని, మూడేళ్లనుంచి అక్కడే ఉంటున్నవారిని ఖాళీచేయించి మరీ ఆక్రమించారని ఆరోపించింది. ఈ కేసులో ఉజ్మా,ఆమెభర్తను లాహెర్‌లోని జమన్‌పార్క్‌ప్రాంతంనుంచి అరెస్టు చేయాలని చూసారు. అయితే వారు తప్పించుకున్నారని, ఈకేసులో కీలక నిందితురాలు ఉజ్మా పేరిట ఐదువేల ఎకరాలభూమి ఉందని ఏస్ వెల్లడించింది. క్రికెట్ నుంచి రాజకీయాల్లోకివచ్చిన ఇమ్రాన్‌ఖాన్‌ప్రధానిగా పదవిచేపట్టి అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు.ఆయనపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం కేవలం అమెరికా నేతృత్వంలో జరిగిన కుట్ర అని రష్యా, చైనా, ఆఫ్ఘనిస్థాన్‌లపై స్వతంత్ర విదేశాంగ విధానం అవలంభించడంవల్లనే తనను గద్దెదించారని ఇమ్రాన్ అప్పట్లో ఆరోపణలు చేసారు.



## మళ్లీ కైసర్‌గంజ్ నుంచే ఎంపిగా పోటీచేస్తా

## కేంద్రంలో బిజెపికే మళ్లీ అధికారం

### కొందరు తిడుతున్నారు..మరికొందరు పొగుడుతున్నారు

### గోండా ర్యాలీలో రెజ్లింగ్‌చీఫ్ ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్

**గోండా(యుపి), జూన్ 11:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రాజకీయ జీవితంలో బిజీ అయ్యాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నరేంద్రమోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లపాలన విజయంతంగా పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహాసంకల్ప్ దివస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. 2024లో కూడా తాను ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్‌నియోజకవర్గంనుంచే పోటీచేస్తానని చెప్పారు. బాధ, కన్నీరు, మోసం, ప్రేమలపై ఒక కవితను కూడా చెప్పిన బ్రిజ్‌భూషణ్ ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తునన రెజ్లర్ల పేర్లు ప్రస్తావించకుండానే పరోక్షంగా మాట్లాడారు. కొన్నిసార్లు కన్నీళ్లనే తాగాల్సి రావచ్చని, బాధను అనుభవించాల్సి ఉంటుందని, విషాన్నే మింగాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, అన్నీభరిస్తేనే సమాజంలో మనుగడ సాగించగలమని నాప్రేమకు దక్కిన ప్రతిఫలం ఇదే అన్నారు. కొందరు నన్ను తిడుతున్నారు. పొగుడుతున్నారు. నాపేరే నిత్యం పలుకుతున్నారు అంటూ సాగిన ఈ కవితను 2024 ఎన్నికలకోసం బిజెపి నిర్వహించిన మహాసంపర్క్ అభియాన్‌సభలో బ్రిజ్‌భూషణ్ వినిపించారు. 2024లోకూడా కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపియేనని బ్రిజ్‌భూషన్ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో దేశం కోల్పోయిందంతా ప్రధాని మోడీ తీసుకువస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో 78వేల చదరపు కిలోమీటర్ల భారత భూమి పాకిస్థాన్ ఆక్రమించిందని, ఆనాడు జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానిగా ఉన్నారన్నారు. చైనా 1962లో దాడిచేసి 33వేల చదరపు కిలోమీటర్లు ఆక్రమించిందని, 19072లో పాకిస్థానీ ఖైదీలు సుమారు 92వేలమందిని భారత్ పట్టుకుందని బ్రిజ్‌భూషణ్ గుర్తుచేసారు. వీరందరిని అప్పగించేందుకు మాభూమిని మాకు అప్పగించాలన్న డిమాండ్‌పెడితే ఖచ్చితంగా మన భారత భూమి మనకు లభించేదని అనానరు. కాంగ్రెస్‌కు బదులుగా ప్రధానిమోడీ ఉండి ఉంటే కచ్చితంగా భారత్‌నుంచి ఆక్రమించిన భూమి మళ్లీ తిరిగి వచ్చేదన్నారు. కాశ్మీర్‌లో ప్రత్యేక అధికరణాలు రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం భవనాలు, రోడ్లు, వైద్యకళాశాలలు, యూనివర్సిటీలు, దేశీయంగానే రక్షణరంగ ఉత్పత్తి వంటివి వృద్ధిచెందుతున్నాయని పేర్కొన్నారు. అంతకుముందు ఐదో తేదీ ర్యాలీని నిర్వహించతలపెట్టినా భద్రతా కారణాల రీత్యా పోలీసులు అనుమతులు నిరాకరించడంతో గోండాలో ఈ ర్యాలీని నిర్వహించారు.

## ఒకే వేదికపై 2153 జంటలకు వివాహాలు

### మహావీర్ గోశాల సంస్థాన్ మహా కార్యక్రమం

**జైపూర్, జూన్ 11:** రాష్ట్రంలోని బారన్‌జిల్లాలో మహావీర్ గోశాల కల్యాణ్ సంస్థాన్ నిర్వహించిన సామూహిక వివాహాలు గిన్నిస్‌బుక్ ప్రపంచ రికార్డులకెక్కింది. ఒకేరోజు ఒకే వేదికపై 2153 జంటలకు సామూహిక పద్ధతిలో వివాహాలుజరిపించారు. సమాజంలోని పేద వర్గాలకు చెందిన వధూవరులను ఒకే వేదికపై ఒక్కటిచేసారు. వీరిలో అత్యధికశాతం 12 గంటల్లోనే జంటలు కాగా మరికొందరు 24 గంటల్లోనే దంపతులుగా మారారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ వివాహ వేడుక ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. మొత్తం 2143 జంటలు వివాహం జరిపించినట్లు సంస్థాన్ తెలిపింది.



రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్‌గెహ్లోత్, రాష్ట్ర మంత్రి గోసంరక్షణ శాఖ పర్యవేక్షకుడు ప్రమోద్‌జైన్ భయా లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 4286 మంది హిందూ, ముస్లిం మతాలకు చెందినవారు వివాహాలుచేసుకునేందుకు ఇక్కడకు వచ్చారు. వధూవరులు ఇద్దరూ పూలదండలు మార్చుకోవడంద్వారా ఈ వేడుకలు ప్రారం భం అయ్యాయి. వాటిలోపసుపు, ఎరుపు, గులాబీ పూలనను కూడా దండలుగా పంపిణీచేసారు. పూలదండలు మార్చుకున్న తర్వాత వీరిని రక్షణగా మండపం ప్రాంతానికి తీసుకువచ్చారు. ఆ తర్వాత వారు ఏడడుగులు నడిచి పెళ్లిప్ర మాణాలు చేసారు. ప్రతి జంటకు ఒక పురాణ వేదపండితుడి ఆధ్వర్యంలో వారి వారి ఆచారాలకు అనుగుణంగా పెళ్లి జరిపించారు. హిందూ పురోహితులు గాయత్రి పరివార్‌నుంచి రాగా ముస్లిం వధూవరులకోసం సమీప ప్రాంతాల్లోని ఖ్వాజీలను ఆహ్వానించారు. పెళ్లి పూర్తయిన తర్వాత రాజస్థాన్‌ప్రభుత్వం వీరికి సర్టిఫికేట్లు జారీచేసింది. వారికి ప్రభుత్వం తరపుననే కాకుండా జైన్‌సంస్థాన్ తరపున ఆభరణాలు, టెలివిజన్, వంటపాత్రలు, రిఫ్రిజిరేటర్ వంటివి బహు మతులుగా వచ్చాయి. ఎక్కువమంది బారన్ జిల్లానుంచే వచ్చారు. 2002 నుంచి మహావీర్‌గోశాల కల్యాణ్‌సంస్థాన్ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కేవలం ఆరుగంటల్లోనే ఈ సామూహిక వివాహాల తంతును పూర్తిచేసారు. 24 గంటల్లో అత్యధికసంఖ్యలో వధూవరులు దంపతులుగా మారడం జరిగింది. గతంలో 963 మందికి ఇదే తరహాలో వివాహాలుజరిపించారు.

## బ్రిటన్‌లో మండిపోతున్న ఎండలు

### సైనిక కవాతులో స్పృహతప్పిన ముగ్గురు సైనికులు

**లండన్, జూన్ 11:** బ్రిటన్ రాజధాని లండన్‌లో ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు చేరుకోవడంతో సైనికులు కూడా ఆ వేడికి తాళలేక స్పృహ తప్పి పడిపోతున్నారు. బ్రిటన్‌లో వార్షిక ట్రూపింగ్ ది కలర్ సందర్భంగా యువరాజు విలియమ్స్ ఎదుట సైనికులు పరేడ్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు సైనికులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. చక్రవర్తి అధికారిక పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జూన్‌లో లండన్‌ట్రూపింగ్‌ది కలర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందుకోసం వార్షిక కవాతును కూడా నిర్వహిస్తారు. అందులోభాగంగానే ప్రిన్స్ విలియమ్స్ ఎదుట రిహార్సల్స్ చేస్తున్నారు. అదేసమయంలో వేడి ఎక్కువ ఉండటంతో ఆ వేడికి తాళలేక ముగ్గురుసైనికులు కుప్పకూలినట్లు బ్రిటన్‌మీడియా ప్రకటించింది. ప్రిన్స్ విలియం సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ట్వీట్‌చేసారు. ఈ ఉదయం కల్నల్ రివ్యూలో పాల్గొన్న ప్రతి సైనికుడికి కృతజ్ఞతలు అని ట్వీట్‌చేసారు.



సైనికులు విధినిర్వహణలోభాగంగా కవాతు సమయంలో ఉన్ని ట్యూనిక్స్, బేర్ స్కిన్ టోపీలు ధరించడంతో ఎండకు తాళలేకపోయారు. దీనితో స్పృహకోల్పోయిన ఆసైనికులకు వైద్యులు తక్షణ చికిత్స అందించారు. కాగా జూన్17న అంగరంగవైభవంగా జరిగే ఈ కార్యక్రమాన్ని కింగ్ ఛార్లెస్3 పర్యవేక్షిస్తారు.



## నాలుగునెలల్లో నాలుగువేలకు పైగా మహిళల కిడ్నాప్

### పెరూలో అంతుచిక్కని అదృశ్యాలు

**లిమా,జూన్ 11:** పెరూ దేశంలో ఈఏడాది జనవరినుంచి ఏప్రిల్ మధ్యకాలంలోనే 3400 మంది మహిళలు అదృశ్యం అయ్యారని ఆదేశ అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. ఆమహిళలకు ఏమయింది, వారంతా ఎక్కవ ఉన్నారు. 2023 మొదటి నాలుగునెలల్లోనే 3406 మంది ఆచూకీ తెలియడంలేదని ఫిర్యాదులు అందినట్లు అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. వారిలో కేవలం 1902 మంది ఆచూకీ మాత్రమే తెలిసిందని, ఇప్పటికీ 1504 మంది ఆచూకీ లభించలేదని ఒక నివేదిక ప్రకటించారు. పెరూలో ఈ మహిళల గల్లంతు అంశం ఇపుడు తీవ్రస్థాయిలో ఉంది. దేశంలో మహిళలపరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఈ అదృశ్యం సంఘటనలు స్పష్టంచేస్తున్నట్లు అంబుడ్స్‌మన్ డిప్యూటీ ఇసాబెల్ ఓర్టిజ్ వెల్లడించారు. ఇలాంటి వాటిని పునరావృతంకాకకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి ఏటా ఇలాగే మహిళలు కనిపించకుండాపోతున్నారని డిప్యూటి వివరించారు. 33 మిలియన్ల జనాభా ఉన్న దేశంలో మహిళలపైనే ఎక్కువ అరాచకాలు జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆచూకీ తెలియని మహిళల్లో ఎక్కువభాగం కిడ్నాప్‌కు గురవుతున్నారని అన్నారు. 2022లో 5380 మంది మహిళలు ఎక్కువమంది టీనేజర్లు, బాలికలే దృశ్యం అయ్యారని, 2021లో నమోదయిన కేసులకంటే 9.7శాతం తక్కువ నమోదయి కొంత ఉపశమనం కలిగించిందని, అయినా కూడా ఇప్పటికీ మహిళల కిడ్నాప్‌లు అత్యంత ఎక్కువ సంఖ్యలోపెరూలో చోటుచేసుకుంటున్నాయన్నారు. వివిధ మహిళా ఎన్‌జిఒల వివరాలను బట్టిచూస్తే పోలీసులు, ప్రాసిక్యూటర్ కార్యాలయం అదికారులు దర్యాప్తులు సక్రమంగా చేయడంలేదని, పైగా ఈ మహిళలు వారంతట వారే స్వచ్ఛందంగా వెళుతున్నట్లు చెపుతున్నారని ఆరోపించారు.

## మణిపూర్ అల్లర్లలో 50 వేలమంది నిరాశ్రయులు

### 349 శిబిరాల్లో ఆవాసం, ఇప్పటికీ ఇంటర్నెట్ బంద్, మిలిటెంట్ల ఏరివేత కొనసాగింపు



**ఇంఫాల్, జూన్ 11:** మణిపూర్‌లో రెండుజాతులమధ్య రగులుతున్న వైరం కారణంగా విధ్వంస కాండ పతాకస్థాయికి చేరింది. రంగంలోకి ఆర్మీ దళాలు, అస్సాం రైఫిల్స్ దిగి హింసాకాండనున అదుపులోకి తీసుకువస్తున్నా నాలుగైదు జిల్లాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది.ఇప్పటివరకూ సుమారు 50వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 349 పునరావాస శిబిరాలను వీరికోసం ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర సమాచార మంత్రి డా.ఆర్‌కెరంజన్ వెల్లడించారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, కీలక ప్రాంతాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మిలిటెంట్ల ఏరివేత కొనసాగుతోందన్నారు. 53 ఆయుధాలు, 39 బాంబులను రికవరీచేసామన్నారు. అల్లర్లకారణంగా జాతీయ రహదారులు స్తంభించి పోయి నిత్యావసర సరుకులు రావడం గగనం అయినందున ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ధరలను అదుపుచేసేందుకు తక్షణ కార్యాచరణ అమలు చేస్తున్నామని,ఎన్‌హెచ్37ద్వారానే నిత్యావసరాలను రవాణాచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 35 వేల మెట్రిక్ టన్నుల నిర్మాణరంగ సామగ్రి, ఇంధనం, ఇతర నిత్యావసర ఉత్పత్తులను మణిపూర్‌కు తెచ్చామన్నారు. 2376 ట్రక్కుల్లో వీటిని రవాణా చేసినట్లు తెలిపారు. మొత్తం 242 బ్యాంకుశాఖల్లో 198శాఖలు పనిచేస్తున్నాయన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌లు ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరక 990 ఆయుధాలు, 13,526ఆయుధ సామగ్రి ఇతర ఉత్పత్తులను ప్రభుత్వానికి అప్పగించినట్లు రంజన్ తెలిపారు. ఆయుధా లఅప్పగింతకు డ్రాప్పుఆక్స్‌లు ఏర్పాటుచేసామని ఇంపాల్ ఈస్ట్ ఎమ్మెల్యే ఇంటివద్దనే డ్రాప్‌బాక్స్ ఏర్పాటుచేసారన్నారు. దీనితో గుట్టుచప్పుడు కాకుండా మొత్తం 130 ఆయుధాలను అధునాతన ఆటోమేటిక్ రైఫిళ్లను కూడా అప్పగించినట్లు రంజన్ వెల్లడించారు. ఎమ్మెల్యే ఎల్‌సుశీంద్రో మైటీ ఇంటి వద్దనే ఒక పెద్ద షెడ్డు ఏర్పాటుచేసారని, తస్కరించుకుపోయిన ఆయుధాలన్నింటినీ ఇక్కడే ఉంచినట్లు తెలిపారు. మైటీతెగలు తమను ఎస్టీజాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఘర్షణలు మొదలయ్యాయి. కుకీ తెగలు వీరిని చేర్చడంపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నారు. అక్కడినుంచే హింసతో మణిపూర్ మొత్తం అట్టుడికిపోతోంది.

## అణువనరులు శక్తివంతమైతేనే ఒప్పందాల అమలు సాధ్యం

### ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమైనీ

**దుబాయి, జూన్ 11:** దేశంలోని అణు వనరులు పటిష్టంగా ఉంటేనే టెహరాన్ వివాదాస్పద అణు వ్యవహారంపై పశ్చిమదేశాలతో ఒప్పందం ఆచరణ సాధ్యమవుతుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖొమైనీ అన్నారు. పశ్చిమ దేశాలతో అణుఒప్పందం చేసుకోవడంలో తప్పేమీ లేదని, మన దేశంలోని అణు ఉత్పత్తిరంగ మౌలికవనరులు శక్తివంతంగా ఉంటేనే అది సాధ్యం కాగలదని ఆయన అన్నారు. ఐక్యరాజ్య సమితి అణుభద్రత వలయంలోనే టెహరాన్ అణు కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుందని ఖొమైనీ అన్నారు. గత యేడాది సెప్టెంబరు నుంచి ప్రతిష్టంభనలో ఉన్న అణుసంపన్న ఆరుదేశాలతో కూడిన 2015 నాటి ఇరాన్ అణుఒప్పందాన్ని పునరుద్ధరించే విషయమై ఇరాన్-అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ విషయంలో అసమంజసమైన డిమాండ్లతో రెండువైపులా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయే తప్ప ఆశించిన ఫలితాలు లేవన్నారు. అమెరికా అప్పటి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో 2018లో అమెరికా అణు ఒప్పందం ఉపసంహారణకు ప్రతిచర్యగా 2019లో ఇరాన్ కూడా అణు ఒప్పందంలోని నియమనిబంధనల ను ఉల్లంఘించడం మొదలుపెట్టింది. అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయడానికి బదులుగా టెహరాన్‌లో అణ్వాయుధాలను అభివృద్ధిని కష్టతరం చేసేలా 2015నాటి ఇరాన్ అణు ఒప్పందం ఇరాన్‌ను చెందిన యురేనియం శుద్ధి కార్యకలాపాలకే పరిమితం చేసింది.

అయితే తాము అణ్వాయుధాలను సమకూర్చుకోవాలనుకుం టున్నట్లు వచ్చిన ఆరోపణలను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికా, ఇరాన్ మధ్యంతర ఒప్పందానికి చేరువవుతున్నట్లు వచ్చిన ఓ నివేదికను కూడా ఈసందర్భంగా రెండు దేశాలు నిరాకరించాయి. ఇరాన్‌పై ఉన్న అంతర్జాతీయ ఆంక్షల ఉపసంహారణకు బదులుగా టెహ్రాన్ తన అణుకార్యకలాపాలను నియంత్రించుకుంటుందని, ఈ మేరకు ఆ రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందం జరిగిందన్న నివేదికలు, ప్రచారాన్ని రెండు దేశాలు కూడా ఖండించాయి.

## నాభార్యపై వందమందికిపైగా దాడిచేసి హింసించారు

### జిల్లా ఎస్‌పికి జమ్ముకాశ్మీర్ నుంచి ఆర్మీజవాను ఫిర్యాదు

**చెన్నై, జూన్ 11:** రాష్ట్రంలోని తిరువన్నామలై జిల్లాలో తన భార్య నడుపుకుంటున్న షాపుపై కొందరు ఆగంతకులు దాడిచేసి విధ్వంసంచేసారని, అంతేకాకుండా తన భార్యను అర్ధనగ్నంగా చేసి సుమారు వందమందికిపైగా ఆమెపైకి లంఘించి విపరీతంగా కొట్టారని ఒక ఆర్మీజవాను తమిళనాడు డిజిపి, జిల్లా ఎస్‌పిలకు ఫిర్యాదుచేసాడు. అంతేకాకుండా ఆర్మీజవాను రూపొందించి విడుదలచేసిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక రిటైర్డ్ ఆర్మీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ త్యాగరాజన్, ఈ విడియోను షేర్‌చేసారు. ఆర్మీజవాన్ హావల్దార్ ప్రభాకరన్ తన భార్యకు జరిగిన ఘోర అవమానాన్ని ఈ విడియోలో వివరించాడు. ప్రస్తుతం ఆతడు జమ్ముకాశ్మీర్‌లో విధులునిర్వహిస్తున్నాడు. యతమిళనాడులో తన భార్య ఒక షాపును నిర్వహిస్తోందని, 120 మందికిపైగా అకారణంగా ఆమెను దాడిచేసి అర్ధనగ్నంచేసి మరీ కొట్టారని ఆరోపించారు. తాను ఇప్పటికే ఎస్‌పికి ఫిర్యాదుచేసానని, ఈకేసులో తాను న్యాయంచేస్తానని హామీ ఇచ్చారన్నారు. దుండగులు కత్తులతో వీరంగంచేస్తూ నా కుటుంబసభ్యులను బెదిరిస్తున్నారని తమిళంలో రికార్డుచేసిన విడియోలో స్పష్టంచేసాడు. కందవాసాల్‌పోలీసులు ఈసంఘటనలో ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసారు. ఈ సంఘటనను పూర్తిగా ఎక్కువచేసి చూపిస్తున్నారని అన్నారు. జవాన్ భార్యతో వీరికి ఒక భూమి లీజు వివాదంపై ఘర్షణ జరిగిందని, రేణుగంబాల్ దేవాలయంకు చెందిన ఈభూమిలో లీజుపై ఈతని భార్య షాపును నిర్వహిస్తోందన్నారు. సొమ్ము తీసుకుని ఈ భూమిని తిరిగి ఇచ్చే ఒప్పందం ఫిబ్రవరిలోనే జరిగిందని,



జవాను భార్య, ఆమె తల్లి ఈ స్థలాన్ని ఖాళీచేసేందుకు తిరస్క రించారని, దీనితో ఘర్షణ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఈ మహిళను జవాను చెపుతున్నరీతిలో హింసించలేదన్నారు. అలాగే బిజెపి తమిళనాడు చీఫ్ కె అన్నామలై ఒక ప్రకటన విడుదలచేస్తూ తాను హావల్దార్‌తో మాట్లాడానని, జమ్ముకాశ్మీర్‌లో దేశరక్షణ విధులు నిర్వహిస్తున్న జవాను కుటుంబానికే రక్షణ లేకుండాపోయిందని ఆరోపించారు. వెల్లూరు ఆసుపత్రిలో చేరిన ఆమెనుపరామర్శించి ఆకుటుంబానికి తమపార్టీఅండగా నిలుస్తుందని ప్రకటించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 140, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,788

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్11:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 140 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,788కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,447మంది కోలుకోగా 2450 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,891 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,512కి చేరగా,80,20,803మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,719కి చేరింది.అందులో 68,33,476మంది కోలుకున్నారు.71,935మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,88,524కిచేరింది.అందులో 40,48,091మంది కోలుకున్నారు. 40,356 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,540కి చేరింది. అందులో 35,72,439మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 69.02 కోట్లమందికి వైరస్

### 68.90 లక్షలమంది మృతి

**జెనీవా, జూన్ 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచం మొత్తం 69.02 కోట్లమందికి కరోనాసోకి 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,616 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.64 లక్షలమంది చనిపోయారు. మరో 5640 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోటకుపైగా నమోదుకాగా మరో 24.12 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,211 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండా మరో 1.47 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.46 లక్షలమంది చని పోయారు. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,80,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44 కోట్లకుపైగా నమోదుకాగా 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,38,314 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు వెల్లడిస్తున్నాయి.



## ఓజి కొత్త షెడ్యూల్‌లో పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా నటిస్తున్న సినిమాల్లో 'ఓజి' కూడ ఉంది.. పవన్‌కు పెద్ద అభిమాని అయిన సుజీత్ తీస్తున్న ఈ భారీ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ మూవీలో కోలీవుడ్ స్టార్ నటిప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ప్రొడ్యూసర్ డివివి దానయ్య దీన్ని భారీస్థాయిలో అత్యధిక వ్యయంతో నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో పవన్‌కల్యాణ్ పపవర్‌ఫుల్ పాత్రలో కన్పించను న్నారు. ప్రస్తుతం వేగంగా షూటిగ్ జరుపుకుంటున్న ఓజీ మూవీ తాజాగా షెడ్యూల్ హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభమైంది.. అయితే ఇప్పటిక ఇతర నటీనటులతో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కాగా పవన్ ఈ షెడ్యూల్‌లోకి ఎంట్రీ ఇచ్చారు.. ఈచిత్రంపై అటు పవన్ ఫ్యాన్స్ లోనూ, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది.

## భారీమొత్తంలో 'జైలర్' కేరళ రైట్స్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం జైలర్. .ఈ మూవీని సెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్నారు.. దీనికి అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు.. ఈ భారీ యాక్షన్ మాస్‌మూవీలోతమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్‌లాల్, నాగబాబు, శివరాజ్‌కుమార్, సునీల్, జాకీష్రాఫ్ తదితరులు కీలకపాత్రలు చేస్తున్నారు. ఇటీవల షూటింగ్ మొత్తం పూర్తిచేసుకున్న జైలర్ ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. తాజాగా జైలర్ మూవీ యొక్క కేరళ రైట్స్ ను భారీమొత్తంలో శ్రీ గోకులం మూవీస్ దక్కించుకున్నట్టు తెలిసింది.. రజనీకాంత్ మార్క్ యాక్షన్ తో ఆకట్టుకునే కథ, కథనాలతో దర్శకుడు నెల్సన్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని , త్వరలోనే మూవీ నుంచి ఒక్కొక్కటిగా అప్‌డేట్స్ ను రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు.



## రోజురోజుకీ భారీ అంచనాలు!



పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్‌తో బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన భారీ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'. ఈ చిత్రంలో కృతిసనోన్ హీరోయిన్‌గా నటించింది.. ఈ మూవీ భారతీయ ఇతిహాస గాధ రామాయణం ఆధారంగా తెరకెక్కింది.. ఇక ఆదిపురుష్ లో ప్రభాస్ రాఘవగా కృతి సనన్ జానకిగా నటిస్తున్నారు.. శేషుగా సన్నీసింగ్, భజరంగీగా దేవదత్త నాగే కన్పించనున్నారు.. కీలకమైన లంకేశ్ పాత్రలో సైఫ్ ఆలీ ఖాన్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రెట్రో ఫైల్స్, టిసిరీస్ ఫిలింస్ సంస్థలు నిర్మించాయి.. ఆదిపురుష్ నుంచి ఇటీవల రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్, రెండు ట్రైలర్లు అందరినీ ఆకట్టుకున్నాయి.. ముఖ్యంగా తాజాగా రిలీజ్ చేసిన ఫైనల్ ట్రైలర్‌లో యాక్షన్, విజువల్ అంశాలు మరింతగా ఆకట్టుకోవటంతో అవి మూవీపై ఉన్న అంచనాలు అమాంతం పెంచేశాయి.. మొత్తంగా అయితే ఆదిపురుష్ మూవీపై ప్రస్తుతం అంచనాలు అంతకంతకూ పెరగ టంతో జూన్ 16న భారీస్థాయిలో ఆడియెన్స్ ముందుకు రానున్న తమ మూవీ తప్పకుండా అంచ నాలకు మించి అందరికీ ఆకట్టుకుంటుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.

## ఓటిటిలో ఆకట్టుకుంటున్న 'కస్టడీ'

అక్కినేని యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతిసనన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'కస్టడీ' వెంకట్ ప్రభు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. తెలుగుతోపాటు తమిళలోకూడ ఏకకాలంలో విడుదలైంది.కాగా ఈసినిమాఓటిటి రిలీజ్‌కోసం




ఎదురుచూసిన ప్రేక్షకులకు ఫైనల్‌గా బిగ్‌డేవచ్చేసింది.. తాజాగా ఈచిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది.. ఒరిజినల్ తెలుగు, తమిళ్ సహా మలయాళ,కన్నడ భాషల్లో డబ్‌అయ్యి మొత్తం నాలుగు భాషల్లో ఈచిత్రం ఇపుడు ఓటిటి ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది.. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. అరవింద్‌స్వామి, వెన్నెల కిశోర్ తదితరులు కీలకపాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

## విజయ్ 'లియో'లో బాలీవుడ్ స్టార్?

కోలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్నమోస్ట్ అవైటెడ్ సినిమా ఏదన్నా ఉందంటే అది దళపతి విజయ్ నటిస్తున్న లియో.. అనే చెప్పాలి.. ఈ సాలిడ్ ప్రాజెక్టును దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా సినిమాగా చేస్తున్నారు. దీనిపై మంచి హైప్ నెలకొంది..




లోకేష్ తన గత చిత్రం విక్రమ్‌లో క్రేజీ క్యాస్టింగ్‌ను పెట్టిన ఆయన ఈసినిమాలో కూడ ఊహించని నటులను తీసుకుంటున్నారు.. ఈచిత్రానికి ఆల్‌రెడీ బాలీవుడ్ నుంచి స్టార్ నటుడు సంజయ్‌దత్‌ను కీలకంగా తీసుకోగా, తాజాగా మరో ప్రముఖ బాలీవుడ్ స్టార్‌ను కూడ తీసుకుంటున్నట్టు తెలిసింది.. ఆయన ఎవరో కాదు. ఎన్నోచిత్రాలు హాలీవుడ్ నుంచి డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన చిత్రం టెనెట్‌లో కన్పించిన నటుడు డెంజిల్ స్మిత్ అని తెలిసింది. ఆయన ఈచిత్రలో కీలకపాత్ర చేస్తున ్నట్టు తెలిసింది. మొత్తానికి లియో మాత్రం అంతకంతకూ భారీగా వెళ్తోందని అంటున్నారు.

## పఠాన్: రష్యాలో రికార్డు రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ హీరోగా స్టార్ హీరోయిన్ దీపికాపడుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పఠాన్.. షారూఖ్ నుంచి సెన్సే షనల్ కంబ్యాక్‌గా నిలిచిన ఈచిత్రం బాలీవుడ్ హిస్టరీలోనే భారీ హిట్ అయ్యింది.. ఇక అక్కడ నుంచి మాసివ్ కంబ్యాక్‌గా ఈ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఫస్ట్ రూ.వెయ్యి కోట్ల గ్రాసర్‌గా కూడ నిలిచింది.. ఈ భారీ హిట్‌మూవీని వరల్డ్‌వైడ్‌గా మరింతస్థాయిలో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మెయిన్‌గా రష్యా సహా పలు కామన్వెల్త్ దేశాల్లో ఈచిత్రం ఇపుడు రికార్డు రిలీజ్ కి రాబోతోందని తెలిసింది. మరి ఈ జూలై 13న ఈచిత్రం రష్యాలో ఏకంగా 3వేల స్క్రీన్స్ కు పైగా రిలీజ్ చేస్తున్నట్టు తెలిసింది.




## హిందీ వెర్షన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డేట్

నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన టైంట్రావెల్ సోషియో ఫాంటసీ మూవీ 'బింబిసార'.. గత ఏడాది మంచి అంచనాలతో రిలీజ్ అయి బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్‌రామ్ స్వయంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. కేథరిన్ థ్రెస్సా, సంయుక్తా మీనన్ హీరోయిన్స్‌గా నటించారు. అటు ఓటిటిలోకూడ అందరి నుంచి మంచి స్పందన అందుకుందీ చిత్రం. కాగా ఈ సోషియో ఫాంటసీ డ్రామా హిందీ




వెర్షన్ జూన్25న జీ సినిమాలో రాత్రి 8గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది..ఈ విధంగా డబ్బింగ్ వెర్షన్ల ద్వారా తెలుగు నటీనటులకు ఉత్తరాదిలో మంచి గుర్తింపు వస్తోందని అంటున్నారు.. ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌పై ఇప్పటికే ఆడియెన్స్‌లో మంచిక్రేజ్ ఉంది.. ఈ సీక్వెల్‌ను తెరకెక్కించిన అనంతరం ఇతర భాషల్లో కూడ విడుదల చేస్తారేమో తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి కీరవాణి సంగీతం అందించారు.

## అనుకున్న షెడ్యూల్ ప్రకారమే రిలీజ్‌కు సన్నాహాలు

టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్‌స్టార్ హీరో, రణ్ బీర్ కపూర్‌నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ యానిమల్.. ఈచిత్రం ఈ ఏడాది ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.. అయితే ఈసినిమా వాయిదా పడుతున్నట్టు గత కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది. తాజాగా దీనిపై



మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈచిత్రం అనుకున్న టైమ్‌కి థియేటర్లలోవిడుదల కానుంది.. అందుకు అనుగుణంగా షూటింగ్‌ను వేగవంతంగా పూర్తిచేస్తున్నారు. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. అనిల్‌కపూర్, బాబీ డియోల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో మేకర్స్ విడుదల చేయనున్నారు.

## ఎన్టీఆర్ 'దేవర' ముచ్చట్లు

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా సినిమా 'దేవర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం నుంచి వచ్చిన ఫస్ట్‌లుక్ పోస్టర్ కు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో సినిమా షూట్‌ను శరవే గంగా కంప్లీట్ చేస్తున్నారు.. ఇక ఈసినిమా షూట్‌పై లేటెస్ట్ అప్‌డేట్ అయితే తెలుస్తోంది. ఈసినిమాలో ఓ భారీ షెడ్యూల్ అయితే ఇపుడు స్టార్ట్ అయ్యింది.. ఇక ఈ షెడ్యూల్ యాక్షన్ షెడ్యూల్‌కాగా, ఇందులో ఎన్టీఆర్ సహా బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కీలక సన్నివేవాలు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాయాక్షన్ సీక్వెన్స్ లను హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇపుడు అలాగే ఓ స్టన్నింగ్ సీక్వెన్స్ ను అయితే డిజైన్ చేశారని తెలిసింది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈసినిమాను నిర్మిస్తున్నాయి.



## ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మాదిరిగా నాకు 'రంగబలి' నిలుస్తుంది: నాగశౌర్య

టాలీవుడ్ యువ హీరో నాగశౌర్య హీరోగా ప్రస్తుతం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న తాజాచిత్రం 'రంగబలి'.. నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో నూతన నటి యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్రం గురించి హీరో నాగశౌర్య చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. హీరో ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మూవీ ఒకింత ప్రత్యేకమని చెప్పాలని, అందులో ఆయన ప్రత్యేకమైన, సహజమైన బాడీ లాంగ్వేజ్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే అన్నారు. అదేవిధంగా రంబలి మూవీలో నా పాత్రకు కూడ విభిన్నమైన బాడీ లాంగ్వేజ్ చూపించానని ఆయన అన్నారు.మేం అందరం ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డామని, తప్పకుండా రిలీజ్ తర్వాత రంగబలి మీ అందరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందని అన్నారు.



## యువహీరో కిరణ్ అబ్బవరం న్యూలుక్

టాలీవుడ్ యువ నటుల్లో కిరణ్ అబ్బవరం ఒకరు. ఇటీవల వినరోభాగ్యము విష్ణు కథ. మీటర్ వంటిసినిమాలతో మంచి సక్సెస్‌లు అందుకున్నారాయన.. ప్రేక్షకుల నుంచి బాగా క్రేజ్ కూడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం ఆయన చేస్తున్న మూవీ రూల్స్ రంజన్. 'నీ మనసునాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి సినిమాలకు పనిచేసిన రథీనం కృష్ణ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈసినిమాలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, సాయి సూర్య మూవీస్ బ్యానర్లపై ఎఎం రత్నం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. విషయం ఏంటంటే.. తాజాగా కిరణ్ అబ్బవరం ఒక డిఫరెంట్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ట్రీమ్ చేసిన గడ్డం , స్టైలిష్ హెయిర్‌తో ఎంతో కూల్‌గా అందంగాకన్పించారు. కాగా ఆయన తన



సోషల్‌మీడియా హ్యాండిల్స్ లో ఈసరికొత్త పిక్స్ ను పోస్ట్‌చేశారు.. ఈ పిక్స్‌కి అందరి నుంచి మంచి స్పందన వస్తోంది.. ఆయన రాబోయే సినిమాల కోసం ఈ విధంగా డిఫరెంట్ లుక్‌లో సిద్ధమవుతున్నట్టు తెలిసింది.

## బిడ్డలతో స్టార్‌భామ ఫొటోలు వైరల్

దక్షిణాది స్టార్ హీరోయిన్ నయనతార, అమె కవలలు ఉయిర్, ఉలాగ్‌లు కలిసి ఉన్న ఫొటోలు చాలా ముచ్చట గొలుపు తున్నాయి. నయనతార తన పిల్లలను చూస్తూ ఆనందంతో ఉంది. నయన్ భర్త, ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ తాజాగా వారి మొదటి వివాహ వార్షికోత్స వాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫొటోలను అభిమా నుల తో పంచుకున్నారు.. ఎన్ ఉయిగోడా ఆధారం నీంగాల్ధనేయ్యయ్.. (నా జీవితానికి నిదర్శనం నువ్వే) అంటూ నోట్ పెట్టారాయన.. నయన్‌న ఉద్దేశించి విఘ్నేష్ ఇలా రాశారు. హ్యాపీ ఫస్ట్ ఇయర్ మ్యారేజ్ యానివర్స రీ.. లవ్‌యు తంగమే (బంగారం) అందరి ప్రేమ, ఆశీర్వాదాలతో మా జీవితాన్ని ప్రారంభించాం.. చాలా దూరం వెళ్లాఇ.. 2022లో ఈ రోజున మహాబలిపురంలో నయన్, విఘ్నేష్ పెళ్లిచేసుకున్నారు. గత ఏడాది అక్టోబర్ లోఈ జంట తమ కవలలు పుట్టినట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. సరో గసీ ద్వారా ఈ కవలలకు జన్మనిచ్చిందామె.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# సిక్కోలు జిల్లాలో అమాత్యులకే అసమ్మతి పగ్గాలు



శ్రీకాకుళం-ప్రభాతవార్త ప్రతినిధి

'ఎన్నికలకు ఇక తొమ్మిది నెలలే ఉన్నాయి. గడప గడపకు కార్యక్రమం ఒక్కటే కాదు. ఎన్నికల మూడ్‌లో వేగంగా పని చేయండి. అన్ని విధాలుగా సిద్ధం కండి' అంటూ ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హితబోధ చేశారు. నియోజకవర్గాలోని జిల్లాల్లో ఏవైనా గ్యాప్‌లు ఉంటే ఇప్పటి నుంచే సరిదిద్దుకోండంటూ దిశా నిర్దేశం చేశారు. జిల్లాకు సంబంధించి రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు, పశుసంవర్ధక శాఖమంత్రి సీదిరి అప్పలరాజు వీరిద్దరే చూసుకోవల్సి ఉంటుందని అధినేత మాటలు చెప్పకనే చెబుతున్నాయి. ఇందులో అసమ్మతిని రాజేస్తున్నారంటూ విమర్శలు ఎదుర్కొంటున్న నేత ఒకరు, తన నియోజకవర్గంలో తీవ్ర అసమ్మతిని ఎదర్కొంటున్న మరో నేత ఇప్పుడు ఆ బాధ్యతను తీసుకోవల్సి ఉంటుంది. పార్టీలో గ్యాప్‌ను వీరెలా సరిదిద్దుతారా? అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్థానికేతరులు కావడంతో ఆమెకు టిక్కెట్ రాకుండా అప్పుడే ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్థానికుడే కావాలి, వారసత్వం పోవాలి అంటూ టిక్కెట్ ఆశిస్తున్న తులసీవరప్రసాద్, తేజేశ్వరరావు వంటి నాయకులు పోస్టర్లు వేసి మరీ ప్రచారం చేస్తున్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజుకు వ్యతిరేకంగా అసమ్మతి వర్గం తమ కార్యకలాపాలను తీవ్రతరం చేస్తోంది. పార్టీలో కష్టపడి పని చేసిన సీనియర్లుకు విలువ ఇవ్వడం లేదని, రానున్న ఎన్నికల్లో అప్పలరాజుకు టిక్కెట్ కేటాయిస్తే ఓడిస్తామని అసమ్మతి నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీలో తగినంత ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో సీనియర్లు మంత్రికి దూరమయ్యారు. వారిలో కొందరు తిరుగుబాటు చేయగా, మరికొందరు స్తబ్దుగా ఉండిపోయారు. సొంత ఇంటిని చక్కబెట్టుకోలేని పరిస్థితిలో ఉన్న మంత్రి అప్పలరాజు ఇతర నియోజకవర్గాల్లో గ్రూపుల పోరును ఏం చక్కదిద్దుతారని పార్టీనాయకులు పెదవి విరిస్తున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకుని ఇక్కడ నుంచి పోటీ చేసేందుకు పొరుగు జిల్లాకు చెందిన మంత్రి సోదరుడు ఒకరు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి అంతా బాగానే ఉంటే మళ్లీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కే టిక్కెట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. పార్టీలో ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని, గొర్లెకు ఇస్తే ఓడిపోతారని సంకేతాలు కల్పించడం ద్వారా కొత్త వారికి టిక్కెట్ ఇచ్చేలా చేయడంలో పొరుగుజిల్లా నాయకులు తమదైన శైలీలో వ్యూహరచనలు ఇప్పటి నుంచే సాగిస్తున్నారని తెలుస్తోంది. టెక్కలి నియోజకవర్గంలో అసమ్మతికి తోడు కుటుంబ కలహాలు పార్టీకి ఇబ్బందికరంగా పరిణమించాయి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత నుంచే దువ్వాడ శ్రీనివాస్ తీరును అక్కడి కేడర్ వ్యతిరేకించడం మొదలు పెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్ నాయకులకు ఎలాంటి పదవులూ రానివ్వకుండా దువ్వాడ అడ్డుకున్నారని, తన ఇంట్లో పనిచేసే వారికి పదవులు ఇప్పించుకున్నారన్న ఆరోపణలున్నాయి. సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని, ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన తమను మోసం చేశారన్న ఆవేదన నాయకుల్లో ఇప్పటికీ ఉంది. అవకాశం కోసం వారంతా ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. గతంలో డిసిఎంఎస్ పదవి టెక్కలి నియోజకవర్గంలో దళిత నాయకులకు కేటాయిస్తే పట్టుబట్టి మరి ఆ పదవి రాకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే సమయంలో దువ్వాడ కుటుంబంలో నెలకొన్న కలహాల నేపథ్యంలో శ్రీనివాస్ సతీమణి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను చేపట్టారు. నియోజకవర్గం, కుటుంబంలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దడం వీరికి కొంత క్లిష్టతరమైన పనే. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వైసీపీని ఎన్నికల మూడ్‌లోకి తీసుకెళ్లేదెవరో చూడాల్సి ఉంది.

## గ్రంథాలయాల్లో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు



సంతబొమ్మాళి, జూన్ 11 ప్రభాతవార్త

మండలంలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో గత 33 రోజులు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారం ముగిసాయి. విద్యార్థులు నీతికథలు తెలుసుకుని, ఆటలు, పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపిన ఈ కార్యక్రమంలో చివరిరోజు మరింత ఆనందంగా గడిపారు. సంతబొమ్మాళిలో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అలాగే నౌపడ గ్రంథాలయంలో సర్పంచ్ పిలక బృందాదేవి, రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు రామకృష్ణ, రూపావతి, ఉపాధ్యాయులు శంకర్, కెవి.రమణమూర్తి, ఎల్.జయశంకర్, నీలకంఠం, రీడర్స్ నారాయణ, సురేష్, పాపారావు, ఉమా మహేష్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మూడు వేల మందికి అన్నసమారాధన

గార, జూన్ 11 ప్రభాతవార్త

కొర్ని గ్రామంలో వేంచేసియున్న శ్రీపోలమాంబ అమ్మవారి 8వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. తొలుత పండితులు పోకల ప్రసాద్‌శర్మ, శ్రీనివాస శర్మ, మహేష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు జరిపించారు. అనంతరం మూడు వేల మందికి అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కొర్నియూత్, గ్రామస్తులు, అమ్మవారి పూజారులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



గార, జూన్ 11 ప్రభాతవార్త

గార శాఖా గ్రంథాలయ వేసవి క్యాంపు కార్యక్రమం మే 8 నుంచి జూన్ 10 వరకు జరిగింది. ఈ వేసవి శిబిరంలో పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు. వారికి గ్రంథాలయాధికారి ఎన్.రామకృష్ణ బహుమతులను ఎం.జనార్ధన్ (విశ్రాంత ఆర్మీ) జి.కుమారస్వామి విశ్రాంత సబ్ రిజిస్ట్రార్, జామి రమణ (విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఆదివారం అందించారు. కార్యక్రమంలో సి.హెచ్.సూరిబాబు, బడగల కృష్ణారావు, పాఠకులు పాల్గొన్నారు.

## ఐతమ్‌లో ముగిసిన ఎన్‌సిసి స్పెషల్ క్యాంప్

టెక్కలి, జూన్ 11 ప్రభాతవార్త



టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి 12 వరకు జరిగిన శ్రీకాకుళం జిల్లా 14వ బెటాలియన్ నాయకత్వంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంనకు చెందిన 5 బెటాలియన్లు నుంచి 731 మంది ఎన్‌సిసి విద్యార్థులు వార్షిక ప్రత్యేకక్యాంపులో పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుబేదార్ మేజర్ సుభాష్‌చంద్, ట్రైనింగ్ జెసిఓ నానాజీ, క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ డాక్టర్ వై.పోలినాయుడు, క్యాంప్ అడ్జిడెంట్ కెప్టెన్ వి.మహేష్, ఐతమ్ ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ టి.మురళీవెంకనరావు ఆధ్వర్యంలో ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్‌పోటీలకు ఎంపిక, ఫైరింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్, డ్రిల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మొక్కలు నాటుట, వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు మాదక ద్రవ్యాల నిషేదం, సైబర్‌నేరాలు యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు డైరెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ డి.విష్ణుమూర్తి సెకండ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ టి.సోమేశ్వరరావు, 14వ బెటాలియన్ శ్రీకాకుళం ఇన్‌స్పెక్టర్లు జెసిఓలు, ఎన్‌సిఓలు, మహిళా ఎన్‌సిసి అధికారులు బి.రేవతి, బి.శరత్‌కుమారి, డి.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగా 44 మంది ఉపాధ్యాయులు జాయిన్

గార, జూన్ 11 ప్రభాతవార్త



మండలంలో ఇటీవల బదిలీపై వచ్చిన 44 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయినట్లు గార ఎంఇఓ సోమేశ్వరరావు తెలిపారు. ఆదివారం ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఇంకా 17 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు.

## పని చేసే చోట వసతులు కల్పించాలి

నందిగాం, జూన్ 11 ప్రభాతవార్త

ఉపాధి వేతనదారులకు పని చేసే చోట సరైన వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎల్లయ్య, గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన సాంబమూర్తి కోరారు. శనివారం చెరుకుపల్లిలో ఉపాధి వేతనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనదారులకు రెండు పూటలా పనిదినాలు రద్దు చేయాలని, వేసవి అలవెన్స్ 40శాతం ఇవ్వాలని, మంచినీళ్ల కోసంపది రూపాయలు చెల్లించాలని, మస్టర్ల నమోదు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధి వేతనదారుల గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.

## విచ్చలవిడిగా నకిలీ బియ్యం అమ్మకాలు

### ఒడిశా సరుకుతో అక్రమ విక్రయాలు

ఆమదాలవలస, జూన్ 11 ప్రభాతవార్త



ఆమదాలవలస పట్టణంలో లక్ష్మీ టాకీస్ సమీపంలో కళ్యాణ మండపంకు వెనుక భాగంలో ఉన్న ఓ బియ్యం షాపులో విచ్చలవిడిగా నకిలీ బియ్యం విక్రయాలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి పాలిష్ కొట్టి మరలా వాటిని ఎక్కువ ధరలకు సాంబమసూరి బియ్యం ప్యాకెట్లు తయారు చేసి అక్రమంగా విక్రయాలు సాగిస్తున్నారు. తక్కువధరకు కొనుగోలు చేసిన బియ్యానికి శ్రీబెల్, నందిని, ఐరావత్, బుల్లెట్ వంటి రకరకాల పేర్లు పెట్టి అసలు పేరున నకిలీ అమ్మకాలు చేస్తున్నారు. బియ్యం గింజ పరిమాణం ఎలా కావాలంటే అలా తయారుచేసే ఆధునిక యంత్రాలు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. సార్టెక్స్ యంత్రాలను కొనుగోలు చేస్తున్న ఈ వ్యాపారి బియ్యం విక్రయాలు అనేక మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ మోసాల గురించి పట్టణ వాసులు గతంలో ఫిర్యాదు చేస్తే గోదాంలో దాడులు నిర్వహించిన రెవెన్యూ, విజిలెన్స అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మరలా అక్రమ వ్యాపారం యధేచ్ఛగా సాగుతుంది. బ్రాండెడ్ బియ్యానికి మాత్రమే ట్యాకస ఉంటుందని, నాన్ బ్రాండెడ్ బియ్యానికి ట్యాక్స్ ఉండదని జీఎస్టీ కౌన్సిల్ తీర్మానం ఇచ్చింది. ఇదే అదనుగా నకిలీలు బ్రాండెడ్ పేరుతో ఇటు వినియోగదారులను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. 25 కిలోల బ్యాగ్ అయితే ప్రభుత్వానికి 5శాతం జీఎస్టీ చెల్లించాలి. 26 కిలోల బ్యాగ్ అయితే జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే ఎక్కడా ఈ నకిలీ బ్రాండ్ వ్యాపారి జీఎస్టీ చెల్లించడం లేదు. పట్టణంలో సేల్‌ట్యాక్స్ కార్యాలయం ఉన్నా వారు అసలుపట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. నకిలీ బ్రాండ్‌తో తయారు చేసిన రైస్‌బ్యాగ్‌లకు అడ్రస్ కూడా ఉండదు. మరోవైపు 26కిలోల రైస్ బ్యాగ్ 24, 23 కిలోలు వస్తున్నాయి. అయినా కనీసం తూనికలు, కొలతల శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. నకిలీ బ్రాండ్ అమ్మకాలను ఈ వ్యాపారి ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నాడు. పట్టణంలో ఈ వ్యాపారి హోల్‌సేల్ వ్యాపారిగా పేరు పొందడంతో యధేచ్ఛగా నకిలీలను వినియోగదారులకు అంటకడుతున్నాడు. బియ్యంతో పాటు పప్పుదినుసులు కూడా వ్యాపారం చేస్తున్న ఈ వ్యాపారి ఒడిశా నుంచి కందిపప్పు, పెసరపప్పు, గోధుమపిండి, శనగపప్పు వంటివి దిగుమతి చేస్తున్నాడు. ఎటువంటి ట్యాక్స్ చెల్లించకుండానే ఒడిశా నుంచి వ్యాన్‌లద్వారా అర్ధరాత్రి సరుకులను దిగుమతి చేసి బియ్యం వ్యాపారం ముసుగులో వివిధ షాపులకు పప్పుదినుసులు హోల్‌సేల్ ధరలకే అమ్మకాలు చేస్తున్నాడు. నకిలీ బ్రాండ్‌పేరుతో అమ్మకాలు చేస్తున్నా కనీసం మున్సిపల్, రెవెన్యూ, విజిలెన్స్, సేల్‌ట్యాక్స్ వంటి శాఖలు ఈ గోదాంపై దాడులు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. పట్టణంలో హోల్‌సేల్ గోదాంగా పేరు పొందిన ఈ బియ్యం వ్యాపారిపై దాడులు చేస్తే మరెన్ని విషయాలు బహిర్గతం అవుతాయని తోటి వ్యాపారులు చెబుతున్నారు.

## శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం

కొత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త



కొత్తూరు శాఖా గ్రంథాలయంలో మే 28 నుంచి జూన్ 11 వరకు సుమారు 36 రోజుల పాటు విద్యార్థుల కోసం జరిగిన వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం ఆదివారంతో ఘనంగా ముగిసినట్లు కొత్తూరు శాఖా గ్రంథాలయ అధికారిణి తెంబూరు ఇందిర స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన ముగింపు శిక్షణా కార్యక్రమానికి కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఇటీవల జరిగిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం గావించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా కొంత మంది విద్యార్థులు దేశం పట్ల తమకున్న భక్తి భావంతో దేశ నాయకుల వేషధారణ వేసి చూపరులను అమితంగా ఆకట్టుకోవడం విశేషం. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి, కొత్తూరు శాఖా గ్రంథాలయ అధికారిణి తెంబూరు ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుల ప్రారంభం రోజునే కానుకల పంపిణీ

నరసన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త



విద్యార్థులకు పాఠశాలల ప్రారంభం రోజునే జగనన్న విద్యాకానుక కిట్లు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈఓ తిరుమల చైతన్య తెలిపారు. నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక బోర్డు స్కూల్‌లో విద్యాకానుక కిట్లు, పాఠ్యపుస్తకాల సరఫరాపై ఎంఈఓ శాంతారావుతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్లలో జూన్ 12న జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు కిట్లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 90శాతం పాఠశాలలకు కిట్లు వెళ్లాయని, మిగిలిన పాఠశాలలకు కూడా పంపించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఉప్పాడ శాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు జీవనశైలి మార్పులు అత్యవసరం

సరుబుజ్జిలి, జూన్ 11 ప్రభాతవార్త

ఫిట్‌నెస్ అనేది ఒకరి జీవనశైలిలో అంతర్భాగం. ముఖ్యంగా మన ప్రస్తుత వేగవంతమైన జీవితాల్లో ఎల్లప్పుడూ ఒక ప్రధాన అంశంగా ఉండాలని పలువురు ఆహార నిపుణులు పేర్కొన్నారు. సాధారణ వర్కవుట్ నియమావళితో పాటు, ఒకరి ఆహారపు అలవాట్లను మార్చుకోవడం సాధారణ ఆరోగ్యం ఫిట్‌నెస్‌ను సంరక్షించడానికి పండ్లు, కూరగాయలు, బాదం వంటి పోషకమైన పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం చాలా కీలకమన్నారు. ఫిట్‌నెస్ అనేది ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా సెలబ్రెటీలకు చాలా ముఖ్యమైనది.

## నగిరిపెంటలో గడ్డికుప్పలు దగ్ధం

సంతబొమ్మాళి, జూన్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని నగిరిపెంట గ్రామంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గడ్డికుప్పలు కాలి బూడిదయ్యాయి. ఉదయం 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన మల్లారెడ్డి వెంకటరావు, మల్లారెడ్డి రామారావులకు చెందిన దాదాపు 12 ఎకరాలు వరిపైరుకు సంబంధించిన గడ్డి కాలిపోయింది. ప్రమాదం ఎలా జరిగింది అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయం గ్రామస్తులు టెక్కలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పశువుల గ్రాసం పూర్తిగా కాలిపోవడంతో బాధిత రైతులు పశువులను ఎలా పెంచేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాద విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం



ఇచ్ఛాపురం, జూన్ 11 ప్రభాతవార్త

బొడ్డఖాళి కళ్యాణ వెంకటేశ్వరస్వామి 20వ వార్షిక కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భూదేవి, శ్రీదేవి సహిత కళ్యాణంనకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, సీడ్ ఏపీ ఛైర్మన్‌సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, నీలాపు ఢిల్లీ, ఆశి పురుషోత్తంరెడ్డి, ఆశి మందాకిని, పిట్ట హేమలత, పిట్ట మామయ్య, బచ్చు జగన్, పూల దేవదాసురెడ్డి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, కాళ్ల నారాయణ, బదకల మోహన్‌దాస్, రంగాల కృష్ణారెడ్డి, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్, సాడి సహదేవరెడ్డి, దక్కత రామారావు, దూపానసూర్యనారాయణ, బచ్చు మోహనరావు, బుద్దాల అప్పారావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

## రైతులు సంఘటితం కావాలి

ఇచ్ఛాపురం, జూన్ 11 ప్రభాతవార్త



రైతులు సంఘటితం కావాలని నియోజకవర్గ రైతు కూలి సంఘం అధ్యక్షులు జన్నెల సూర్యవరప్రసాద్ అన్నారు. స్థానిక రోటరీహాలులో నియోజకవర్గ రైతు కులం, రైతుమిత్రుల అపూర్వ సమే ్మళనం జరిగింది. రైతులు వలసలు పోయే రోజులు పోయి సాగునీరు వనరులు లభించి వ్యవసాయం చేసే రోజులు రావాలని కోరారు. జామి ఎల్లమ్మ గుడి వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించి రైతులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, కాళ్ల ధర్మారావు, పిఎం తిలక్, కొండ శంకర్‌రెడ్డి, ఆశి లీలారాణి, దుర్గాశి పాపారావు, చాట్ల లోహిదాసురెడ్డి, దున్న లోకేష్,గిన్ని బాలరాజు, లోపింటి పద్మనాభం, తిప్పన కూర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సిహెచ్ బలరాపురం క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఫ్రెండ్స్



ఇచ్ఛాపురం, జూన్ 11 ప్రభాతవార్త

చీకటి బలరాంపురం క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఇచ్ఛాపురం ఫ్రెండ్స్11 జట్టు విజేతగా నిలిచింది. 1500రూపాయలు మొదటి బహుమతి పొందిన మొత్తాన్ని సోంపేట సీతయ్య ఫౌండేషన్ అనాధ అశ్రమంకు 5వేల రూపాయలు విరాళంగా అందించారు. అనాధలకు ఒక్కరోజు భోజనం ఖర్చు తాము గెలిచిన మొత్తంతో భరించారు.

## 14న జ్ఞానభారతిలో జాబ్‌మేళా



ఇచ్ఛాపురం, జూన్ 11 ప్రభాతవార్త

ఈ నెల 14న జ్ఞానభారతి స్కూల్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సీడ్ ఏపీ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి చెప్పారు. సుమారు 13 కంపెనీల్లో 1300 ఉద్యోగాల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులకు కూడా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 10వ తరగతి ఆపైన ఉన్నత చదువులు కలిగిన అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొనాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

ఇచ్ఛాపురం, జూన్ 11 ప్రభాతవార్త




స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రిమ్స్ మెడికల్ కళాశాల సౌజన్యంతో అధ్యక్షులు స్వరూప్‌కుమార్, కార్యదర్శి షన్ముఖరావు, ప్రాజెక్ట్ ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్‌లు రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేశారు.

## వెదళ్లవలస హైస్కూల్ పనులను నిలుపుదల చేయాలి

ఆమదాలవలస, జూన్ 11 ప్రభాతవార్త



వెదళ్లవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అదనపు గదులు, వంటగది, సైకిల్ షెడ్ పనులకు ప్రభుత్వం నాడు నేడు పనులు కింద రూ.కోటి 13లక్షలతో పనులు జరుగుతున్నాయి. పనులను ఇంజనీర్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో పనులు నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని విద్యా కమిటీ ఛైర్మన్ బత్తుల భువనేశ్వరరావు ఆదివారం తెలిపారు. గోతుల్లో ఫిల్లర్లు వేసేటప్పుడు ఎటువంటి రాయి, సిమెంట్ వేయకుండా మట్టితో కప్పి వేస్తున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ఉన్నతాధికారులకు తెలియజేశామని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా పనులు జరిపితే పాఠశాలలు నాణ్యత లేకపోతే రేపు పిల్లలకు ఏదైనా జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని అన్నారు. ఈవిషయమై ఉన్నత పాఠశాల హెచ్ఎం బుడుమూరు ఈశ్వరరావు వివరణ కోరగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే పనులను నిలుపుదల చేసినట్లు వివరించారు. ఈ విషయాలన్ని డిఈఓకు నివేదిక పంపినట్లు తెలిపారు.

## జలజీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలి

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూన్ 11 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గడపకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే రాష్ట్ర సర్కార్ అంతిమ లక్ష్యమని ఎపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలితో పాటు స్వచ్ఛమైన నీరు, సంపూర్ణ పోషకాహారం ప్రతి ఒక్కరికి కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సంకల్పం అన్నారు. ఆదివారం తన నివాసంలో జలజీవన్ మిషన్‌పనులపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు కల్పనే లక్ష్యంగా జలజీవన్ మిషన్ పథకం కార్యక్రమం అమలుకు రాష్ట్రముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రత్యేకంగా ఆమదాలవలస మున్సిపాలిటీపరిధిలో ఇంటింటా కొళాయి ద్వారా త్రాగునీరు కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని స్పీకర్ ఆదేశించారు. ఈఎస్ఈ, డీఈ, నాలుగు మండలాల ఏఈలు, గుత్తేదారులు పాల్గొన్నారు.




## జూనియర్ ఆసియాకప్ భారత్ కైవసం

### దక్షిణకొరియాకు షాక్ ఇచ్చిన భారత్ హాకీ జట్టు

**టోక్యో:** జపాన్‌లోజరిగిన మహిళల జూనియర్ ఆసియాకప్ హాకీ ఫైనల్‌లో భారత్ సంచలనం నమోదుచేసింది. అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ బాలికలు ఫోర్‌టైమ్ ఛాంపియన్స్ దక్షిణకొరియాకు సాక్ ఇచ్చారు. తుదిపోరులో టీమిండియా 2-1 గోల్స్‌తేడాతో దక్షిణకొరియాను కంగుతినిపించి తొలిసారి ఆసియాకప్ టైటిల్‌ను సొంతంచేసుకుంది. అన్నూ 22వ నిమిషంలో గోల్‌చేసి భారత్‌కు ఆధిక్యం అందించగా తతర్వాత దక్షిణకొరియా తరపున 25వ నిమిషంలో పార్క్ సియో ఇయాన్ గోల్‌చేసి స్కోరును సమంచేసింది.తర్వాత రెండో అర్థభాగం 41వ నిమిషంలో నీలమ్‌డ్రాగ్‌ఫ్లిక్‌ద్వారా గోల్‌చేసి మరోసారి భారత్‌కు ఆధిక్యం అందించింది. దీని తర్వాత దక్షిణకొరియా విశ్వప్రయత్నాలుచేసినా భారత్ బాలికలు మంచి డిఫెన్స్‌తో వారిని కట్టడిచేసారు. రెండో అర్థభాగం చివరినిమిషం వరకూ మ్యాచ్ రసవత్తరంగాసాగింది. అయినా సౌత్‌కొరియా బాలికలకు ఫలితం దక్కలేదు. దీనితో జూనియర్‌విభాగంలో భారత్ అమ్మాయిలు తొలిసారి ఆసియా ఛాంపియన్లుగా నిలిచారు. డబ్ల్యుటిసి 2023 ఫైనల్‌లోభారత్‌క్రికెట్‌జట్టు ఓటమితో దిగాలుగా ఉన్న అభిమానులకు హాకీ అమ్మాయిలు ఊరటనిచ్చారు. భారత్ మహిళల జూనియర్ హాకీ టీమ్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి.

## ఇవేం కెమెరాలు.. ఐపిఎల్ ఎంతో బెటర్

### గిల్ ఔట్‌కావడంపై స్పందించిన రోహిత్

**లండన్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోశుభమన్‌గిల్ ఔట్ అయిన తీరుపై టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. అంపైర్ తప్పుడు నిర్ణయం కారణంగానే గిల్ ఔట్ అయ్యాడని తెలిపాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఉపయోగించిన కెమేరాల్లో అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్ చూపించే టెక్నాలజీ లేకపోవడం ఏమిటని అసహనం వ్యక్తంచేసాడు. ఆదివారొంముగిసిన ఫైనల్‌లో సమిష్టిగా విఫలం అయిన టీమిండియా 209 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయి రన్నరప్‌గా నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత మీడియాతో మాట్లాడిన రోహిత్ గిల్ వివాదాస్పద రీతిలో ఔట్ కావడంపై స్పందించాడు. ఐపిఎల్‌లో 10 భిన్న కోణాల్లోచూపించే కెమేరాలున్నాయని,గిల్‌క్యాచ్‌ను అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్‌లో ఎందుకు చూపించలేదో ఇప్పటికీ అంతుబట్టడంలేదని రోహిత్ అసహనం వ్యక్తంచేసాడు. డబ్ల్యుటిసి విజేతను ఒక్కమ్యాచ్‌తో నిర్ణయించడం సరికాదన్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో ఈ ఛాంపియన్‌షిప్ విజేతను తేల్చడమే సరైన పద్ధతి అని అన్నాడు,. మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో డబ్ల్యుటిసి ఫైనల్‌నిర్వహించడం సరైన పద్ధతి. గడచిన రెండేళ్లలో మేం విదేశాల్లో మంచి విజయాలుసాధించాం. కనీసం 20 నుంచి 25రోజులు శిక్షణకు అవసరం అవుతుందని రోహిత్ పేర్కొన్నాడు. గతంలో ఇంగ్లండ్‌పర్యటనలో ఈవ్యవధి లభించడంతో విజయాలు రాబట్టామని, డబ్ల్యుటిసి ఫైనల్‌కు జూన్ నెల ఒక్కటే లేదని, ఇంగ్లండ్‌లోనే నిర్వహించాలనే రూల్‌కూడా ఏమీలేదన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా ఈమ్యాచ్‌నిర్వహించవచ్చున్నాడు. ఐసిసి ట్రోఫీ గెలవడంకంటే గొప్ప విషయం మరోటిలేదని, ఈ ఓటమితో జట్టులో ఉన్న ప్రతి ఒక్కరూ తీవ్రనిరాశకు గురయ్యారన్నాడు. గత తొమ్మిదేళ్లుగా కీలకమ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతున్నామని, వన్డేప్రపంచకప్ కోసం భిన్నంగా ఆలోచించాలని, టీమ్ ఎంపికపై సీరియస్‌గా ఫోకస్‌పెట్టాల్సిన అవసరం ఉందని రోహిత్‌శర్మ అన్నాడు.

# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌గా ఆస్ట్రేలియా

## 209 పరుగుల తేడాతో భారత్ ఓటమి




**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్‌పై ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. అనేక మలుపులు తిరుగుతూ కొనసాగిన ఓవల్ టెస్టు చివరిరోజు భారత్ విజయానికి 280 పరుగులు అవసరం కాగా ఆస్ట్రేలియా విజయానికి ఏడు వికెట్లు అవసరం అయ్యాయి. మూడు వికెట్ల నష్టానికి 164 పరుగులతో ఐదోరోజు ఆటప్రారంభించిన టీమిండియా 234 పరుగులకే కుప్పకూలింది. దీనితో 209 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి టైటిల్ గెలుపొందిన రెండోజట్టుగా రికార్డులకెక్కింది. తొలిసెషన్‌లోనే భారత బ్యాటర్లు చేతులెత్తేయడం గమనార్హం. చివరిరోజు టీమిండియా విజయానికి 280 పరుగులు అవసరం కాగా కోహ్లీ, అజింక్యరహానె క్రీజ్‌లో ఉండటంతో భారత్ విజయంపై ధీమాతో ఉంది. పోరాడితే కనీసం మ్యాచ్‌డ్రా అవుతుందనిభావించారు. కానీ తొలిగంటలోనే భారత్ ఓటమి ఖాయం అయింది. ఒకే ఓవర్‌లో విరాట్‌కోహ్లీ 49 పరుగులవద్ద, రవీంద్రజడేజాను ఎలాంటిపరుగులు చేయనీయకుండానే స్కాట్ బోలాండ్ ఔట్‌చేసి భారత్‌ను దెబ్బతీసాడు. అజింక్య రహానె క్రీజులో ఉండటం ఓవల్‌లో అర్థసెంచరీల హ్యాట్రిక్‌సాధించిన శార్దూల్‌ఠాకూర్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉండటంతో భారత అభిమానుల్లో ఏదో మూలన ఆశలున్నాయి. కానీ స్టార్క్ బౌలింగ్‌లో రహానె 46 పరుగులవద్ద వికెట్‌కీపర్ అలెక్స్ కేరీకి క్యాచౌట్ అయ్యాడు. ఆ కాసేపటికే శార్దూల్‌ఠాకూర్‌కూడా డకౌట్‌గా వెనుదిరగడంతో ఆసీస్ విజయం ఖాయమైంది. లియాన్ బౌలింగ్‌లో బంతిని గాల్లోకి లేపిన భరత్ (23) ఆతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి తొమ్మిదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లియాన్‌నాలుగు వికెట్లు పడగొట్టగా స్కాట్‌బోలాండ్‌కు మూడు, మిచెల్‌స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి.

ఓవల్ టెస్టులో టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఓదశలో 73 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయిన ఆస్ట్రేలియాను స్మిత్ 121, ట్రావిస్ హెడ్ 163 పరుగులతోభారీ భాగస్వామ్యం తెచ్చారు. దీనితో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులుచేసింది. బదులుగా భారత్ 296 పరుగులకే కుప్పకూలింది. ఓదశలో 71 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియాను జడేజా 48, రహానె 89, శార్దూల్‌ఠాకూర్ 51 పరుగులతో ఆదుకున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 270/8వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. దీనితో భారత్‌ముందు 444 పరుగుల లక్ష్యం వచ్చిపడింది. భారీ లక్ష్యఛేదనలో టీమిండియా ఘోరంగా విఫలం అయింది. దీనితో ఐసిసి ట్రోఫీలన్నీ నెగ్గిన తొలిజట్టుగా ఆసీస్ రికార్డు సాధించింది. ఇప్పటికే ఐదుసార్లు వన్డేప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలను, ఒక టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా డబ్ల్యుటిసి ట్రోఫీ కూడా గెలిచి మొత్తం తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఛాంపియన్‌గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ జట్టుగా నిలిచింది. ప్యాట్ కమిన్స్ టెస్ట్‌కెప్టెన్సీ తీసుకున్నాక ఆసీస్ వరుస విజయాలతో దైసుకెళ్లింది. యాషెస్ సిరీస్‌ను 4:0తో కైవసంచేసుకున్న ఆసీస్ టెస్ట్‌ల్లో నంబర్‌వన్ టీమ్‌గా నిలిచింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలవడంతోపాటు పాకిస్థాన్‌ను తన సొంతగడ్డపై ఓడించింది. ఇక భారత్‌పరంగా చూస్తే తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఘోరంగా ఓటమి పాలయింది. వీటిలో నాలుగుసార్లు ఫైనల్‌లో ఓడిన భారత్, మరో నాలుగుసార్లు సెమిఫైనల్‌లో వెనుదిరిగింది. ఒక్కసారే లీగ్‌దశలో ఇంటిదారిపట్టింది.

## హైబ్రిడ్‌మోడల్‌కు అంగీకారం

### శ్రీలంకలో పాక్,భారత్ మ్యాచ్‌ల నిర్వహణ

### ఐసిసి ప్రతిపాదనకు తలొగ్గిన పాక్‌బోర్డు




**దుబాయి:** ప్రపంచ క్రికెట్‌లో భారత్ పాకిస్థాన్‌మ్యాచ్‌లకు ఎంతోక్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రెండు ఈవెంట్లలో ఈ రెండు జట్లమ్యాచ్‌లను చూసే ఛాన్స్ ఉంది. కానీ ఇరుదేశాల క్రికెట్‌బోర్డుల సందిగ్ధత వల్ల వేదిక మారాల్సి వస్తోంది. తమ దేశంలోని వేదికలపై ఆసియా కప్‌లో భారత్ ఆడకపోతే తాము ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించబోమని పాకిస్థాన్ పేర్కొంది. పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను బిసిసిఐ అంగీకరించలేదు. దీనితో ఇరుజట్లమధ్య మ్యాచ్‌ను చూడలేమన్న భావన ఫ్యాన్స్‌లో కలిగింది. అయితే వాటన్నింటినీ పటాపంచలుచేస్తూ ఆసియా కప్, ప్రపంచకప్ టోర్నీల్లో ఇరుదేశాలపోరును చూసేఛాన్స్ కలిగింది. ఆసియా కప్‌కోసం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌కు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై ఎసిసి ఛైర్మన్, బిసిసిఐ కార్యదర్శి జైషా మంగళవారం అధికారికంగాప్రకటిస్తారని అంచనా. ఆసియాకప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌లు శ్రీలంక వేదికగాను, మిగిలిన మ్యాచ్‌లనుపాకిస్థాన్‌లోను నిర్వహించేలా పిసిబి ప్రతిపాదనను తొలుత భారత్ సహా అన్నిదేశాలు వ్యతిరేకించాయి. పాక్‌లేకుండానే ఎలంకలో అన్ని మ్యాచ్‌లు నిర్వహించేందుకు బిసిసిఐ మొగ్గుచూపించింది. అదేవిధంగా ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించేందుకు పాక్‌కుఎలాంటి ఇబ్బం దులు లేవని పిసిబి వర్గాలుతెలిపాయి. ఐసిసి సిఇఒ జెఫ్ అలార్డిస్ ఛైర్మన్‌గ్రెగ్ బార్క్లే ఇటీవల పిసిబిఛైర్మన్ నజంసేథీతో భేటీ అయిన సంగతి తెలిసిందే.ఎలాంటి షరతులులేకుండా ప్రపంచకప్‌లో పాల్గొనేలా పిసిబిని ఒప్పించడంలో ఐసిసి సఫలీకృతం అయింది. హైబ్రిడ్‌మోడల్‌ను తొలుత పాక్‌మినహా ఎక్కువదేశాలు ఆమోదించలేదు. ఒమన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ పంకజ్ ఖిమ్జి ఆధ్వర్యంలో పరిష్కారం లభించింది. పాకక్ష్,నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతాయి. అలాగే భారత్ పాకిస్థాన్‌పోరుతోపాటు సూపర్‌ఫోర్‌లోని మ్యాచ్‌లను శ్రీలంకలోని పల్లెకేలె లేదా గాలె మైదానంలో నిర్వహించేందుకు అంగీకారం లభించిందని ఆసియా క్రికెట్‌బోర్డు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోటీలు సెప్టెంబరులో జరుగుతాయి.

## ఇంత చెత్తగా ఆడితే ఎలా గెలుస్తాం?

### హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్




**లండన్:** ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఓటమికి ఎలాంటి సాకులు లేవని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. మ్యాచ్‌జరిగిన ఐదురోజులు టీమిండియా బెస్ట్‌క్రికెట్ ఆడలేకపోయిందన్నాడు. జట్టు చెత్తప్రదర్శనే ఓటమికి ప్రధాన కారణం అన్నాడు.మ్యాచ్ తర్వాత తమ ఓటమిపై స్పందించిన ద్రవిడ్ ఓటమికి ఎవరినీ నిందించాల్సిన పనిలేదని, ఆస్ట్రేలియా మంచి ఆటతీరుతో ఛాంపియన్గఆ నిలిచిందని అన్నాడు. తమ జట్టు అన్నివిభాగాల్లో ఫెయిల్ అయిందన్నాడు. ఈ వికెట్‌పై 444 పరుగుల లక్ష్యం ఛేదించడం చాలా కష్టం అని అయితే గత రెండేళ్లలో కఠినపరిస్థితులనుంచే పుంజుకుని విజయాలందుకున్నామని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఈ తరహా భారీ లక్ష్యాలను ఛేదించాలంటే భారీ భాగస్వామ్యంకూడా అవసరమని, మాజట్టులో పెద్దప్లేయర్లు ఉన్నా ప్రత్యర్థి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వలేదన్నాడు. ఓవల్‌పిచ్ 469 పరుగులుచేయాల్సిన పిచ్ ఏమాత్రం కాదని, తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్ సక్రమంగా లేదని, సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్‌చేసినా కాస్త వైడ్‌గా వ్యడం ప్రత్యర్థికి కలిసొచ్చింది. పిచ్‌పై గడ్డి ఉండటంతో పాటు మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతోనే టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్నట్లుచెప్పాడు. మంచి ఆరంభమే వచ్చిన ఆ తర్వాతనే చేతులెత్తేసినట్లు చెప్పాడు. మాస్థాయికి తగ్గట్టు ఈ మ్యాచ్‌లో ఆడలేకపోయామని గత ఐదురోజుల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపించలేకపోయామని హెడ్‌కోచ్ అన్నాడు.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Visakhapatnam. Above offer is valid till 30th June 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.